


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :232 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ గురువారం- 26 - ఫిబ్రవరి - 2026

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ.. 25 కంపార్టుమెంట్లలో భక్తులు



వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు

టోకెన్లు లేని భక్తులకు దర్శనానికి 12 గంటల సమయం పడుతుందన్న అధికారులు

రూ. 300 టికెట్ ఉన్న భక్తులకు 2 నుంచి 3 గంటల సమయం పడుతుందని వెల్లడి

అమరావతి : కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఏడుకొండల వాడిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివస్తున్నారు. బుధవారం ఉదయానికి మిగతా..2లో

## సుప్రీంకోర్టులో మల్లారెడ్డికి దక్కని ఊరట



మాజీ మంత్రి మల్లారెడ్డి పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

హైకోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టీకరణ

సర్వే ప్రక్రియ పూర్తయినందున జోక్యానికి నిరాకరణ

హైదరాబాద్: సుప్రీంకోర్టులో తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత మల్లారెడ్డి, ఆయన కుమారుడు మహేందర్ రెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డిలకు చుక్కెదురైంది. జీడిమెట్ల భూ సర్వేకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు అంగీకరించలేదు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని జీడిమెట్ల సర్వే నం. 82/1/ఈఈలో గల 0.33 గుంటల భూమికి హద్దులు నిర్ణయించాలని మిగతా..2లో

## హైదరాబాద్‌లో చిరుజల్లులు

### రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం



- భాగ్యనగరంలో ఒక్కసారిగా మారిన వాతావరణం
- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులు
- ఇవాళ ఉత్తర, మధ్య తెలంగాణల్లో ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం
- రాష్ట్రంలో అకాల వర్షాలపై అప్రమత్తమైన ప్రభుత్వం

హైదరాబాద్ : లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎండగా ఉంది. ఒంటి గంట తరువాత ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. భాగ్యనగరంలో పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురుస్తున్నాయి.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ సమావేశం

- ఉద్యోగాలపై ఏఐ, నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలపై చర్చ
- ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై వారి మధ్య చర్చ
- రాష్ట్రాన్ని తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి చర్యలు తీసుకోవాల్సి ఉందన్న సీఎం



హైదరాబాద్: అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యుడు శంతను నారాయణ్ హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఉద్యోగాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావం, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణను తయారీ కేంద్రంగా మార్చడం, గ్లోబల్ ట్రెండ్స్, గ్రీన్ ఎనర్జీ, కొత్త అవకాశాలు వంటి అంశాలపై వారు చర్చించారు. ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై కూడా వారి మధ్య చర్చ జరిగింది. కృత్రిమ మేధను సమర్థవంతంగా వినియోగించుకునే అంశంపై శంతను నారాయణ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. తెలంగాణను తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి కీలక కంపెనీలను ఆకర్షించడానికి కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్

- ★ సమాజం తలదించుకోవాల్సిన ఘటన జరిగిందన్న కేటీఆర్
- ★ నిందితులను కాపాడే ప్రయత్నం సిగ్గుమాలిన చర్య అన్న కేటీఆర్




హైదరాబాద్: తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని, సమాజం తలదించుకోవాల్సిన ఘటన కుమ్మెర జాతరలో జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

## భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయం..



- భారతీయ రైల్వేలో పార్సిల్ యాప్‌తో సరికొత్త అధ్యాయానికి దక్షిణ మధ్య రైల్వే శ్రీకారం చుట్టింది.
- రైల్వే వినియోగదారులకు సరికొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది.

హైదరాబాద్, ఫిబ్రవరి 25 : భారతీయ రైల్వేలో పార్సిల్ యాప్‌తో సరికొత్త అధ్యాయానికి

### 'పాత నేతలు శాశ్వతంగా ఉండలేరు

## కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిందే'

- కర్ణాటక ఉపముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు
- కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు



ఢిల్లి : కర్ణాటక మంత్రివర్గంలోకి కొత్త రక్తానికి అవకాశం కల్పించాలని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. పాత తరం నాయకులు ఎప్పటికీ కొనసాగలేరని, పార్టీ భవిష్యత్తు కోసం తాజా ఆలోచనలు అవసరమని పేర్కొన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో పాల్గొన్న శివకుమార్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. తొలిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు కేబినేట్ లో స్థానం కల్పించాలన్న డిమాండ్‌కు మద్దతు తెలిపారు. తన కేబినేట్ సహచరుడు హెచ్ సీ మహాదేవప్ప చేసిన దళిత ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాష్ట్రంలో నాయకత్వ మార్పు గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని శివకుమార్ తెలిపారు. మహాదేవప్ప చేసిన వ్యాఖ్యలను వినినట్లు చెప్పారు. ఆయన హైకమాండ్‌కు దగ్గరగా ఉంటారని, మార్పునకు సంబంధించి మంత్రి మహదేవప్ప వద్ద సమాచారం ఉండి ఉంటుందని తెలిపారు. అందుకే దళిత నాయకుడు ముఖ్యమంత్రి కావాలని వ్యాఖ్యలు చేసి ఉంటారని అన్నారు. కానీ తన దగ్గర మాత్రం ఎలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా మంత్రుల వ్యాఖ్యలపై నిశ్శబ్దంగా ఉన్నారన్న విమర్శలపై శివకుమార్ స్పందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలను నియంత్రించాల్సింది ముఖ్యమంత్రే అని తెలిపారు. పార్టీకి సంబంధించిన విషయాలను తాను ఎప్పటికప్పుడు అధిష్ఠానంతో చర్చిస్తూ వస్తున్నానని తెలిపారు. మిగతా..2లో

### ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరిన మోదీ

## ప్రధాని పిరికితనం ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ ఎద్దేవా

- రెండు రోజుల ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరిన మోదీ
- నెతన్యాహుతో చర్చల కోసం ఎదురుచూస్తున్నానన్న భారత ప్రధాని-మోదీపై కాంగ్రెస్ విమర్శలు



ఢిల్లి : భారత్, ఇజ్రాయెల్‌లు బలమైన, బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో చర్చల కోసం తాను ఎదురు చూస్తున్నానని తెలిపారు. బుధవారం నుంచి రెండు రోజులపాటు భారత ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు ముందు మోదీ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

### నెతన్యాహు ఆహ్వానం మేరకు ఇజ్రాయెల్ పర్యటన : మోదీ

తన పర్యటన భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న శాశ్వత బంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోదీ అభిప్రాయపడ్డారు. వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం కొత్త లక్ష్యాలను నిర్దేశిస్తుందని పేర్కొన్నారు. మిగతా..2లో

## దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు



- నందిపల్లి గ్రామంలోని ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న జగన్
- భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని వ్యాఖ్య
- ఆలయ కమిటీని అభినందించిన జగన్

### రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి..

# వేగవంతమైన సేవలు అందిస్తాం

హైదరాబాద్: ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండో విడతలో.. శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేట్లు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని వివరించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు. ఇవాళ సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి అద్దె భవనాల్లో



కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

### హెరిటేజ్ -వీఎస్ఆర్ ఏవియేషన్ కు

## సంబంధం లేదు

- అసెంబ్లీలోని తన ఛాంబర్ లో మీడియా ప్రతినిధులతో మంత్రి నారా లోకేశ్ చిట్‌చాట్
- బాబాయ్‌ను చంపి కత్తి మా చేతిలో పెట్టారని ఇప్పుడు వీఎస్ఆర్ ఏవియేషన్‌పై వైఎస్సార్సీపీ ఆరోపణలు కూడా అలాంటివేనని వెల్లడి



అమరావతి : బాబాయిని చంపేసి తమ చేతిలో కత్తి పెట్టినట్లే వీఎస్ ఆర్ ఏవియేషన్ విషయంలో వైఎస్సార్సీపీ చేస్తున్న ఆరోపణలు కూడా అలాంటివేనని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీలోని తన ఛాంబర్ లో మీడియాతో చిట్ చాట్ చేసిన మంత్రి లోకేశ్ వైఎస్సార్సీపీ ఆరోపణలపై మాట్లాడారు. హెరిటేజ్ కు వీఎస్ఆర్ ఏవియేషన్ కు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. హెరిటేజ్ ఫిన్ లీస్ అనేది 1996లో స్థాపించిన సంస్థ అని గుర్తుచేశారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

# దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు

అమరావతి : కడప జిల్లా వేంపల్లె మండలం నందిపల్లి గ్రామంలోని నందీశ్వర ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో వైసీపీ అధినేత జగన్ పాల్గొన్నారు. శివ నామస్మరణతో మారుమోగుతున్న ఆలయ ప్రాంగణంలో జగన్ సంప్రదాయ దుస్తులు ధరించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన హోమాలు, ప్రత్యేక అభిషేకాల్లో ఆయన భక్తిశ్రద్ధలతో పాలుపంచుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం గావించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... దేవాలయాలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. "భక్తి మార్గం ద్వారానే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల పునర్నిర్మాణం జరగడం వల్ల ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. నందిపల్లిలో ఈ మహోత్సవాన్ని ఒక పండగలా నిర్వహించడం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని ఆయన ప్రశంసించారు. కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డిని, ఇతర సభ్యులను జగన్ ప్రత్యేకంగా అభినందించారు. నందీశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్

కుమ్మెర జాతరలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుమ్మెర గ్రామస్థులు ఈరోజు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపిన కేటీఆర్ మాట్లాడుతూ, ఈనాటికీ కులం పేరు మీద దాడులు దారుణమని అన్నారు. రెండేళ్ల చిన్నారికి కులం తెలుసా, మతం తెలుసా, పసిగుడ్డు ఏం అడిగిందని పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ ఘటనకు కారణమైన 8 మందిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నారి ప్రాణాలు తీసిన వారికి ఎవరూ అండగా నిలువవద్దని అన్నారు. నిందితులను కాపాడేయత్నం సిగ్గుమాలిన చర్య అన్నారు. వారు ఏ పార్టీకి చెందిన వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.1 కోటి పరిహారం చెల్లించాలని కేటీఆర్ అన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.

# భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయం..

దక్షిణ మధ్య రైల్వే శ్రీకారం చుట్టింది. రైల్వే వినియోగదారులకు సరికొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. 'రైల్ పార్సిల్ యాప్' పేరుతో లాజిస్టిక్ సర్వీస్‌ను దక్షిణ మధ్య రైల్వే ప్రారంభించింది. దక్షిణ మధ్య రైల్వే - హైదరాబాద్ రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో రైల్ పార్సిల్ యాప్‌ని డెవలప్ చేసింది. సికింద్రాబాద్ రైల్వేలో దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ రైల్ పార్సిల్ యాప్‌ని లాంచ్ చేశారు.

### సూపర్ సెంచరీ వెనుక మాస్టర్ మైండ్.. సీక్రెట్ బయటపెట్టిన హ్యార

### రోడ్లు.. తాగునీటికి నిధులివ్వండి మొదటగా 7 నగరాల్లో..

ఇంటి వద్దనే పార్సిల్ బుకింగ్, డెలివరీ సర్వీసులను అందించే లక్ష్యంతో 'రైల్ పార్సిల్ యాప్'ను దక్షిణ మధ్య రైల్వే అందుబాటులోకి తీసుకువచ్చింది. భారతీయ రైల్వేలో తొలిసారిగా ఈ పైలట్ ప్రాజెక్టును హైదరాబాద్ డివిజన్‌లో అమలు చేయడానికి దక్షిణ మధ్య రైల్వే సిద్ధమైంది. మొదటగా 7 నగరాల్లో 'రైల్ పార్సిల్ యాప్' సేవలను ప్రారంభించింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, రాజమండ్రి, బెంగళూరు, చెన్నైలలో ఈ సర్వీసులని అందుబాటులోకి తెచ్చింది. దక్షిణ మధ్య రైల్వే.. ఇతర మూడు లాజిస్టిక్ పార్టనర్స్‌తో కలిసి డోర్ టు, మిడిల్, మెయిన్ డెలివరీ సర్వీసులకి శ్రీకారం చుట్టింది.

### మీ ఇంటి వద్ద నుంచే ఈ యాప్ సేవలు..

ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ మాట్లాడారు. ప్రజలు నేరుగా మీ ఇంటి వద్ద నుంచే 'రైల్ పార్సిల్ యాప్' సేవలని వినియోగించుకోవచ్చని సూచించారు. ఈ యాప్‌తో అతి సులువుగా, వేగంగా పార్సిల్స్ సేవలని అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. దీంతో పాటు దక్షిణ మధ్య రైల్వేలో ఫ్రైట్ లాజిస్టిక్స్ మార్కెట్‌పై అధ్యయనం చేయడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- బెంగళూరుతో అవగాహన ఒప్పందం చేసుకుందని వివరించారు.

### వన్‌స్టాప్ వేదికగా ఈ యాప్ ..

రైల్ పార్సిల్ యాప్.. ఫస్ట్ మైల్ (పికప్), మిడ్ మైల్ (రైల్వే ద్వారా రవాణా), లాస్ట్ మైల్ (డెలివరీ) సేవలను సమగ్ర డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా అనుసంధానించేలా ఈ యాప్ సేవలు ఉంటాయని తెలిపారు. ఇది పార్సిల్ సేవలను సులభతరం చేస్తుందని తెలిపారు. వినియోగదారులు ఇంటి నుంచి పార్సిల్ సరుకులను బుకింగ్ చేయడానికి, ట్రాక్ చేయడానికి వన్‌స్టాప్ వేదికగా ఈ యాప్ ఉపయోగపడుతుందని వెల్లడించారు. పరిశ్రమ, వినియోగదారులు, వ్యాపారాలు, లాజిస్టిక్స్ భాగస్వాములను ఒకే డిజిటల్ పర్యావరణ వ్యవస్థ కిందకు తీసుకురావడానికి ఈ యాప్‌ని రూపొందించామని దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ పేర్కొన్నారు

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ..

# 25 కంపార్టుమెంట్లలో భక్తులు

వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 25 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి 12 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. సర్వదర్శనం టోకెన్లు ఉన్నవారికి 3 నుంచి 5 గంటల సమయం పడుతుందని వెల్లడించారు. రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు ఉన్న భక్తులకు 2 నుంచి 3 గంటల సమయం పడుతుందని తెలిపారు. నిన్న మొత్తం 74,902 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. మొత్తం 22,869 మంది భక్తులు తలనీలాలను సమర్పించారు. హుండీ ద్వారా రూ. 4.05 కోట్ల ఆదాయం వచ్చింది.

# సుప్రీంకోర్టులో మల్లారెడ్డికి దక్కని ఊరట

కోరుతూ శేరి శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి తొలుత హైకోర్టును ఆశ్రయించారు. తన భూమికి వెళ్లే దారిని మూసివేశారని, ఈ విషయంలో తహసీల్దార్ జారీ చేసిన లేఖను కూడా ఆయన తన పిటిషన్‌లో సవాల్ చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ జడ్జి, 45 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ తీర్పును మల్లారెడ్డి తదితరులు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయగా, సింగిల్ జడ్జి ఉత్తర్వులను ద్విసభ్య ధర్మాసనం సమర్థించింది. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై నిన్న జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్.వి. అంజరియాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. సర్వే ప్రక్రియ ఇప్పటికే పూర్తయినందున, ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేస్తూ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## నన్ను క్షమించండి..! ఎప్‌స్టీన్‌తో సంబంధాలపై బిల్‌గేట్స్



ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన పత్రాల్లో తన పేరు ఉండడంపై మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ స్పందించారు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉండడంపై ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పినట్లు తాజాగా వెల్లడైంది. తాను చట్టవిరుద్ధంగా ఏ పని చేయలేదని పేర్కొన్నారు. అయితే, ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయని అంగీకరించిన ఆయన.. ఎప్‌స్టీన్ నేరాల్లో మాత్రం భాగస్వామ్యం కాలేదని స్పష్టం చేసినట్లు సమాచారం. 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' ఇంటర్వ్యూలో బిల్‌గేట్స్ ఈ అంశాలను పేర్కొన్నారు. ఎప్‌స్టీన్ పేర్కొన్నట్లు తనకు ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్న మాట వాస్తవమేనని టౌన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో గేట్స్ ఫౌండేషన్ సభ్యులతో బిల్‌గేట్స్ చెప్పారు. అయితే, వాళ్లు ఎప్‌స్టీన్ నేరాల్లో పాల్గొనలేదని స్పష్టం చేశారు. ఎప్‌స్టీన్‌తో భేటీ అనంతరం అతడి అసిస్టెంట్లు తనతో ఫొటోలు దిగారని, తాను వారిని ఎప్పుడూ కలవలేదని స్పష్టం చేశారు. అతడితో పలుమార్లు భేటీ కావడం, వీటికి గేట్స్ ఫౌండేషన్ సభ్యులను తీసుకురావడం చాలా పెద్ద తప్పేనని గేట్స్ విచారం వ్యక్తంచేశారు. తాను చేసిన తప్పిదానికి ఇందులో ఇరుక్కున్న వారికి క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. ఓ మైనర్‌పై వేధింపులకు సంబంధించిన కేసులో 2011లో ఎప్‌స్టీన్ దోషిగా తేలిన మూడేళ్ల తర్వాత అతడితో భేటీ అయ్యానని బిల్‌గేట్స్ వెల్లడించారు. అతడి నేపథ్యాన్ని సరిగ్గా తనిఖీ చేసుకోలేదన్నారు. ఈ విషయంపై మిలిందా గేట్స్ (మాజీ భార్య) ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ అతడితో పరిచయాన్ని కొనసాగించానని అన్నారు. అతడి విషయంలో మిలిందా ఎప్పుడూ సందేహాస్పదంగానే ఉండేదన్నారు. ఇదిలాఉంటే, ఎప్‌స్టీన్ ఫైల్స్ దర్యాప్తునకు సంబంధించి 30 లక్షల పేజీలను అమెరికా న్యాయశాఖ ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే.

# ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం - నిర్లక్ష్యం వహించొద్దు

మొదటి పేజి తరువాయి



క్షేత్ర స్థాయిలో ఇంకా ఏమైనా కేసులు నమోదవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం ఘటనలో ప్రస్తుతానికి 76 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు సీఎంకు వివరించారు. ఇద్దరు మినహా అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. పైప్ లైన్ ద్వారా నీటి సరఫరాను ఆపేశామని, ప్రత్యామ్నాయాల ద్వారా సురక్షితమైన తాగు నీటిని సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. రాజమహేంద్రవరం పాల ఘటనలో బాధితులు నిరంతర వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని అధికారులు తెలిపారు. పాల శాంపిళ్లను ఇప్పటికే ల్యాబ్ కు పంపామన్నారు. శాఖపరంగా దీనిపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని అధికారులు వెల్లడించారు. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించొద్దని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు రిపీట్ కాకుండా వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇదిలావుంటే రాజమహేంద్రవరం ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మృతి చెందారు. ఇప్పటికే ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ ఘటనలో పాలు సరఫరా చేసిన గణేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు విచారణాధికారి, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ తెలిపారు. శ్రీకాకుళంలో మూడు రోజుల్లో 76 అతిసారం కేసులు నమోదయ్యాయి. అతిసారం ప్రబలటంపై సీఎం చంద్రబాబు మంగళవారం కూడా రెండుసార్లు జిల్లా అధికారులతో సమీక్షించారు. వ్యాధి ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో మెరుగైన చికిత్స అందిస్తున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే గొండు శంకర్ పరామర్శించారు. డయేరియాతో మృతి చెందిన సురేష్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరుపున 10 లక్షల ఆర్థిక సహాయాన్ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. అతిసారం ప్రబలడానికి తాగునీరు, కలుషితం కావడమే కారణమని అధికారులు అవమానిస్తున్నారు. ఇటీవల నగరంలోని కొన్ని వీధుల్లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. పైపులైన్లు పగటటంతో వాటిలోకి మురుగు నీరు చేరిందని భావిస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా నీరు: శ్రీకాకుళంలో డయేరియా పరిస్థితిపై మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మంత్రి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదనపు సిబ్బందితో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని మంత్రి నారాయణ ఆదేశించారు.

# హైదరాబాద్‌లో చిరుజల్లులు రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం

మొదటి పేజి తరువాయి

ద్రోణి ప్రభావంతో ఇవాళ, రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ ఉత్తర, మధ్య తెలంగాణల్లో ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం ఉంది. రాగల 3 గంటల్లో హైదరాబాద్, భూపాలపల్లి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, మేడ్చల్, ములుగు, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలో వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రేపు తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం : తెలంగాణలో ఓ వైపు మరోవైపు వర్షం కురుస్తూ భిన్న వాతావరణం నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉండటంతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. ద్రోణి, క్యూంబిలోనింబస్ మేఘాల ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇవాళ, రేపు తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. ఫిబ్రవరి నెల శీతాకాలం నుంచి వేసవి కాలం మార్చి, ఏప్రిల్, మే నెల మారుతున్నప్పుడు ఉష్ణోగ్రతలు క్రమంగా చల్లటి వాతావరణం నుంచి ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతాయని చెప్పారు. అదే విధంగా ఫిబ్రవరి రెండో వారంలో నుంచి మూడో వారానికి ఉష్ణోగ్రతలు పెరిగాయని, ఫిబ్రవరి నెల నుంచి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయని గుర్తు చేశారు. ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడ్డాయి : వివిధ ప్రాంతాల ఉష్ణోగ్రతల కారణంగా ద్రోణులు, ఉపరితల ఆవర్తనాలు, అల్పపీడనాలు ఏర్పడుతుంటాయని శ్రీనివాస్ రావు వెల్లడించారు. ఈ సందర్భంగా తేమ గాలులు భూమిలోకి వెళ్లినప్పుడు ఉష్ణోగ్రతలు ఎక్కడైతే ఎక్కువగా ఉండాయో ఆ ప్రాంతాల్లో మేఘావృతం ఏర్పడి ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతుంటాయని పేర్కొన్నారు. ఈ జల్లులు కూడా మధ్యాహ్నం, సాయంత్రం మాత్రమే కురిసే అవకాశం ఉంటుందని, తెలంగాణలో రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడ్డాయని వివరించారు. "ఇవాళ, రేపు తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుసే అవకాశం ఉంది. ఫిబ్రవరి నెల నుంచి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. తేమ గాలులు భూమిలోకి వెళ్లినప్పుడు ఉష్ణోగ్రతలు ఎక్కడైతే ఎక్కువగా ఉండాయో ఆ ప్రాంతాల్లో మేఘావృతం ఏర్పడి ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతుంటాయి."- శ్రీనివాస్ రావు, వాతావరణ శాఖ అధికారి రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధం : తెలంగాణలో అకాల వర్షాలపై రాష్ట్రం ప్రభుత్వం అప్రమత్తమైంది. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో అకాల వర్షాల నుంచి రైతు పంటలకు సంరక్షణ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టార్పాలిన్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. అగ్ని ప్రమాదాలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : మార్కెట్ యార్డులకు తీసుకొచ్చిన పంట ఉత్పత్తులకు అక్కడే అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు అందించామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ ఉత్పత్తుల రాకపోకలు అధికంగా కొనసాగుతున్నాయని, ఆకస్మిక వాతావరణ మార్పులు, అధిక తేమ, పురుగు సమస్యలు, అగ్ని ప్రమాదాలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇతర అనుకోని పరిస్థితుల వల్ల మౌలిక సదుపాయాల పరంగా తాత్కాలిక నిల్వ కోసం తగినంత గోదాములు, కవర్డ్ ప్రదేశాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు.



# హెరిటేజ్ -వీఎస్ఆర్ ఏవియేషన్ కు సంబంధం లేదు

మొదటి పేజి తరువాయి




అనేక ఇతర సంస్థల మాదిరిగానే 2022లో వీఎస్ఆర్ ఏవియేషన్, హెరిటేజ్ ఫిన్ లీస్ వద్ద ఫైనాన్స్ తీసుకుందని లోకేశ్ వెల్లడించారు. ఆ రోజు తాము అధికారంలోకి వస్తామని, తమ ఎంపీ ఏవియేషన్ మంత్రి అవుతారని, అజిత్ పవార్ వీఎస్ఆర్ ఫ్లైట్ ఎక్కుతారని, అది యాక్సిడెంట్ కు గురి అవుతుందని కలగన్నామా అని లోకేశ్ ప్రశ్నించారు. తాము ఏమన్నా జ్యోతిష్యులమా అని నిలదీశారు. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకి తాను ఎందుకు సమాధానం చెప్పాలని అన్నారు. క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉన్న ప్రతి ప్రశ్నకు ధీటైన సమాధానం చెబుతామని లోకేశ్ తేల్చిచెప్పారు. వీఎస్ఆర్ ఏవియేషన్ వ్యవహారంపై పూర్తి వివరాలు తమకు అందిస్తానని మీడియాతో అన్నారు. చిల్లర దొంగలను పట్టుకొని గజ దొంగలను వదిలేస్తున్నారా అని బొత్స చేసిన వ్యాఖ్యలపై జగన్ గజ దొంగ అని బొత్స చెబుతున్నారా అని, జగన్ ను పట్టుకోమని బొత్స చెబుతున్నారంటూ లోకేశ్ కౌంటర్ ఇచ్చారు. మాపై 6కు పైగా కేసులు పెట్టారు: సిట్ విచారణలో తేలింది అంతా అదే కదా అని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. తమ మీద 6కు పైగా ఫైబర్ నెట్, స్కిల్, ఇన్నర్ రింగ్ రోడ్, లిక్కర్, ఇసుక, అసైన్‌మెంట్ భూములపై కేసులు పెట్టారని దుయ్యబట్టారు. చార్జిషీట్ దాఖలు చేసేటప్పుడు కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదంగాందాలని, మంత్రులకు అయితే గవర్నర్, ఎమ్మెల్యేలు అయితే స్పీకర్ దగ్గర పర్మిషన్ తీసుకోవాలని లోకేశ్ తెలిపారు. గవర్నర్ కు ఆధారాలు ఎందుకు చూపలేదని నిలదీశారు. ఒక్క ఆధారమైన చూపారా వాళ్లు పెట్టినవన్నీ తప్పుడు కేసులని మంత్రి మండిపడ్డారు. ఎమ్మెల్యేలకు ఒక యూనివర్సిటీ పెట్టామని, రెసిడెన్షియల్ క్లాసులు పెడతామని మంత్రి లోకేశ్ చెప్పారు. 2 రోజులు పాటు వారు అంతా పార్టీ కార్యాలయంలోనే ఓరియెంటేషన్ క్లాస్ లో ఉండాలన్న లోకేశ్ ఈ ఓరియేంటేషన్ కి ప్రిన్సిపాల్ సీఎం చంద్రబాబు అని తాము అంతా విద్యార్థులమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతో జరిగే మీటింగ్ లు రాజకీయాలకు అతీతమని తెలిపారు. ఫ్యామిలీ కాన్సెప్ట్ లోనే జరుగుతుందని, రాజకీయ ప్రస్తావన లేదని మంత్రి లోకేశ్ చెప్పారు.

# ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరిన మోదీ- ప్రధాని పిరికితనం ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ ఎద్దేవా

మొదటి పేజి తరువాయి



స్థిరమైన, సంపన్నమైన భవిష్యత్తు కోసం ఇరు దేశాల ఉమ్మడి దృక్పథాన్ని ముందుకు తీసుకువెళ్తుందని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. తన ప్రియమైన స్నేహితుడు నెతన్యాహు ఆహ్వానం మేరకు ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నానని తెలిపారు. "సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆవిష్కరణ, వ్యవసాయం, నీటి నిర్వహణ, రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడి సహా వివిధ రంగాలలో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో చర్చలు జరిపేందుకు ఎదురు చూస్తున్నాను. ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై కూడా ఇద్దరు నాయకులం అభిప్రాయాలను పంచుకుంటాం. ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా నిలవనున్నాను. దీన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఇది ఇజ్రాయెల్, భారత్ మధ్య ఉన్న బలమైన పార్లమెంటరీ, ప్రజాస్వామ్య సంబంధాలను సూచిస్తుంది. ఇరుదేశాల మధ్య స్నేహాన్ని చాలా కాలంగా పెంచుతున్న ప్రవాస భారతీయులతో సంభాషించడానికి ఎదురు చూస్తున్నాను. " అని మోదీ పేర్కొన్నారు.

### మోదీ పర్యటన చరిత్రాత్మకమైనది : ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

అలాగే భారత ప్రధాని మోదీ తమ దేశంలో రెండు రోజులపాటు పర్యటించనుండడంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పందించారు. మోదీ పర్యటనను చరిత్రాత్మకమైనదిగా అభివర్ణించారు. ఈ పర్యటనలో ఇరుదేశాల భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందని పేర్కొన్నారు. అలాగే మోదీని తన ప్రియమైన స్నేహితుడిగా అభివర్ణించారు. "బుధవారం ఉదయం జరిగిన క్యాబినెట్ సమావేశంలో నా ప్రియమైన స్నేహితుడు, భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన గురించి చర్చించాం. ఆవిష్కరణ, భద్రత, ఉమ్మడి వ్యూహాత్మక దృక్పథంలో ఇరుదేశాలు భాగస్వాములు. మోదీ, నేను వ్యక్తిగత స్నేహితులం. మేము తరచుగా ఫోన్‌లో మాట్లాడుకుంటాం. "అని నెతన్యాహు వ్యాఖ్యానించారు.

### మోదీపై కాంగ్రెస్ విమర్శలు

మరోవైపు, మోదీ ఇజ్రాయెల్ పర్యటన వేళ కాంగ్రెస్ పార్టీ ఆయనపై తీవ్ర విమర్శలు చేసింది. ప్రపంచం మొత్తం మోదీ ప్రియమైన స్నేహితుడు, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును విమర్శిస్తోందని ఆరోపించింది. కానీ ప్రధాని మోదీ మాత్రం నైతిక పిరికితనం ప్రదర్శిస్తున్నారని మండిపడింది. ఈ మేరకు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ సెక్రటరీ జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "1960 మే 20న అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గాజాలో పర్యటించారు. అక్కడ యూఎన్ అత్యవసర దళంలోని భారత బృందాన్ని కలిశారు. 1981 నవంబర్ 29న భారత్ పాలస్తీనాకు సంఘీభావంగా ఒక స్మారక తపాలా బిళ్లను విడుదల చేసింది. 1988 నవంబర్ 18న పాలస్తీనాను దేశంగా భారత్ అధికారికంగా గుర్తించింది. అది వేరే యుగం. ఇప్పుడు భారత ప్రధాని మోదీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును నిస్సందేహంగా ఆలింగనం చేసుకుంటున్నారు. నెతన్యాహు గాజాను శిథిలాలుగా, ధూళిగా మార్చారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో అక్రమ స్థావరాల విస్తరణకు కుట్ర పన్నుతున్నారు. యావత్ ప్రపంచం తన ప్రియమైన స్నేహితుడు నెతన్యాహును విమర్శిస్తుండగా మోదీ మాత్రం తన నైతిక పిరికితనాన్ని ప్రదర్శిస్తున్నారు." అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

### గాజా మారణహోమాన్ని తన ప్రసంగంలో మోదీ ప్రస్తావించాలి : ప్రియాంక డిమాండ్

అలాగే ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటనపై వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశిస్తూ మోదీ చేసే ప్రసంగంలో గాజాలో జరిగిన మారణహోమం గురించి ప్రస్తావిస్తారని, అలాగే బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. భారత్ ప్రపంచానికి సత్యం, శాంతి, న్యాయం వెలుగును చూపించడం కొనసాగించాలని కోరారు. ఈ మేరకు ప్రియాంక ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# 'పాత నేతలు శాశ్వతంగా ఉండలేరు- కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిందే'

మొదటి పేజి తరువాయి



తనను, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను దిల్లీకి పిలిచారనే వార్తలపై స్పందిస్తూ, తనకు ఎలాంటి కాల్స్ రాలేదని స్పష్టం చేశారు. తన శాఖకు సంబంధించిన పనుల కోసం దిల్లీకి వెళ్లాల్సి ఉందని శివకుమార్ తెలిపారు. మంత్రి సతీశ్ జార్ఖిహొళి సీనియరు నాయకుడని, తనతో కలిసి కార్యాధ్యక్షునిగా సేవలు అందించారని పేర్కొన్నారు. వారానికి ఒకసారైనా తామిద్దరం మాట్లాడుకుంటామన్నారు. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడమే మా నాయకులందరి ఏకైక అజెండా అని చెప్పారు. "నేను దిల్లీకి వెళ్తాను. దాని గురించి కొత్తగా ఏదైనా ఉందా? నేను ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. నేను అనేక విద్యా సంస్థలను నిర్వహిస్తున్నా. ఆ విషయాలకు సంబంధించి నేను దిల్లీకి వెళ్తున్నా. హైకమాండ్ నాయకులను కూడా కలుస్తాను. అలాగే రాహుల్ గాంధీ, సోనియా గాంధీను కూడా కలుస్తా. ఇక మల్లికార్జున ఖర్గే ఇక్కడ బెంగళూరులో ఉంటారు. నేను ఆయనను ఇక్కడ కలుస్తాను' అని డీకే తెలిపారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో, తమకూ అవకాశం కల్పించాలని కోరుతూ తొలిసారి ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎం సిద్ధరామయ్య, శివకుమార్ సహా పార్టీ అధిష్ఠానానికి లేఖ రాశారు. ఈసారి 38 మందిని కొత్తగా అసెంబ్లీకి పంపడం ద్వారా ప్రజలు యువ నాయకత్వం కోరుకుంటున్నారని, ఆ మేరకు కనీసం నూతనంగా ఎన్నికైన ఐదుగురికి మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు ప్రకటించిన శివకుమార్ కేబినెట్‌లోకి కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఐదేళ్లూ నేనే సీఎంగా ఉంటా! గతేడాది, నవంబర్ 20తో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో సగం పూర్తి చేసుకుంది. దీంతో ముఖ్యమంత్రి పదవీపై గత కొద్దిరోజులుగా టాక్ నడుస్తోంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా అంగీకారానికి వచ్చారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, ఈ ఊహాగానాలను సిద్ధరామయ్య ఖండించారు. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని పలుమార్లు స్పష్టం చేశారు. అదే సమయంలో డీకే కూడా ఈ విషయంపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని అనేక సార్లు చెప్పారు.

# పోస్ట్ ఆఫీస్ ఆధార్ కేంద్రం పనిచేయక ఇబ్బందులు



**విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** డిజైన్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో గల పోస్ట్ ఆఫీస్ లోని ఆధార్ కేంద్రంపనిచేయకపోవడం వల్ల ఆధార్ కార్డు కోసం వచ్చిన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇతర ఆధార్ కేంద్రాల వద్ద డబ్బులు ఎక్కువ వసూలు చేస్తున్నారని పోస్ట్ ఆఫీస్ వద్ద సౌకర్యవంతంగా ఉంటుందని ఇక్కడికి వస్తే కంప్యూటర్ పనిచేయడం లేదని తిరిగి పంపుతున్నారని పలువురు తెలిపారు. ఇదే విషయమై సంబంధిత అధికారులు అడగగా కంప్యూటర్ చెడిపోయినందున సర్వీసులు అందించడం లేదని తెలిపారు. అయితే గత నెల రోజుల నుండి ఇదే సాకులు చెబుతూ చేతులు దులుపుకుంటున్నారని ఆధార్ కార్డు కోసం వచ్చిన పలువురు విమర్శిస్తున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పోస్ట్ ఆఫీస్ వద్ద ఆధార్ కేంద్రం తిరిగి అందుబాటులోకి వచ్చేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించేందుకే పైప్ లైన్ లీకేజ్ మరమ్మతు పనులు..

నర్సింగపురం గ్రామ సర్పంచ్ డుకిరె రజిత – మల్లయ్య..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం నర్సింగాపురం గ్రామంలో పైపులైన్ లీకేజ్ పనులను దగ్గరుండి గ్రామపంచాయతీ సిబ్బందితో చేపిస్తున్న గ్రామ సర్పంచ్ డుకిరె రజిత – మల్లయ్య వారు మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్న దృశ్య గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన పరిశుభ్రమైన నీటిని అందించేందుకే పైప్ లైన్ లీకేజ్ మరమ్మతులు చేపిస్తున్నామని మరియు గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తామని గ్రామ ప్రజలకు ఎవరికి ఏ సమస్య ఉన్న వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అందుబాటులో వుంటామని ప్రభుత్వ నుండి వచ్చే పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తామని వారు అన్నారు.

## క్రీడాకారులకు క్రీడా దుస్తులు బహుకరణ..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28, మార్చ్ 1, 2 తేదీలలో జరుగు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ సబ్ జూనియర్ క్రీడా పోటీలలో పాల్గొను భూపాలపల్లి జిల్లా షూటింగ్ బాల్ క్రీడాకారులకు, రంగాపురం గ్రామ నివాసి, మొగుళ్ళపల్లి మండల నీటిపారుదల శాఖలో లస్కర్ గా పనిచేయుచున్న, మ్యాదరి భూమయ్య, వారి కుమారుడు అకాల మరణం పొందనందున, వారి జ్ఞాపకార్థం క్రీడాకారులకు దాదాపు 6000 విలువైన క్రీడా దుస్తులు బహుకరించారు, అందుకు పాఠశాల, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి భాగ్యశ్రీ, పిడి రాజయ్య మరియు ఉపాధ్యాయ బృందం భూమయ్యకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు టి వెంకన్న ఎం రాజు పి లలిత శ్రీ కల అటెండర్ మజా సీనియర్ క్రీడాకారులు ఎండి రజాక్ మరియు విజయ్ , క్రీడాకారులు పాల్గొన్నారు

## పసికందును తొక్కి చంపిన నిందితులను ప్రజల మధ్యన ఉరితీయాలి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు త్యాళ్లపల్లి కృష్ణ.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** కొమ్మెర జాతర లో దేవుని దర్శనం టికెట్ అడిగినందుకు పెత్తందారులు చాకలి బీసీ బిడ్డ రెండు నెలల పసికందును తొక్కి చంపడం ఎంత హేళనైనా చర్య వాళ్లని వెంటనే ఉరి తీయాలి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు త్యాళ్లపల్లి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లాలోని కొమ్మెర జాతరలో పెత్తందారుల అతి ఉత్సాహం దేవాలయం తమది అన్నట్టు చాకలి బీసీలపై దాడులు చేయడంమే కాకుండా ప్రాణాలు తీయడం, పెత్తందారుల గొప్పతనం అన్నట్టు ప్రాణాలు తీసి స్టేషన్ లో ఫిర్యాదు చేసి కేసు పెట్టించడం ఇదంతా చూస్తుంటే పిత్తందారుల రౌడీయిజం అత్య రాజకీయం ఏస్థాయిలో జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారు. ఇలాంటి వారికి తగిన శిక్ష ప్రజలలో ఉరి తీయడమే ఉత్తమం అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటూ ఇలాంటి పెత్తందారులు ఎవరైనా సరే నడిరోడ్డులో ప్రజల మధ్యన ఉరితీయాలని అప్పుడే పెత్తందారుల బలుపు తగ్గుతుందని ఇలాంటి అరాచకాలు ఇంకెప్పుడూ జరగకుండా ఉంటాయని డిమాండ్ చేస్తున్నాం. బీసీలపై బడుగు బలహీన వర్గాలపై రిజర్వేషన్లు మోసం చేసింది కాక నేడు హత్యా రాజకీయాలు కూడా చేస్తున్నారు. రెండు నెలల పసికందును కూడా వదలలేని ఈ నరరూప పెత్తందారులకు బడుగు, బలహీన వర్గాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఏకమై ఇప్పటికైనా బుద్ధి చెప్పకపోతే అఘాయిత్యాలు ఇంకా ఎన్ని చేస్తారో ఆలోచించుకోండి. మానవత్వం లేని పెత్తందారులకు మనమందరం ఏకమై సరైన బుద్ధి చెప్పాల్సిందే అని తెలిపారు.

## మహిళల శక్తి దేశాభివృద్ధికి పునాది ఎమ్మెల్యే జీఎస్సార్...

**విజేత :జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో జరిగిన బేటీ బచావో బేటీ పడావో మిషన్ శక్తి జిల్లా మహిళా సాధికారత కేంద్రం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన



ఉమెన్ ఎంపవర్‌మెంట్ ర్యాలీలో భూపాలపల్లి శాసనసభ్యులు లిగండ్ర సత్యనారాయణ రావు లి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మహిళల సాధికారత, విద్య, ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి సంఘాల బలోపేతం చేయాలన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరియు రాజకీయంగా ముందుకు రావాలని పిలుపునిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. మహిళల భద్రత, స్వాభిమానంతో జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో మహిళా సంఘాల సభ్యులు, యువతులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్,జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి , జిల్లా సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి ,మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య , వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్టుపల్లి గ్రామంలో భక్తాంజనేయ స్వామి 15వ వార్షికోత్సవం విజయవంతం..

దేవాలయ కమిటీ చైర్మన్ పెండెం రాజేందర్

**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం 15వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు దేవాలయ కమిటీ చైర్మన్ పెండెం రాజేందర్ తెలిపారు. గత మూడు రోజుల నుండి గ్రామస్తులు, భక్తుల కోలాహలం మధ్య శ్రీ భక్తాంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పెండెం రాజేందర్ మాట్లాడారు. శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం 15వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేసినటువంటి శాశ్వత కళ్యాణ పంచలోహ విగ్రహ దాతలకు, శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గల దేవతలకు కళ్యాణం చేయించినటువంటి బ్రహ్మశ్రీ సువర్ణ శ్రీధర్ శర్మ రంగాచార్యుల బృందానికి,



వార్షికోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అహర్నిశలు కృషి చేసిన దేవాలయ కమిటీ సభ్యులకు, ఆలయ అర్చకులు తుమ్మ కృష్ణమూర్తికి, అన్నదాత కొమరోజు బిక్షపతికి, హిందూ బంధువులకు, భక్తులకు, మహిళలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ భక్తాంజనేయ స్వామి సామూహిక దేవతల అనుగ్రహంతో ప్రజలంతా సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో, పిల్లాపాపలతో, కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి ఆరోగ్యంగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా దేవాలయంను సందర్శించిన సందర్భంగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.

# ఫిబ్రవరి 27న కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాసభ వందేళ్ల సభను జయప్రదం చేయండి



**విజేత బెల్లంపల్లి :** భూమి, భుక్తి, విముక్తి నినాదంతో ముందుకొచ్చిన కమ్యూనిస్టు ఉద్యమం తన వందేళ్ల ప్రయాణంలో ఎన్నో మహత్తర పోరాటాలు సాగించిందని సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్ కుమార్ తెలిపారు. దున్నేవానికే భూమి అనే విప్లవ నినాదంతో రైతాంగాన్ని సంఘటితం చేసి చారిత్రాత్మక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. ఫిబ్రవరి 27న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాసభ వందేళ్ల సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభ పోస్టర్లను నెన్నెల మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లాల్ కుమార్ మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ 1925లో స్థాపించబడిన తరువాత తన మొదటి మహాసభను నిర్వహించుకుని నేటికి వందేళ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. బ్రిటిష్ వలస పాలకులు, ఫ్యూడల్ ప్రభువులు, సంస్థానాధీశులు, స్థానిక రాజులు నిరంకుశంగా పాలన సాగిస్తున్న సమయంలో కమ్యూనిస్టు పార్టీ దేశ ప్రజలకు ఎర్రజెండాగా పరిచయమై స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కోసం గళమెత్తిందన్నారు. భూమి సమస్యను ప్రధాన అజెండాగా తీసుకుని రైతులను భూమి కోసం పోరాటాలలోకి దింపి అనేక విజయాలు సాధించిందన్నారు. వలస పాలన కాలంలోనే బొంబాయి, కాన్పూర్, మీరట్ వంటి పారిశ్రామిక కేంద్రాల్లో పనిచేసే కార్మికుల హక్కుల కోసం తీవ్రంగా పోరాడిందని తెలిపారు. యాజమాన్యాల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను సంఘటితం చేసి కార్మిక సంఘాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు, కార్మికులు, ఆదివాసీలు, మహిళలు, విద్యార్థులను చైతన్యపరిచి విస్తృత ప్రజా ఉద్యమాలను నడిపిందని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో పార్టీ నిషేధానికి గురైనప్పటికీ పోరాట పథం నుంచి వెనుదిరగలేదన్నారు. దేశ ప్రజల ప్రయోజనాల కోసం నెత్తుటి త్యాగాలతో పోరాడి గొప్ప చరిత్ర సృష్టించిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో కొనసాగుతున్న మతోన్మాద, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఫిబ్రవరి 27న జరిగే బహిరంగ సభకు ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి రత్నం తిరుపతి, నాయకులు దుగుట రెడ్డి, బొందయ్య, శంకర్ రాజన్న, శ్రీనివాస్, కిషన్, స్వామి నన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ వాహనాల ఆకస్మిక తనిఖీ... బాధితులకు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉండాలి....!




**విజేత మామడ:** నిర్మల్ జిల్లాలోని లక్ష్మణచందా,నర్సాపూర్ (జి) మండలాల్లోని 108,102,1962 అంబులెన్స్ వాహనాలను జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ 108 ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్, నిర్మల్ జిల్లా ఈఎంఈ లింగాచారి బుధవారం రోజున ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది పనితీరు,రికార్డులను పరిశీలించారు, అనంతరం పేషెంట్లకు ప్రథమ చికిత్స ఎలా అందించాలో 108 సిబ్బందికి వివరించడం జరిగింది, ప్రతి అంబులెన్స్ లో ఆక్సిజన్ సిలిండర్లు,అత్యవసర వైద్య పరికరాలు,ఫార్మలాజికల్ మెడిసిన్ అన్నీ అందుబాటులో ఉంచాలని. మారుమూల గ్రామాలకు కూడా, సాధ్యమైనంతవరకు తొందరగా వెళ్లాలని,108 సిబ్బంది బాధితులకు 24 గంటలు అందుబాటు లో ఉండి మెరుగైన సేవలు అందించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది, శ్యామ్ రెడ్డి, నైముల్లా ఖాన్, ఆనంద్, తిరుపతి పాల్గొన్నారు.

## చెక్‌పోస్టు వద్ద గోవా మద్యం సీజ్



**విజేత కృష్ణ** కృష్ణ మండలం గుడెబల్లూరు గ్రామ శివారులోని తెలంగాణ కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టు వద్ద మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న గోవా మద్యం పట్టుబడింది. వాహనాల తనిఖీ చేపట్టిన పోలీసులు, ఎన్‌డీపీ 9 రకానికి చెందిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శంకర్ నాయక్, సీఐ శ్రావణ్ కుమార్ తెలిపారు

## శిశువు మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి



**విజేత గజ్వేల్ :** నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో నిర్వహించిన మల్లన్న జాతరకు వెళ్లిన రజక బీసీ కుటుంబంపై దాడిచేసి రెండు నెలల శిశువు మృతికి కారణమైన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని తిగుల్ గ్రామానికి చెందిన జగదేవపూర్ మండల రజక సంఘం ప్రచార కార్యదర్శి రాచమల్ల స్వామి అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాధితురాలు చంద్రకళ కుటుంబ సభ్యులు మల్లన్న దర్శన కోసం వెళ్లగా వారిని ఆలయంలోకి అనుమతించకుండా వాగ్వివాదనికి దారి తీసి దాడి చేశారాని ఆరోపించారు.దాడి సమయంలో శిశువుని కాలితో తన్నడంతో తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయిందన్నారు. ఈ ఘటనలో గ్రామ పెద్దల పాత్ర ఉందని బాధితుల ఫిర్యాదును పోలీసులు స్వీకరించలేదని విమర్శించారు.దుండగులపై అట్రాసిటీ కేసు ఫైల్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.

## 'న్యూ ఇరా వివాన్ థా స్కూల్ "లో రోడ్ భద్రత నియమాలు పై కటకం హోండా యాజమాన్యం ప్రోగ్రాం







**విజేత ఖమ్మం :-** న్యూ ఇరా వివాన్ థా స్కూల్ లో రోడ్ భద్రత పరిమానాలు ప్రోగ్రామ్ నిర్వహించబడినది, ఇందులో భాగం గా పిల్లలకి ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు వ్యవస్థ, క్రమశిక్షణ,రోడ్డు మార్గం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గురించి మరి ఎన్నో విషయాలు గురించి తెర పైన చూపించి వివరంచడం జరిగింది. ఇందులో భాగం గా ప్రిన్సిపాల్ కే.మురళి కృష్ణ పిల్లలకి రోడ్డు భద్రత పరిమానాలు గురించి తెలియజేయడం చాలా అవసరం అని ఇలాంటి ప్రోగ్రామ్ కండక్ట్ చేసిన కటకం గ్రూప్ వారికీ కృతజ్ఞతలు తెలిపారు.మరియు వైస్ ప్రిన్సిపాల్ సీ హెచ్.హారిక పిల్లలకి క్రమశిక్షణ తో పాటు రోడ్డు భద్రతలు కూడా అవసరం అని,వాటి విలువలు చిన్న వయసులోనే తెలుసుకోవడం చాలా ముఖ్యం అని వ్యాఖ్యనిచ్చారు.ఇందులో భాగం గా కటకం గ్రూప్ మేనేజర్ ఏన్. రాజు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే సానుకూలం తో మాకు మా పిల్లలకు ఇలాంటి పాఠాలు చాలా ముఖ్యం అని, మాకు ఈ అవకాశం ఇచ్చిన న్యూ ఇరా యాజమాన్యం కి కృతజ్ఞతలు తెలిపారు.ఇందులో భాగం గా ఉపాధ్యాయులు, పిల్లలు, మరియు కటకం గ్రూప్ సభ్యులు అబిద్ పాషా, మేకల అశోక్ తదితరులు పాలుగోన్నారు.

## నాగర్ కర్నూల్ ఘటన పై మామడలో రజకసంఘం నిరసన



**విజేత, మామడ:** నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో జరిపగి దాడిలో చిన్నారి మౌనిక మరణించడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో స్థానిక రజక సంఘం నాయకులు బుధవారం నిరసన చేపట్టారు. తహసీల్దార్,ఎస్సైలకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రెండు నెలల పసికందును కాలుతో తన్ని చంపడం అమానుషమని విధుల్లో అలసత్వం వహించిన సీఐ,ఎస్ఐ అలాగే గ్రామ సర్పంచ్ ను వెంటనే పదవిలో



నుండి తొలగించాలని రజక సంఘం డిమాండ్ చేశారు.మాల మహానాడు సభ్యులు కూడా రజక సంఘానికి మద్దతు ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు ఏటి రాజేశ్వర్ మాట్లాడుతూ ఇలాంటి అహంకార పూరితమైన చర్యలను ప్రభుత్వం సహించకుండా వెంటనే శిక్షించాలని లేదంటే త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీని సైతం ముట్టడిస్తామని పేర్కొన్నారు.ఈ నిరసనలో సహదేవ్ రాజేశ్వర్ పి రాజు సాగర్,రాజేందర్,మల్లేష్,భీమన్న రాజేశ్వర్,రవి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా డా" శ్రీనివాస్ యెగ్గన పుట్టినరోజు వేడుకలు



**విజేత బెల్లంపల్లి :** ప్రముఖ ఆర్థో డాక్టర్ శ్రీనివాస్ యెగ్గన పుట్టినరోజు వేడుకలు మంచిర్యాల పట్టణంలోని ఎయిమ్స్ హాస్పటల్లో గోమాస తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గోమాస తిరుపతి మాట్లాడుతు డాక్టర్ శ్రీనివాస్ యెగ్గన లాంటి మనకు ఉండడం మన జిల్లాకి రాష్ట్రానికే గర్వకారణం అని ఎంతోమంది నిరుపేదలకు తక్కువ ఖర్చుతో కాళ్లు చేతులు, విరిగినవారికి ఆపరేషన్లు చేసి వారి జీవితాలను తీర్చిదిద్దాడు అటువంటి మహానుభావుడు పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తుందని గోమాస తిరుపతి అన్నారు. అనంతరం యెగ్గన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బెల్లంపల్లికి చెందిన సుమారు 10 మంది యువకులు రక్త దానం చేశారు. తదనంతరం డా" శ్రీనివాస్ యెగ్గన మాట్లాడుతు తనకి శుభాకాంక్షలు తెలిపిన వారికీ ధన్యవాదాలు తెలుపుతు ఇంతటి అభిమానాన్ని చాటుకున్నందుకు సంతోషం వ్యక్తపరుస్తూ రక్తదానం తో పాటు మరణించిన తర్వాత మన అవయవాలు ఇంకొక వ్యక్తికి ఉపయోగపడేలా అవయవ దానాలు చేసి ప్రాణదాతలు కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గోమాస సాయి క్రాంతి, వంశీ, సాగర్,సన్నీ,శ్రావణ్,మణి,మురళి, అనిల్, శేఖర్, కార్తీక్, సంజయ్ బెల్లంపల్లి యువకులు తదితరులు పాల్గొన్నారు...

# ముంచుకొస్తున్న ప్లాస్టిక్ ప్రమాదం

అంతర్జాతీయ స్థాయిలో కఠిన చర్యలతోనే సాధ్యం.

ప్రజలు కూడా తమ సామాజిక బాధ్యతను విస్మరించకూడదు.

రాబోయే తరా లకు ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత కదా..

డిజెఎఫ్ గ్రేటర్ వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఆదిల్



**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్ :** ప్రధానంగా శిలాజ ఇంధనాలను ప్లాస్టిక్లను కట్టడి చేయాల్సిన అవసరం చాలా ఉంది. భవిష్యత్తు తరాల ప్రయోజనం కోసం కఠిన చర్యలు తీసుకోవడం అవసరమని ఒకవైపు అంతర్జాతీయ న్యాయస్థానం హెచ్చరిస్తుంటే ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు, చ ము రు ఉత్పత్తి దేశాలు కలిసి రాకపోవడం కొంత అవరోధం అయినప్పటికీ జెనీవా సభలో పెట్టుబడి దారి దేశాలు అంగీకరించక పోయినప్పటికీ ఈ అంశం పైన అంతర్జాతీయ స్థాయిలో సంప్రదింపులు మాత్రం తప్పనిసరిగా జరగాల్సిన అవసరం ఉన్నదని యూనో ప్రధాన కార్యదర్శి గూటరస్ ఆందోళన వ్యక్తం చేయడం ఈ అంశం యొక్క తీవ్రతను తెలియజేస్తున్నది. ప్లాస్టిక్ వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా తాత్కాలికంగా లేకుండా చేసినప్పటికీ దీర్ఘకాలికంగా మరిన్ని హానికర రసాయనాలు వాతావరణంలో చేరే ప్రమాదం ఉన్నదని దీనికన్నా ప్లాస్టిక్ వ్యర్థాలను పునర్ వినియోగించడం లేదా పరిమితం చేయడం నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తిగా నిర్మూలించే చర్యలు చేపట్టడమే ఉత్తమ మార్గమని పర్యావరణ బృందాలు ఒకవైపు హెచ్చరిస్తున్నాయి .ధనిక దేశాలు తమ ప్లాస్టిక్ వ్యర్థాల చెత్తను పేద దేశాలకు తరలించడం వలసగా మారిందని పేద దేశాల్లో ఆరోగ్యం పైన పెను ప్రభావం పడే ఆస్కారం ఉన్నందున అనుగుణమైనటువంటి టెక్నాలజీని పేద దేశాలకు అందించడం ద్వారా ఎక్కడికక్కడ అదుపు చేయడమే పరిష్కారమని ఈ పర్యావరణ బృందాలు సిఫారసు చేయడాన్ని వివిధ దేశాల పాలకులు గమనించాలి ఆచరించాలి .

**ప్లాస్టిక్ వ్యర్థాలు- సంభవిస్తున్న పరిణామాలు- కొన్ని గణాంకాలు**

ప్లాస్టిక్ వినియోగం వల్ల కేవలం అనారోగ్యం బారిన పడి ప్రజలు ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ఆయా దేశాల యొక్క ఆర్థిక వ్యవస్థ కూడా కుప్పగూ లుతున్నట్లు ప్రతి సంవత్సరం 1.5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక నష్టం జరుగుతున్నట్లు లాన్ సెట్ పత్రిక భయంకరమైన చేదు వార్తను అందించింది. గమ్మత్తైన విషయం ఏమిటంటే ఏటా 69 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలు కేవలం ప్రపంచంలోని 20 సంపన్న దేశాల నుంచే వెలువడు తున్నట్లు ఒక్క అమెరికా దేశమే తలసరి ఏటా 130 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను వెలు వరిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తుంటే విషపరిణామాలు ఏ స్థాయిలో ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. కానీ ఇప్పటికీ కూడా భారతదేశం విషయం లో తలసరి ఏటా 0.12 కిలోలు మాత్రమే . అయినప్పటికీ ఇది అంతర్జాతీయ సమస్య కనుక ధనిక దేశాల ప్రభావం మనలాంటి దేశాల పైన పడటం వలన మనం ప్లాస్టిక్ ను అతిగా వినియోగించకపోయినా కూడా పరిణామాలు చోటు చేసుకోవడం బాధాకరం .ఒక అంచనా ప్రకారం గా ప్రపంచవ్యాప్తంగా 60 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో పూడ్చి పెట్టడం కొంత శాతం వ్యర్థాలను తగలబెడుతున్నప్పటికీ ఈ రెండు రకాల పద్ధతుల్లో కూడా పర్యావరణం నాశనం అవుతున్నది. అంతేకాకుండా ఏటా 80 లక్షల టన్నుల ప్లాస్టిక్ సముద్రాల్లోకి చేరడంతో సముద్ర జలాలతో పాటు జీవరాశి కూడా ప్రమాద బారిన పడుతున్నది. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే 204శీ వరకు సముద్రంలో చేరే వ్యర్థాల పరిమాణం 320 లక్షల టన్నులకు చేరుకుంటుందని ప్లాస్టిక్ ఉత్పత్తి కర్బన్ ఉద్గారాలకు దారి తీయడంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం వల్ల కూడా భూతాపం పెరుగుతున్నట్లు బొగ్గు కంటే కూడా ప్లాస్టిక్ తోనే కర్బన్ ఉద్గారాలు ఎక్కువ అవుతున్నట్లు విశ్లేషకులు తెలియజేస్తున్నందున ప్రపంచం మేల్కోవలసిన అవసరం ఎప్పుడో దాటింది. ప్రపంచవ్యాప్తంగా ఏటా 40 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు మొత్తం ఉత్పన్నమవుతుంటే ఈ సంఖ్య 2040నాటికి నాలుగింతలు పెరగనున్నట్లు తెలుస్తుంది. ఇటీవల ఆగస్టు 2025లో 184 సభ్య దేశాలు 400 అంతర్జాతీయ సంస్థలకు చెందినటువంటి ప్రతినిధులు జెనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో సమావేశంలో చర్చించినప్పటికీ 11 రోజుల చర్చల తర్వాత కూడా ఎలాంటి ఒప్పందం కుదరకుండానే సమావేశం ముగిసిపోవడం బాధాకరం . ప్రధానంగా ప్లాస్టిక్లు, పాదరసం వంటి హానికర రసాయనాలను నియంత్రించాలని జెనీవా సభలో స్విట్జర్లాండ్ మెక్సికో దేశాలు ఒక ప్రతిపాదన చేస్తే సుమారు 100 దేశాలు ఆమోదించాయి కానీ చమురు ఉత్పత్తి దేశాలు మాత్రం వ్యతిరేకించాయి. కారణం అత్యధిక స్థాయిలో ప్లాస్టిక్లు పెట్రోలు నుంచే తయారవుతాయి కనుక ఎలాంటి ఒప్పందం కుదర కుండానే సమావేశం ముగిసినట్టు తెలుస్తున్నది .

**అన్ని దేశాలు కఠిన చర్యలు తీసుకోవాలి**

ప్రతి దేశంలోనూ ప్రజలు ప్లాస్టిక్ నియంత్రణకు పూనుకోవడంతోపాటు ప్రత్యామ్నాయ వనరులను ఆలోచించాలి. అదే స్థాయిలో ధనిక దేశాలు పేద దేశాలకు ప్లాస్టిక్ చెత్తను తరలించడాన్ని వ్యతిరేకించాలి. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు అధునాతన టెక్నాలజీని అన్ని దేశాలకు బాధ్యతాయుతంగా ఐక్యరాజ్యసమితి అందించడం ద్వారా సభ్య దేశాల సహకారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. ఉమ్మడి గా సభ్య దేశాలు అంగీకరించని పరిస్థితులలో ఆ దేశాల పైన కఠిన ఆంక్షలు విధించే ప్రయత్నం చేయడం వంటి చర్యలకు శ్రీకారం చుట్టాలి. అంగీకరించని దేశాలకు ఎగుమతి దిగుమతులలో కొన్ని ఆంక్షలు విధించడం ద్వారా తగిన శిక్ష వేయాల్సిన అవసరం కూడా ఉన్నది . ప్రధానంగా ప్లాస్టిక్ వ్యర్థాలు వాతావరణంలో నీటి ద్వారా ఇతర జీవరాశి నుండి కూడా మనుషుల పైన పెను ప్రభావం చూపుతున్న కారణంగా క్యాన్సర్లు, అల్జీమర్స్, ఇతర వ్యాధులను కలిగించడానికి సంబంధించి హానికారక రసాయనాలు కీలకమని భావించాలి. ఏ రూపంలో అయినా ప్లాస్టిక్ వ్యర్థాలు శరీరంలోకి వెళ్తే గుండె జబ్బులు, పక్షవాతాలు, ఇతర భయంకరమైనటువంటి వ్యాధుల బారిన పడుతున్నట్లు ఏటా ప్రపంచవ్యాప్తంగా కొన్ని లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలుస్తున్నది. ఇన్ని దుష్పరిణామాలు జరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్తా లపైన పోరాటంలో సమగ్రమైన ఒప్పందాలలో మాత్రం సభ్య దేశాలు రాజీ పడకపోవడం,వ్యక్తిగత ఆధిపత్యానికి పాకులాడుతుండడం వలన కట్టడిలో వైఫల్యం ప్రపంచాన్ని కలవరపరుస్తున్నది అనేది నిర్వివాదాంశం. ఇది ఒక్క దేశానికి సంబంధించిన విషయం కాదు కనుక ఉమ్మడిగా ప్రపంచ దేశాల మధ్యన ఒప్పందాలు కుదరడం ద్వారా వ్యక్తిగతమైన చర్యలు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకోవడం ద్వారా వీలైన మేరకు ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను తగ్గించగలిగితే కొంతవరకైనా ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశం ఉంటుంది. అభివృద్ధి పేరుతో జరుగుతున్నటువంటి ఈ ఆధునిక మోసాన్ని అరికట్టడంలో అందరూ పాత్ర పోషించాల్సిందే.

# ఘనంగా ది మాస్టర్ మైండ్స్ పాఠశాల వార్షికోత్సవం







**విజేత, ఇబ్రహీంపట్నం :-** ది మాస్టర్ మైండ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు మంగళవారం సాయంత్రం మంచాల రోడ్డులో గల ఎన్ ఆర్ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల నృత్య కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ రాజు సంగాని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నంలో మా పాఠశాల ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తుందని, పిల్లల తల్లిదండ్రుల ఆధార అభిమానాలతో ముందు ముందు చదువుతోపాటు అన్ని ఆక్టివిటీస్ లో ముందుంటుందని విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే ధ్యేయంగా మా పాఠశాల పనిచేస్తుందన్నారు. ఇబ్రహీంపట్నం ఎస్ఐ చందర్ సింగ్ మాట్లాడుతూ... పిల్లలకు చదువుతోపాటు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని, పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ హీర్య నాయక్, డైరెక్టర్స్ బి.శ్రీరామ్, శ్రీధర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోషిని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ నిర్లక్ష్యం వలన 8నెలల గర్భస్థ శిశువు బలి

ఇబ్రహీంపట్నం సాయిహర్ష (మంజుల) ఆసుపత్రిలో ఘటన.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని సాయిహర్ష (మంజుల) ప్రయివేట్ ఆసుపత్రిలో డాక్టర్ నిర్లక్ష్యం వలన 8నెలల గర్భస్థ పసికందు మృతి. కడుపులోనే బేబీ మృతి చెందిందని డాక్టర్ కు ముందుగానే తెలిసిన హైదరాబాద్ లోని ఆసుపత్రికి వెళ్లాలంటూ రిఫర్ చేసిందని బంధువుల ఆందోళన వ్యక్తం చేశారు. వివరాలలోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని సాయి హర్ష ఆసుపత్రిలో బాలాపూర్ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కడారి శ్రీహరి తన భార్య మహేశ్వరి గర్భం దాల్చిన నుంచి గత ఎనిమిది నెలలుగా (సాయి హర్ష) ఆసుపత్రిలో డాక్టర్ మంజుల వద్ద వైద్యం తీసుకుంటుందని, ఆమె నిండు గర్భిణీ కాబట్టి వైద్యం కోసం ఆసుపత్రికి రాగా డాక్టర్ నిర్లక్ష్యం వల్ల గర్భంలోని శిశువు మరణించిన, విషయం డాక్టర్ మంజులకు తెలిసిన హైదరాబాద్ లోని ఆసుపత్రికి తీసుకెళ్లాలని ఆమె సూచించారని, కాగా ఇబ్రహీంపట్నంలోని మరో ప్రయివేట్ విజయలక్ష్మి హాస్పిటల్ కు తీసుకెళ్లగా అప్పటికే శిశువు మరణించిందని ఆసుపత్రిలో చెప్పారని బంధువులు ఆరోపించారు. దింతో శిశువు తల్లిదండ్రులు, వారి బంధువులు ఆసుపత్రి ముందు ఆందోళనకు వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా సాయి హర్ష ఆసుపత్రిలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని వెంటనే ఆసుపత్రిని సిజ్ చేసి తమకు న్యాయం చేయాలని బంధువులు డిమాండ్ చేశారు.



# అప్పయ్య పల్లి గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

సర్పంచ్ ఎలకపల్లి రమేష్



**విజేత, గణపురం :** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎలుక పెల్లి రమేష్అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా డాక్టర్ నిహారిక హాజరైనారు.గ్రామసభలోమొదటిగా గ్రామంలో ఉన్న సమస్యలు వార్డు సభ్యులను అడిగి తెలుసుకున్నారు.కొన్ని సమస్యల మీద తీర్మానాలు రాయడం జరిగిందని సర్పంచిమాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలు జరగబోయే అభివృద్ధి రాబోయే రోజుల్లో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని దానికి గ్రామ ప్రజల అందరూ సహకరించాలని గ్రామంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం పని చేయాలని ఎవరికి కష్టం వచ్చినా గ్రామంలో ఏ సమస్య వచ్చినా అందరం కలిసికట్టుగా పనిచేయాలని మీకు తెలిసిన ఏమైనా సూచనలు సలహాలు మాకు అందించాలని వార్డు సభ్యులను ఉప సర్పంచ్ ని సభకు విచ్చేసిన అధికారులను సర్పంచ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనిపర్తి వినయ్ కుమార్, కార్యదర్శి చంద్రగిరి రాకేష్, వార్డు సభ్యులు ఒంటేరు రమ్య, ఎలుక పెల్లి సంధ్య, కొప్పుల దేవేందర్,పిల్లి సప్న,బుర్రి నరేష్, అంగన్వాడి టీచర్ ,ఏఎన్ఎం, ఆశా వర్కర్ ,కారోబార్ రాజు పాల్గొనడం జరిగింది.



# నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి

జనసేన నాయకులు సంగీతం సాయిచంద్.





**విజేత తల్లాడ :** సత్తుపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి పార్టీ ప్రతిష్టకు తమ వంతు కృషి అందిస్తానని నాయకులు సంగీతం సాయిచంద్ తెలిపారు. జనసేన పార్టీ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ వేమూరి శంకర్ గౌడ్ చేతుల మీదగా సాయి చందును జనసేన పార్టీలో ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో అన్ని నియోజకవర్గాలలో జనసేన పార్టీని అభివృద్ధి పథంగా నడిపించడానికి తమ వంతు సహాయకారాల అందించాలని ప్రతి ఒక్కరు పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సంగీతం సాయి చందు మాట్లాడుతూ నిలబెడుతూ పార్టీ ప్రతిష్టకు అన్నివేళల తోడ్పాటు అందిస్తానని సత్తుపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ మరింత ముందుకు నడిపించే చర్యలు భాగంగా అన్ని వేళలో అందుబాటులో ఉంటూ పార్టీకి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజలింగం, సత్తుపల్లి సెక్రెటరీ వలపుల నాగబాబు,సత్తుపల్లి మండల ప్రెసిడెంట్ సింగపూర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపి డాక్టర్ కడియం కావ్య





**విజేత, హన్మకొండ బ్యూరోచిఫ్ :** నగరంలో ఈఎస్ఐ ఆసుపత్రిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జిల్లా కలెక్టర్ సత్య శారద గారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అవుట్‌పేషెంట్ విభాగం, ఇన్‌పేషెంట్ వార్డులు, మందుల సరఫరా, వైద్య సేవల పరిస్థితిని ఎంపీ స్వయంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు. వరంగల్ జిల్లాకు త్వరలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్టైల్ పార్క్, విమానాశ్రయం వంటి మూడు ప్రధాన ప్రాజెక్టులు రానున్న నేపథ్యంలో కార్మికుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. ఈ కారణంగా చికిత్స కోసం ఈఎస్ఐ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య మరింత పెరుగుతుందని పేర్కొంటూ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రి సౌకర్యాలను ఇప్పటినుంచే బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ఈఎస్ఐ ఆసుపత్రిని తనిఖీ చేసినట్లు ఎంపీ వెల్లడించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, నర్సులు, సిబ్బందితో సమావేశమై ఆసుపత్రి నిర్వహణ, సౌకర్యాల లోటుపాట్లు, సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వైద్యుల ఖాళీల భర్తీ, మందుల కొరత, శానిటేషన్ పరిస్థితులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.ఆసుపత్రికి అవసరమైన నిధులు, వసతులు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు జంగిల్ క్లియరెన్స్ చేపట్టి తక్షణమే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య సూచించారు.

**ఈ కార్యక్రమంలోడిఎంహెచ్ ఓ** డాక్టర్ బి. సాంబశివరావు, ఆసుపత్రి సివిల్ సర్జన్స్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ అశోక్, డాక్టర్ రామచంద్ర, ఆర్ ఎం ఓ డాక్టర్ యుగేందర్ ఇతర వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ భవిత సెంటర్లో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో వైద్యశిబిరం





**విజేత, బాల్కొండ :** బాల్కొండ భవిత సెంటర్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు (ఆర్ బి ఎస్ కే) రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు జనరల్ హెల్త్ చెకప్,మరియు ఫిజియోథెరపీ ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ నిర్వహించడం జరిగింది. ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ వైద్యం ఒక వరమని ఫిజియోథెరపీ మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు.ప్రతి వారం సోమవారం మరియు గురువారము వారానికి రెండుసార్లు ఉచిత ఫిజియోథెరపీ ఉంటుందని కావున మండలంలోని తల్లిదండ్రులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.బుధవారం కిసాన్ నగర్ ఉర్దూ మీడియం పాఠశాలలో కొనసాగుతున్న బాల్కొండ భవిత సెంటర్లో ఫిజియోథెరపీ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వివిధ రకాలసమస్యలతో బాధపడుతున్నబాలబాలికలను తల్లిదండ్రులు ఈ శిబిరానికి తీసుకురావాలని ఆర్బిఎస్కె డాక్టర్ సూర్యనారాయణ మరియు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అఖిల తెలిపారు.అనంతరం పిల్లలకు ఫిజియోథెరపీ చేసి తల్లిదండ్రులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే డాక్టర్ సూర్యనారాయణ, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అఖిల, ఐఆర్పి రాజ నరసయ్య , ఏఎన్ఎం స్వరూప రాణి,ఆర్ బి ఎస్ కే ఫార్మసిస్ట నిశాంత్ , తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు.

# ప్రభుత్వ శాఖలు, ప్రజా ప్రతినిధుల ఐక్యతకు జర్నలిస్ట్ క్రీడలే వేదిక







జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**విజేత,, పినపాక :** పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్చిరెడ్డిపల్లి క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న జర్నలిస్ట్ కప్ -26 క్రికెట్ టోర్నమెంట్ పినపాకలో బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిధి గా హాజరై ప్రారంభించారు. అనంతరం క్రీడా మైదానంలో మొక్కను నాటారు. టోర్నమెంట్ లో పాల్గొన్న జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనడం అభినందనీయమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఇలాంటి క్రీడా పోటీల ద్వారా జర్నలిస్టులు--ప్రభుత్వ యంత్రాంగం మధ్య సత్సంబంధాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో జర్నలిస్టు జట్లతో పాటు రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య, పంచాయతీ రాజ్, విద్యుత్, ఇతర ప్రభుత్వ శాఖల జట్లు పాల్గొంటున్నాయి. ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు, ప్రభుత్వ అధికారులు రెండు కీలక స్థంభాలుగా పనిచేస్తున్నారని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు పరస్పర అవగాహన, ఐక్యత, స్నేహాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంబించి కాసేపు బ్యాటింగ్ చేసి అందరినీ అలరించారు. అనంతరం వివిధ శాఖల జట్లను పరిచయం చేసుకుని మొదటి మ్యాచ్ ని ప్రారంభించి క్రీడాకారులను అభినందించారు. మండలంలో ఉన్న ఈ క్రీడా మైదానాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో పినపాక ఎంపిడీవో వెంకటేశ్వర రావు, ఎస్ఐ సురేష్, గిర్ధావర్ శరత్, ఎంఈఓ నాగయ్య, సర్పంచులు సోడే విజయలక్ష్మి, తోలెం స్వప్న, మద్దెల సమ్మయ్య, వాగబోయిన చంద్రరావు,పూణెం వెంకటేశ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు బూరాశంకర్,బిల్లా నాగేందర్, సనప భరత్, ముక్కు మహేష్ రెడ్డి, కట్టా శ్రీనివాసరావు, బొల్లె నరేష్, కొంపెల్లి సంతోష్, ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా జర్నలిస్టులు మరియు ప్రభుత్వ శాఖల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# అరుదైన గౌరవం... ఎంపీ డా.కడియం కావ్య అంతర్జాతీయ పార్లమెంటరీ బాధ్యత



**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్** :ఇండియా--సౌదీ అరేబియా పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యురాలిగా ఎంపికైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారికి అరుదైన గౌరవం దక్కింది. ఇటీవల ఏర్పాటు చేసిన ఇండియా--సౌదీ అరేబియా పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యురాలిగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారిని లోక్‌సభ స్పీకర్ నామినేట్ చేశారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ (కాన్ఫరెన్స్ అండ్ ప్రోటోకాల్ బ్రాంచ్) అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. భారతదేశం -- సౌదీ అరేబియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించడమే లక్ష్యంగా ఈ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ఈ బాధ్యత తనకు అప్పగించినందుకు లోక్‌సభ స్పీకర్ గారికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృతజ్ఞతలు తెలిపారు. భారత్--సౌదీ అరేబియా మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా పార్లమెంటరీ స్థాయిలో తన వంతు కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. ఈ నామినేషన్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి గర్వకారణమని, అంతర్జాతీయ పార్లమెంటరీ వేదికపై తెలంగాణకు మరింత గుర్తింపు తీసుకువస్తుందని ఎంపీ అభిప్రాయపడ్డారు.

# కొమ్మాల జాతరపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు



బీజేపీ రాష్ట్ర నాయకులు డా. పగడాల కాళీప్రసాద్



**విజేత/పరకాల** : కొమ్మల గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన బీజేపీ రాష్ట్ర నాయకులు డా, పగడాల కాళీ ప్రసాద్ రావు హోలీ పండుగను పురస్కరించుకుని ఫిబ్రవరి 23వ తేదీ నుండి మార్చి 9వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలు మరియు జాతర ఏర్పాట్ల నేపథ్యంలో ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొంగర రవి, జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసురు విజయ్ చందర్ రెడ్డి తదితర నాయకులతో కలిసి ఆలయ ప్రాంగణంలో పూజలు నిర్వహించిన అనంతరం విలేకర్ల సమావేశం కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ, స్థానిక దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మరియు స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మధ్య కొనసాగుతున్న వర్గ పోరు కారణంగా ఆలయ అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు రాజకీయ విభేదాలు పక్కనపెట్టి ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం మరియు దానికి నిదర్శనం పక్క నియోజకవర్గమైన భూపాల్ పల్లి లో ఉన్న కోటాంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి మరియు ఆ ఎమ్మెల్యేని చూసైనా నేర్చుకోవాల్సిఉందని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం జాతర సమయంలో భక్తులు సమర్పించే హుండీ ఆదాయం మరియు ఇతర వనరుల ద్వారా వచ్చే నిధులను పారదర్శకంగా వినియోగించాల్సిన అవసరం ఉందని, కానీ ప్రస్తుతం ఆ నిధుల వినియోగంపై స్పష్టత లేకపోవడంఆందోళనకరమని పేర్కొన్నారు ఆలయ అభివృద్ధి పనులు, గోపుర మరమ్మత్తులు, ప్రాంగణ శుభ్రత, విద్యుత్ మరియు తాగునీటి సదుపాయాలు వంటి అంశాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని అన్నారు. జాతర సమయంలో వేలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ, పార్కింగ్ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు సమృద్ధిగా ఉండాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ ద్వారా తక్షణం ప్రత్యేక నిధులు విడుదల చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గతంలోఅధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం మరియు ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి విషయంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించాయని విమర్శించారు. హిందూ దేవాలయాలు భక్తుల విశ్వాసానికి ప్రతీకలని, వాటి పరిరక్షణ మరియు అభివృద్ధి ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు, మండల ప్రధాన కార్యదర్శులు చల్ల రాజు, కందికొండ ప్రదీప్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు గట్టికోపుల రాంబాబు, మండల కార్యదర్శి అల్లం కేదారి, ములుగురి శ్రీనివాస్, సీనియర్ నాయకులు దేవుల నాయక్, మల్రి కుమార్, జల్లెల శివ, తాళ్లపెల్లి కుమార్, కోట అనీల్, కాందరి మురళి, కొంగర రాయరాకుల శ్రవణ్, ఐలోని నరేందర్, శరత్, కందుల రవి వర్మ తదితర నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరగాలని, ఆలయాన్ని ప్రాంతీయ ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి పరచాలని డా. కాళీ ప్రసాద్ రావు ప్రభుత్వాన్ని కోరారు.

# వీరారెడ్డి తండాలో భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి ఆలయ శంకుస్థాపన

**విజేత,రఘునాథపల్లి** : మండల పరిధిలోని అశ్వారావుపల్లి అనుబంధ గ్రామం వీరారెడ్డి తండాలో నూతనంగా ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

**ముఖ్య అతిథుల రాక:**

ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా విచ్చేసి భూమి పూజ నిర్వహించారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.

**కార్యక్రమ విశేషాలు:**

వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ నిర్మాణ స్థలంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వామివారి చిత్రపటానికి పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన పెరగాలని, ఆలయాల నిర్మాణం వల్ల ఊరికి శుభం కలుగుతుందని



ఆకాంక్షించారు. తండా వాసులందరూ కలిసికట్టుగా ఆలయాన్ని పూర్తి చేసుకోవాలని కోరారు. పాల్గొన్నవారు: ఉపసర్పంచ్ భూక్యా జవహర్లాల్ నాయక్ నామాల బిక్షపతి గౌడ్ నూనెముంతలా సంతోష్ కుమార్ గౌడ్ నీలం ఆగయా తండా పెద్ద భూక్యా పంతులు కూను సోత్ వెంకన్నా నునావత్ రతన్ నునావత్ మోహన్ బానోత్ శీను



జాటోతదేవేందర్ బుక్య గద్దర్ గుగులోత్ శంకర్ భూక్య సుధాకర్ భూక్య యాకు బానోత్ భాస్కర్ నరేదర్ భూక్యా గోపి భూక్యా ఊసేన్ గుగ్గులోత్ రాజు గుగ్గులోత్ సురేష్ గుగ్గులోత్ అరుణ్ తండా యువకులు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భూతాయి గ్రామంలో అక్రమ టేకు కలప స్వాధీనం, నిందితుడికి 14 రోజుల రిమాండ్



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి** : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని ఇచ్చోడా అటవీ రేంజ్ పరిధిలోని భూతాయి గ్రామంలో అక్రమ టేకు చెట్ల నరికివేతపై అటవీ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ ఆదేశాల మేరకు అటవీ ప్రాంతంలో చెట్లు నరికి ఇంటి వద్ద నిల్వ ఉంచిన 0.182 సిఎమ్టీ టేకు కలపను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన కలప విలువ సుమారు రూ.15,148గా అధికారులు తెలిపారు. ఈ ఘటనలో భూతాయి గ్రామానికి చెందిన దర్శన్ వాడ్ రాజేందర్‌పై కేసు నమోదు చేసి బోథ్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా, కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. అక్రమంగా చెట్లు నరకడం లేదా అనుమతి లేకుండా కలప నిల్వ ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు.

## ఢిల్లీ లో రెండోవ రోజు యువజన కాంగ్రెస్ శాంతియుత నిరసన కార్యక్రమంలో జిల్లా యూత్ వేజండ్ల సాయి



**విజేత ఖమ్మం :-** ఉదయ్ భాను ఛిబ్ ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా అక్రమంగా అరెస్ట్ చేసిందని ఆరోపిస్తూ, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ ఢిల్లీలోని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యాలయం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ తో పాటు తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జెర్రిపోతుల అంజనీ, ఖమ్మం యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ మరియు నాయకులు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వేజండ్ల సాయి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రతిపక్ష స్వరాలను అణచివేయడం సరైన విధానం కాదని పేర్కొన్నారు, అక్రమ అరెస్టులను వెంటనే విరమించుకొని ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం శాంతియుతంగా కొనసాగగా, పెద్ద సంఖ్యలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు



**విజేత గజ్వేల్** : మార్కుక్ మండల కేంద్రంలోని రాళ్ళబండి లక్ష్మి, కిశే లు శ్రీనివాస్ చారీ తృతీయ,పుత్రిక శ్రావణి,వివాహం గజ్వేల్ లోని పి న్ ర్ గార్డెన్ లో జరిగింది.ఈ వివాహ శుభకార్యంలో మార్కుక్ గ్రామ సర్పంచ్ రాణి మల్లేశం రజక సంఘం సీనియర్ నాయకులు పాపోళ్ల రాజు, కర్రోళ్ల కర్ణాకర్, బిసి సంఘం నాయకులు, బబ్బురి శ్రీనివాస్ గౌడ్,దశరథ, ఆంజనేయులు చారీ,సాయి చారీ,విశ్వనాథ్ చారీ,వినోద్ చారీ,సత్యం, బ్రాహ్మచారీ,మహేష్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## తపస్ కృషితో మెదక్ జిల్లాలో పదవ తరగతి మూల్యాంకన కేంద్రం ఏర్పాటు



**విజేత, మాసాయిపేట** : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అలుపెరుగని పోరాటంతో, యం ఎల్ సి మల్క కొమురయ్య, యం పి రఘు నందన్ రావు కృషి తో. మెదక్ జిల్లాలో పదవ తరగతి మూల్యాంకన కేంద్రం మెదక్ లో ఏర్పాటు చేయడం జరిగింది.గత కొన్ని సంవత్సరాలుగా, జిల్లాలు మారిన మూల్యాంకన కేంద్రం సంగారెడ్డి జిల్లాలో ఉన్నందున ఉపాధ్యాయులు ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారు.ఎన్నో ప్రయత్నాల అనంతరం మూల్యకన కేంద్రం ఏర్పాటు జరిగింది. తపస్ జిల్లా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు రంగారెడ్డి హర్షం ప్రకటించారు. జిల్లా కార్య వర్గం ఎల్లం, జాల సిద్ధు, జిల్లా మహిళా కన్వీనర్ స్వప్న శ్రీ,మండల కార్యవర్గం భద్రయ్య, ఝాన్సీ, ధర్మపురి, నాగరాజు శర్మ అభినందనలు తెలిపారు.

## అమీన్‌పూర్‌లో వీధి దీపాల సమస్యపై అధికారులకు వినతిపత్రం





AMEENPUR PEOPLE'S ASSOCIATION

**అమీన్‌పూర్: ఫిబ్రవరి 25 అక్షర విజేత** : పరిధిలోని పలు కాలనీలలో పనిచేయని మరియు తగినంత వెలుతురు అందించని వీధి దీపాల సమస్యలను అమీన్పూర్ పీపుల్ అసోసియేషన్ వారు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజల భద్రతకు ముప్పు కలిగించే ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ కోరింది. ఈ మేరకు జిహెచ్ఎంసి అమీన్‌పూర్ సర్కిల్ ఉప కమిషనర్ గారికి అధికారికంగా వినతిపత్రం సమర్పించారు. సమస్యను మూడు వారాల్లో పరిష్కరిస్తామని ఉప కమిషనర్ హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. రాత్రివేళల్లో సరైన వీధి వెలుతురు లేకపోవడం వల్ల మహిళలు, పిల్లలు మరియు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీల్లో భద్రతా పరిరక్షణ కోసం సమగ్రంగా వీధి దీపాల మరమ్మతులు చేపట్టాలని కోరారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నిరంతరం అనుసరిస్తామని అమీన్పూర్ పీపుల్ అసోసియేషన్ స్పష్టం చేసింది. అమీన్‌పూర్ అభివృద్ధి మరియు ప్రజల భద్రత కోసం తమ కట్టుబాటు కొనసాగుతుందని వెల్లడించింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అకుల తిరుమల్ రెడ్డి మరియు ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్



**విజేత, బాల్కొండ** : కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ఎనుగందుల లత ప్రసాద్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ ఆ దంపతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని బహూకరించారు, ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని వారి కళ్లలో ఆనందం కనిపిస్తుందని అన్నారు.బాల్కొండ నియోజకవర్గంలో ఇప్పటికీ 3500 ఇండ్లను నిర్మిస్తున్నామని ఇంకా అర్హత కలిగిన పేద వారికి ఎన్నైనా ఇండ్లు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంకేట రవి, ఏఎంసి వైస్ చైర్మన్ బుచ్చన్న, టౌన్ ప్రెసిడెంట్ సల్లూరి గణేశ్, బుచ్చి మల్లయ్య, రాజేంద్ర ప్రసాద్, జగదీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల సంఘ అధ్యక్షులు బత్తుల సోమయ్య ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**విజేత ఖమ్మం :-** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 30 వ వార్డు ఆటోనగర్ కి చెందిన తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారులు మరియు ఉద్యమకారుల సంఘ అధ్యక్షులు బత్తుల సోమయ్య అయన సతీమణి ఇద్దరు ఇటీవల కూసుమంచి దగ్గర జరిగిన కారు ప్రమాదం లో గాయపడి హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని వారి స్వగృహం కి రాగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మరియు మున్సిపల్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు కొట్టం శిరీష రంజిత్ రెడ్డి సోమయ్య వారి ఇంటికి వెళ్లి వారిని వారి సతీమణి ని పరామర్శించి ప్రమాదానికి గల కారణం తెలుసుకొని, వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికీ మనోధైర్యం గా ఉంటే ఇంకా త్వరిత గతినా కోలుకుంటారు అని మనోధైర్యం చెప్పి వారు ఇరువురు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ సందర్భంగా వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గణపారపు వీరయ్య, కొట్టం రంజిత్ రెడ్డి, అప్పలనేని తారక రామారావు, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు.,



**విజేత,దేవరకద్ర** : మున్సిపాలిటీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి రోజు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఊర్మిళాదేవి తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలోని 417 మంది విద్యార్థులకు గాను ఎనిమిది మంది విద్యార్థులు గైరాజర్ కాగా మొత్తం 409 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయం కంటే ముందు అర్ధగంట వచ్చి తమ హాల్ టికెట్ నెంబర్లు రూమ్ నెంబర్లను. గుర్తుంచుకొని పరీక్షలో రాశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటన జరగకుండా ఎస్ఐ నాగన్న పోలీసులను ఏర్పాటు చేశారు.

## ఆడపడుచు కానుకను అందించిన సర్పంచ్



**విజేత,రాయికోడ్** : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామ సర్పంచ్ తులసి హన్మంతు గ్రామంలోని ఆడపడుచుల వివాహంకు ఆడపడుచు కానుకగా 10,000/-రూపాయలు ఇస్తానన్న హామీని నిలబెట్టుకుంటున్నారు,ఇందులో భాగంగా బుధవారం చాకలి మణెమ్మ విఠల్ దంపతుల కుమార్తె మేఘమాల వివాహం జరిగింది,వివాహ మహోత్సవానికి సర్పంచ్ తులసి హన్మంతు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి 10,000/-రూపాయల చెక్కును ఆడపడుచు కానుకగా పెళ్లి కుమార్తె మేఘమాలకు అందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**విజేత,రాయికోడ్** : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నాగ్వార్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ లక్ష్మణ్ సోదరుడు ప్రవీణ్ మేఘన ల వివాహం బుధవారం ఘనంగా జరిగింది,ఈ వివాహమహోత్సవంలో అందోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయికుమార్,మునిపల్లి ప్రధాన కార్యదర్శి శశి కుమార్,రాయికోడ్ బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్,మాజీవరం వైస్ చైర్మన్ తుకారం మాజీ ఎంపిటిసి నిరంజన్,సర్పంచ్ లు నరేష్,మారుతి, మండల నాయకులు రాములు,పండరి,చింటూ తదితరులు పాల్గొన్నారు.

## గణిత ప్రతిభా పరీక్ష ఏదుల



**విజేత :ఏదుల** :ఏదుల మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు 3-5 తరగతుల విద్యార్థులకు గణితంలో టేబుల్స్ గేమ్ కాంపిటీషన్ మండల విద్యాధికారి శ్రీ ప్రభాకర్ గారి అధ్యక్షతన పెద్దలు శ్రీ పందెం సుఖేందర్ రెడ్డి సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి గణితంపై పట్టు సాధించాలని గణితం జీవితానికి మొదటి మెట్టని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరపడానికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని పేర్కొన్నారు. మొదటి బహుమతి 4000 పి. మేఘన చీర్కపల్లి, రెండవ బహుమతి 3000గీతాంజలి అనంతపురం మూడవ బహుమతి 2000? ధనుష్ మాచుపల్లి నాలుగో బహుమతి 1000అన్విత ఏదుల ప్రోత్సాహక బహుమతి 500 భరత్ చీర్కపల్లి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ బహుమతిలో డబ్బు మాత్రమే కాదు పిల్లల యొక్క జీవితానికి ప్రోత్సాహం అని ఆయన పేర్కొన్నారు. ఇలా టేబుల్ గేమ్ కాంపిటీషన్ నిర్వహించి దానికి దాతగా వ్యవహరించడం నా అదృష్టంగా భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

46 మంది లబ్దిదారులకు 17లక్షల 49వేల రూపాయల చెక్కుల అందజేత.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని అందరూ దానిని సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం మంచాల మండలానికి చెందిన 46 మంది లబ్దిదారులకు 17,49,000 రూపాయల విలువైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత పేదలందరికి సంక్షేమ ఫలితాలు అందుతున్నాయని అన్నారు. ప్రజా సంక్షేమంలో అభివృద్ధి పనులలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముందువరుసలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, బైరిక రమాకాంత్ రెడ్డి, గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, నూకం బాలరాజు, బుడిగల పరమేష్, దాసరమోని అశోక్, రావుల నాగరాజు, కంబాలపల్లి బుగ్గరాములు, మారగోని జగన్ గౌడ్, కాట్రోత్ మధు, నవీన్, హరియా పున్నం, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

కురుమ సంఘం అధ్యక్షుడిగా జోరల శ్రీశైలం కురుమ



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ బీరప్ప మంఖాలమ్మ గుడి మహేశ్వరం మండల కురుమ సంఘం అధ్యక్షులు పోల్కం బాలయ్య కురుమ, ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో మహేశ్వరం పెద్ద కురుమ ఆశనగారి మల్లేష్ కురుమ సెల్వోజీ పోల్కం రవి కురుమ మహేశ్వరం గ్రామ ఉపసర్పంచ్ జోరల రమేష్ కురుమ, కుల పెద్దల సమక్షంలో మహేశ్వరం నూతన గ్రామ అధ్యక్షుడిని మొత్తం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా జోరల శ్రీశైలం కురుమ ఉప అధ్యక్షులుగా ముచ్చంతల మహేందర్ కురుమ కాట్నం రాఘవేందర్ కురుమ , ప్రధాన కార్యదర్శిగా మిద్దింటి బాలరాజ్ కురుమ , కోశాధికారిగా పోల్కం మహేందర్ కురుమ మరియు ఒగ్గు శ్రీకాంత్,ను ఎన్నుకోబడ్డారు. ఈ కమిటీకి ముఖ్య సలహాదారులుగా పోల్కం బాలయ్య కురుమ , పోల్కం కిష్టయ్య కురుమ మిద్దింటి యాదగిరి కురుమ గారు కాట్నం పర్వతాలు కురుమ, ఒగ్గు శ్రీశైలం కురుమ తదితరులు నియమించబడ్డారు . ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ కుల బాంధవులందరూ పాల్గొన్నారు,

# జన నాయకునికి.. ఘన నివాళులు..

క్రీశే రమేష్ సేట్ కు నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు, నాయకులు



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు రమేష్ సెట్ ఏడవ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమేష్ సెట్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. మృదు స్వభావులు, పేదలు ఆపదలో ఉంటే ఆదుకునే నాయకులు, కష్టం వచ్చిందంటే కాపాడే నాయకులు, జనం మెచ్చే నాయకులు, అనునిత్యం జనంలో ఉండే నాయకులు మనలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన ఎక్కడున్నా తన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద నూతన మున్సిపల్ చైర్మన్ సీమ షెట్కార్, తనయులు సోహెల్ సెట్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మామడ లో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలేటి.... పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన!



**విజేత,మామడ:** మండల కేంద్రంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ బుధవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మామడ గ్రామంలో ఇరవై లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. పది లక్షలతో ఎస్ హెచ్ జి (వివో)భవన నిర్మాణానికి పది లక్షల రూపాయల వర్క్ షెడ్ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలో అకాల వర్షాల కారణంగా ఎంత మేరకు పంట నష్టం వాటిల్లిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో నివేదిక రూపొందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రకళ సురేందర్, ఉప సర్పంచ్ ప్రవీణ్, సీనియర్ నాయకులు బాపు రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొంద్ర రాజారెడ్డి, మండల అధ్యక్షులు రంజిత్, తో పాటు మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతర మల్టీ రెస్టారంట్ ను ప్రారంభించిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని, ఎన్ డి తండా సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్, జాతర మల్టీ చుసినె రెస్టారంట్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి , హాజరై రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ, రెస్టారెంట్ కు వచ్చిన కస్టమర్స్ కు మంచి నాణ్యమైన భోజనం అందించాలని, అలాగే పరిశుభ్రత పాటించాలని, వచ్చిన కస్టమర్స్ తో మంచి క్రమశిక్షణ పాటించాలని తెలియజేశారు, ముందు ముందు రెస్టారెంట్ యజమాని ఇంకా ఉన్న ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు , ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్స్, పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ వార్డ్ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీర్ లీలా మోహన్ జీవితం ఆదర్శం









ప్రజల పక్షాన పనిచేసే వాళ్ళు ఎప్పటికి చిరస్మరనీయులే

వర్ధంతి సభలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

అనాధాల కు అన్నదానం చేసి ఔదార్యం చాటుకున్న స్నేహితులు

**విజేత ఖమ్మం :** ప్రజల పక్షాన నిలబడి పని చేసే వాళ్ళు భౌతికంగా లేకపోయినా సమాజంలో చీరస్మరనీయులుగా నిలిచి పోతారని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటురంగారావుకొనియాడారు. ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో బుధవారం జరిగిన పంచాయతీ రాజ్ ఇంజనీర్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు మురారీ లీలా మోహన్ వర్ధంతి సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. లీలా మోహన్ మిత్ర బృందం సభ్యులైనా సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలో పోటు రంగారావు మాట్లాడుతూ,లీలా మోహన్ ఇంజనీర్ గా ప్రజలకు సేవలు అందిస్తూనే మరోవైపు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేయుటనిచ్చేవారని కొనియాడారు. ఎంత కాలం జీవించమన్నది కాదని, ఎలా జీవించమన్నదే ముఖ్యమని అన్నారు.చిన్న వయసులోనే లీలా మోహన్ మనకు దూరం ఐనప్పటికీ, సేవలు కొనసాగించడం ద్వారా.ఆశయాలు నెరసెర్చిన వాళ్ళ మవుతామవని హితవు పలికారు.రెండు దశాబ్దాల క్రితం స్వర్గీయులు ఐనప్పటికీ,లీలా మోహన్ మిత్ర బృందం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో పేద వర్గాల అభ్యున్నతి కోసం పని చేయడం ద్వారానే మన జీవిత లక్ష్యం నెరవేరుతోందని,అలాంటి కోవకు చెందిన లీలా మోహన్ చీరస్మరనీయుడని పేర్కొన్నారు ఇంజనీర్ల తో పాటు మేదో సంపత్తి కలిగిన ప్రతి ఒక్కరూ, సమాజ పురో అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ప్రముఖ శ్రీకవిత విద్యాసంస్థల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ మాట్లాడుతూ, ఈనాటి యువత విష సంస్కృతి ని విడనాడి, తమ భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని సూచించారు. అలాగే లీలా మోహన్ వలె, వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తూనే.తన చుట్టూ ఉన్న సమాజానికి ఉపయోగపడుతూ,మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముందుగా లీలా మోహన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి అనాధలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్ ఇంజనీర్ తెనాలి సుబ్బారావు, కార్పొరేటర్ నాగుల్ మీరా,అన్నం ఫౌండేషన్ అన్నం శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు బొల్లం శ్రీనివాస్ (సాక్షి), కనకం సైదులు (10టివి), వెన్నబోయిన సాంబశివరావు(టి న్యూస్), జి.ప్రశాంత్ రెడ్డి(వెలుగు), శెట్టి రజినీకాంత్(ప్రైమ్ నైన్ టివి), బి.ఉదయ్(ఆర్టివి),వనంనాగయ్య (కెరటం),మందటి వెంకట రమణ(నమస్తే తెలంగాణ) మందుల ఉపేందర్(మెగా టివి) ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగుద్దేటి రమేష్ బాబు(వార్త),కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, బండారి శేఖర్,పెరబోయిన తిరుపతి రావు,జర్నలిస్టులుతదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం లో జాతర మల్టీ రెస్టారెంట్ ను ప్రారంభించిన

ఎన్.డి తండా గ్రామ సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్






**విజేత మహేశ్వరం :** ఆహా ఏమి రుచి ఎక్కడ ఇది మహేశ్వరం జాతర రెస్టారెంట్ లో భోజనం ప్రియులకు రుచికరమైన అన్ని రకాల వంటకాలతో భోజన ప్రియులను సంతోషపెట్టే విధంగా జాతర రెస్టారెంట్లో దొరుకుతుందని ఎన్.డి తండా గ్రామ సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్ తెలిపారు . రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో జాతర రెస్టారెంట్ ను ఎన్.డి తండా గ్రామ సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్, ఘనంగా ప్రారంభించారు,ఈ సందర్భంగా గోపాల్ నాయక్, మాట్లాడుతూ, అన్ని రకాలుగా రుచుకోరమైన వంటకాలు, మా రెస్టారెంట్ లో అన్ని రకాల బిర్యానీ మిల్స్ రుచికరమైన వంటకాలు అందుబాటులో ఉంటాయని, మిల్స్ ఆర్డర్ పై సప్లై చేయబడును, మా రెస్టారెంట్ లో రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటుందని గోపాల్ నాయక్, తెలిపారు. భోజన ప్రియులకు మా వద్దకు వచ్చే కస్టమర్లకు ఇంటి భోజనం ఉండేవిధంగా అన్ని రకాల వంటకాలతో కస్టమర్లు మన ఇంటి భోజనం విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని నాణ్యమైన భోజనాలు రుచికరమైన వంటకాలతో కస్టమర్లను ఆకట్టుకునే విధంగా ఎప్పుడు ఒకే విధంగా ఉంటుందని కస్టమర్లను సంతృప్తి పరిచే విధంగా ఉంటుందని గోపాల్ నాయక్ తెలిపారు . మహేశ్వరం గ్రామ ప్రజలు మహేశ్వరం కొచ్చేవారు ఎవరైనా సరే మా జాతర రెస్టారెంట్ కు వచ్చి భోజనం చేసి వెళ్లవలసిందిగా ఆయన కోరారు.

# జాతీయ స్థాయి స్కాలర్షిప్ కి ఎంపికైన విద్యార్థు

ప్రభుత్వ పాఠశాల ముగ్గురు విద్యార్థులు



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి, ఒకే ప్రభుత్వ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయి ఉపకార వేతనానికి అర్హత సాధించారు.ఎనిమిదో తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారి ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఢిల్లీ ఆధ్వర్యంలో ఈ జాతీయ స్థాయి పోటీ పరీక్ష నిర్వహించబడింది. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థికి రూ.48,000 నగదు ఉపకార వేతనంతో పాటు మెరిట్ సర్టిఫికెట్ అందజేయనున్నారు. తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాల నుండి రాజమోని కుమార్, లాచులూరి రోహిత్, మంచాల బిందు ప్రియ, ఈ ప్రతిష్ఠాత్మక విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌలి, ఇతర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ పాఠశాల నుండి అనేక మంది విద్యార్థులు మండల స్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ మరియు సైన్స్ టాలెంట్ టెస్టుల్లోనూ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశ పరీక్షల్లోనూ మంచి ఫలితాలు సాధిస్తూ ఉచిత కళాశాల అవకాశాలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ ఫలితాలు ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలకు స్పష్టమైన నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి అవకాశాలు అందేలా నిరంతరం ప్రోత్సహిస్తూ, ప్రతి సంవత్సరం పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థులని గురుకుల, ఎంజేపీటీ, సోషల్ వెల్ఫేర్, డి ఆర్ డి ఏ లాంటి పోటీ పరీక్షలలో ప్రోత్సాహిస్తూ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం సహకారం అందిస్తున్నటువంటి పాఠశాల పూర్వ విద్యార్థి కటికల యాదగిరి,కి అభినందనలు తెలిపారు.అలాగే గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ , ఇతర గ్రామ పెద్దలు విద్యార్థులను ఘనంగా అభినందిస్తూ, వారు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వారి ఉన్నత విద్యకు అవసరమైన సహాయాన్ని గ్రామం తరఫున అందిస్తామని హామీ ఇచ్చారు.

# దేవాలయంలోకొలువుదీరిన దేవతామూర్తులు

భక్తులతో జనసముద్రంగా మారిన దేవాలయ ప్రాంగణం





**విజేత ఖమ్మం :-** ఖమ్మం ఎదులాపురం నూతన మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి 13వ వార్డు ప్రాంతంలో నిర్మించిన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ మహోత్సవం కార్యక్రమం జరిగినది.వేలాదిగా తరలివచ్చిన భక్త ల మధ్య. వేద పండితుల మంత్రోచరణలతో దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట. ఘనంగా నిర్వహించబడింది. ప్రధాన ఆలయంలోశ్రీ శ్రీశ్రీగోవిందమాంబ సమేత. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి. కొలువుదీరగా ఉప ఆ పాలయాలల్లోశ్రీ గణపతి,శ్రీ షిరిడి సాయిబాబా,శివాలయ ప్రాంగణంలో శివలింగం నందీశ్వరుని ప్రతిష్ట చేశారు. దేవతామూర్తులు భక్తులు కోరిన కోరికలు తీర్చి. భక్తుల నిత్య సేవలు అందుకునే విధంగా ఆలయాన్ని దినదిన అభివృద్ధి చిందే విధంగా భక్తులను కాపాడుకుంటూ నిత్య పూజలు అందుకోవాలని దేవాలయ కమిటీ వారు.ఆధ్యాత్మిక వాతావరణంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య దేవతా విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఉదయం పుణ్యాహవచనం, గణపతి హోమం, కలశస్థాపన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం ప్రధాన విగ్రహ ప్రతిష్ట.లను సంప్రదాయబద్ధంగా పూర్తి చేశారు. ధ్వజస్తంభ ప్రతిష్ట విశేష.శ్రద్ధతోనిర్వహించారు.ఈ మహోత్సవానికి పరిసర ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. దేవాలయ కమిటీ సభ్యులు సమిష్టి కృషితో. ఈ కార్యక్రమాన్ని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి తరలివచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలను అందించి భక్తుల మన్ననలను పొందారు ఈ కార్యక్రమానికి, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొని.మహోత్సవం కార్యక్రమా విజయవంతంగా నిర్వహించగా, భక్తులు భారీగా పాల్గొని భోజన ప్రసాదాన్ని స్వీకరించారు. కమిటీ సభ్యులు ముఖ్యంగా అతిథిగా హాజరైన. మద్దులపల్లి మార్కెట్ చైర్మన్. కమిటీ వారికి అండగా నిలిచి మూడు రోజులుగా కార్యక్రమంలో పాల్గొని తన వంతు సహాయ సహకారాలు అందించి కమిటీ వారికి అండగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో. వార్డు కౌన్సిలర్లు. బైరు కోటేశ్వరరావు కందుకూరి శేషమ్మ వెంకటనారాయణ. గ్రామ పెద్దలు. సిహెచ్ వెంకట్ నారాయణ తదితరులు కమిటీ సభ్యులు. బైరు హరినాథ్ బాబు . బండారి ఉదయ్ కుమార్. దగ్గుల అంజిరెడ్డి. బండారి వెంకటరామయ్య. ఉరిమెళ్ళ వెంకటేశ్వర్లు. బండ్ల లింగా చారి. తమ్మి పిచ్చయ్య చారి. రాయల శ్రీనివాసరావు. కల్లూరి ఉపేంద్ర చారి. బండ్ల వెంకటాచారి. పేర బోయిన శ్రీనివాసరావు. ఉరిమెళ్ళ లక్ష్మణ చారి. గ్రామ పెద్దలు భక్తులు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందా

రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం

ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ప్రభుత్వం ఇవ్వాలి

ఎలాంటి నిబంధనలు లేకుండా పని చేసే ప్రతి జర్నలిస్ట్ అక్రిడేషన్ కార్డు ఇవ్వాలి

జర్నలిస్టులను అవమానించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు

అక్రిడేషన్ ఇచ్చేవరకు ప్రభుత్వంపై జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఉద్యమించాలి

మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ అధ్యక్షుడు తడక నర్సింహా



**విజేత మహేశ్వరం :** జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందా అని మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ అధ్యక్షుడు తడక నర్సింహా అన్నారు. సందర్భంగా తడక నర్సింహా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ జర్నలిస్ట్ సమాజాన్ని అవమానించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ జర్నలిస్ట్ సమాజాన్ని అవమానించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రిడిషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ కలిగిన కొన్ని పత్రికలకు, ఛానళ్లకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు కలిగిన అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్కులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన అనేక పత్రికలకు ఇంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ విషయంలో వివక్ష చూపుతూ చిన్న, మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థంగా మారుతుందని, దీనివల్ల ఎంతోమంది జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ఆర్ఎన్ఐ, పీఆర్ఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న పత్రికలకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందుకు జర్నలిస్టులకు అన్ని హక్కులు సాధించుకునే విధంగా మా ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తామని అన్ని రకాలుగా జర్నలిస్టులకు న్యాయం చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు జర్నలిస్టు తీవ్ర అన్యాయం చేస్తున్నారని సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి

# అంబేద్కర్ విగ్రహం ధ్వంసం పై ఉడికిన ప్రజా సంఘాలు

నిందితులను అరెస్టు చేయకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం

మోమిన్ పేట్ లో భారీ ర్యాలీ, మానవహారం

అంబేద్కర్ ప్రజా సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, బేగరి నర్సంలు





**విజేత మహేశ్వరం :** అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. మోమిన్ పేట్ మండలం, అమ్రాది కలాన్ గ్రామంలో గత శనివారం అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహంపై కొందరు దుండగులు దాడి చేసి ధ్వంసం చేసిన ఘటన విధితమే. మూడు రోజులు గడుస్తున్నా ఇంకా నిందితులను గుర్తించడంలో పోలీసులు వహిస్తున్న నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర నాయకులు నడిమిదొడ్డి శ్రీనివాస్, బుద్ధ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు బేగరి నర్సింలు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం అంటే రాజ్యాంగం పైన దాడి చేయడమే అవుతుందన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలపై గౌరవం లేని వ్యక్తులే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడతారని తెలిపారు. ప్రపంచవ్యాప్తమైన అంబేద్కర్ భావజాలాన్ని ఇలాంటి చిల్లర చేష్టల ద్వారా నిలువరించలేరని స్పష్టం చేశారు. ఈ దేశంలో నూటికి 85 శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, అగ్రకుల మహిళలకు అంబేద్కర్ నిలువెత్తు జీవితం అన్నారు. ఈ వర్గాల సమగ్ర అభివృద్ధికి బాటలు వేసిన అంబేద్కర్ విగ్రహాన్ని చూసి మనువాదులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా అంబేద్కర్ ఆలోచనను ఆపడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. రానున్న కాలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఏకమై వారి జీవితాలను నిలబెడుతున్న రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం సమిష్టి ఉద్యమాలు చేస్తారని తెలిపారు. సమ సమాజం వల్లనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్న అంబేద్కర్ భావజాలాన్ని సహించలేని ఉన్మాద శక్తులు ఈ సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. కానీ భారతదేశ బహుజనుల ముందు ఇవి ఏమాత్రం సాగవని హెచ్చరించారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. మూడు రోజులు గడుస్తున్నప్పటికీ ఈ విషయంలో నిందితులను గుర్తించకపోవడం పోలీసుల నిర్లక్ష్యమేనని అన్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి 24 గంటలలో అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దీనిని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్రాది కలాన్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎవాన్, ఆనందం, అమోస్, మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# కెనాల్ లో దూకి మహిళ ఆత్మహత్య

**విజేత: చిగురుమామిడి :** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అనారోగ్యాన్ని భరించలేక ఓ మహిళ కెనాల్ లో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ పరిధిలోని బండారుపల్లిలో బుధవారం చోటు చేసుకుంది. బండారుపల్లికి చెందిన చెందిన బండారు కవిత(48) అనే మహిళ 24న రాత్రి తన కొడుకుతో కలిసి తిన్న తరువాత నిద్రపోయారు. ఉదయం దాదాపు ఐదున్నర గంటలకు ఆమె కొడుకు ప్రవీణ్ లేచి చూడగా ఆమె ఇంట్లో కనిపించలేదని,చుట్టుపక్కల ఎంత వెతికిన ఆచూకీ తెలియలేదన్నారు. వారి ఇంటి దగ్గరలో గల కెనాల్ లో వెతకగా ఆమె మృతదేహం లభ్యమైనట్లు చెప్పారు. కవిత భర్త పదేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారని,తాను కూడా గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నదని,దీనివల్ల ఆమె తీవ్ర మనస్థాపానికి గురై ఎప్పుడు తనకు బతకాలని లేదని నేను చనిపోతానఅంటూ చెప్పేదని మృతురాలి కుమారుడు బండారి ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టంకై కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చిగురుమామిడి ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు .

## రైతులకు నూతన సాంకేతిక తో అధిక దిగుబడులు



**విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో రైతులకు ఏరువక శాస్త్రవేత్త ణతీ రంజిత మండల వ్యవసాయ అధికారి నాగం క్రిష్ణ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. రైతులు కొత్త కొత్త పద్ధతులు అవలంభించి పంటల అధిక దిగుబడులు పొందాలని శాస్త్రవేత చెప్పారు. వరిలో నేరుగా విత్తుట, శ్రీ పద్ధతి, వెదజల్లుట ద్వారా, పత్తిలో అధిక సాశ్రేద్రత విత్తుట ద్వారా, సేంద్రియ ఎరువులు పాస్పో భాక్టీరియా, అజో స్పైరుల్లం, ట్రైకోడర్మా వంటివి వాడటం వాళ్ళ అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. మండల వ్యవసాయ అధికారి నాగం క్రిష్ణ మాట్లాడుతూ వర్మీ ఎరువు తయారీ, వేప కాషాయం తయారీ, రైతులు సంగటితము పై వివరించారు. అనంతరం రైతులకు భోజన సదుపాయం కల్పించడమైనది... శిక్షణ కు హాజరైన రైతులకు ట్రైనింగ్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.ఏ ఈ ఓ లు వినీత్ అఖిల్, సుభాష్, లివపామ్ స్టాఫ్ జ్ అరుణ్, ఉద్యాన విస్తరణ అధికారి రైతులు పాల్గొన్నారు.

## గౌరారం తాండ సిద్దాపూర్ పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ సర్వే విజయవంతం



**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పరిధిలో ఎంపికైన పాఠశాలలలో భాగంగా గౌరారం తాండ సిద్దాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో భాగంగా విద్యార్థుల పఠన, లేఖన మరియు గణిత ప్రాథమిక నైపుణ్యాలను ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు సమగ్రంగా పరీక్షించారు. తరగతి వారీగా విద్యార్థుల ప్రతిభను అంచనా వేసి, వారి నేర్పు స్థాయిపై వివరమైన నివేదికను సిద్ధం చేసి జిల్లా అధికారులకు సమర్పించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఈ సర్వే ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు ఇతరులు పాల్గొని సర్వే నిర్వహణకు సహకరించారు.

## పోసానిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పోలీసుల అవగాహన కార్యక్రమం



**విజేత పిట్లం :** పోసానిపేట, ఫిబ్రవరి 25: పోసానిపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల వినియోగం, మైనర్ డ్రైవింగ్, సైబర్ నేరాలు, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు సబ్ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. సైబర్ నేరాల నివారణకు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. షీ టీమ్స్ సేవల కోసం 8712686094 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, చిన్న పొరపాట్లు కూడా జీవితాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషరావు, పీసీ సాయిలు మాటలు, పాటల రూపంలో విద్యార్థులకు చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 21 వ వార్డు కౌన్సిలర్ మందపాటి కి సత్కారం



**విజేత, సత్తుపల్లి :** ఇటీవల జరిగిన సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున 21వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన కే పీ ఆర్ స్కూల్ కరెస్పాండెంట్ మందపాటి ప్రభాకర్ రెడ్డిని బుధవారం సత్తుపల్లి పట్టణంలోని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల వారు సత్కరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లయన్స్ క్లబ్స్ అభివృద్ధి, విస్తరణకు పాటుపడుతున్న ప్రభాకర్ రెడ్డి సేవలను అభినందించారు. కార్యక్రమం లో పసుపులేటి నాగేశ్వరరావు, చీకటి శ్రీనివాసరావు, పులి శ్రీనివాసరావు, ఏదుళ్ల మురళి కృష్ణ,పాలకొల్లు శ్రీనివాసరావు, వంశీకృష్ణ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పిట్లంలో ఘనంగా మాజీ వైస్ ఎంపీపీ లచ్చిరెడ్డి కుమార్తె వివాహం



**విజేత పిట్లలి :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో మాజీ వైస్ ఎంపీపీ చిల్లర్గి లచ్చిరెడ్డి కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ వై. రజినీకాంత్ రెడ్డి, బండపల్లి గ్రామ సర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు సాయిలు, నగేష్ రెడ్డి, నరసింహులు తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బంధుమిత్రుల సమక్షంలో సాదాసీదాగా జరిగిన ఈ వివాహ వేడుకలో అతిథులు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంటర్ పరీక్షకు విద్యార్థిని అనుమితించని అధికారులు



**విజేత, సత్తుపల్లి :** బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమైనాయి. ఖమ్మం జిల్లా కల్లూరు మున్సిపాలిటీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షను రాసేందుకు చెన్నూరు గ్రామానికి చెందిన విద్యార్థి పెనుగొండ రాము పరీక్ష రాసేందుకు 20 నిమిషాలు ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి వచ్చాడు.దీంతో ఆ ఇంటర్ విద్యార్థిని అధికారులు అనుమతించలేదు. తాను ఆటో లో రావడం వల్ల ఆలస్యమైందని స్టూడెంట్ వాపోయాడు. కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ హెచ్ ఇసి మొదటి సంవత్సరం చదువుతున్నట్లు తెలిపాడు.

## నూతన ప్రభుత్వాసుపత్రి కి సింగరేణి ఆధ్వర్యంలో వైద్య పరికరాలను అందించిన ఎమ్మెల్యే మట్టా



**విజేత, సత్తుపల్లి :** నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన వైద్య పరికరాలను సింగరేణి సహాయ సహకారంతో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం ఆసుపత్రి వైద్య సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా సింగరేణి పివోలను ఎమ్మెల్యే శాలువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత, సింగరేణి పివో లు, ఆసుపత్రి సూపరింటెండెంట్ సురేష్ నాయక్, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఆసుపత్రి డవలప్మెంట్ కమిటీ ఇనపనూరి కుమారి, ఫయాజ్, డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, ఆసుపత్రి సిబ్బంది మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్మూర్,అంకాపూర్ లో వివిధ ఫంక్షన్ హాల్ పెళ్లిశుభకార్యాలలో పాల్గొన్న వినయ్ కుమార్ రెడ్డి





**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణం క్లాసిక్ గార్డెన్లో మరియు అంకాపూర్ గురుడిరెడ్డి కళ్యాణ మండపం లో జరిగిన వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులని ఆశీర్వదించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మరియు వారితో పాటు పాల్గొన్న ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్,ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్లు శాల ప్రసాద్,భూపేంద్ర మరియు సీనియర్ నాయకులు,పండిట్ పవన్, శ్రీనివాస్ రెడ్డి,అజ్జు భాయ్ కొంత మురళి ఇజ్రాయిల్ శ్రీను,దేగాశీ శ్రీనివాస్ గౌడ్,నటరాజు,సిద్దులు గుట్ట డైరెక్టర్ జిమ్మీ రవి,తారక శివ కృష్ణ,వెల్మల్ గోపి,చిట్టి రెడ్డి,లవన్ తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అనుచరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తు తెలియని శవం



**విజేత చొప్పదండి:** చొప్పదండి మండలం పెద్ద కురుమ పల్లి గ్రామ శివారు ప్రాంతంలో గల జంగముని కుంట ప్రక్కన ఎస్సారెస్పీ కెనాల్ లోబుధవారం గుర్తు తెలియని పురుషుని మృతదేహం లభ్యమైందని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. వయసు సుమారు 40-50 సంవత్సరాలు, ఎత్తు సుమారు 5 అడుగుల 6 అంగుళాలు, డెడ్ బాడీ గుర్తు తెలియని విధంగా ఉబ్బి ఉంది, తలపై తెల్ల వెంట్రుకలు, ఒంటిపై గ్రీన్ కలర్ గీతలు గల షర్ట్ ఒకటి,ఎరుపు రంగు టీ షర్ట్ మరొకటి, లైట్ క్రీం కలర్ ఆఫ్ టీ షర్ట్ ఇలా మూడు షర్టులు ధరించి ఉన్నాడు. అలాగే మూడు పాంట్స్ ధరించి వున్నాడు అందులో ఒకటి జీన్స్ షార్ట్ నెక్కర్ , నలుపు రంగు ప్యాంటు మరొకటి లోయర్ ధరించి వున్నాడు. నడుముకు వివిధ రకాల తాడులు ధరించి ఉన్నాడు. ఇతని వేషధారణ బట్టి మతిస్థిమితం లేకుండా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయంపై గ్రామ పాలనా అధికారి రమేష్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. పైన తెలిపిన డెడ్ బాడీ వివరాలు తెలిసిన వారు ఫోన్ నెంబర్స్ ఎన్. నరేష్ రెడ్డి ఎస్ఐ చొప్పదండి 8712670766, రైటర్ హెడ్ కానిస్టేబుల్ వేణు 9440501014లను సంప్రదించాలని తెలిపారు

## కబ్జా కోరల్లో దేవాంగ ఫంక్షన్ హాల్‌లి



**విజేత, ఆర్మూర్ :** కాంగ్రెస్ కలెక్షన్ సెంటర్ గా మారిన సీ--కన్వెన్షన్ సెంటర్ అడ్డూ అదుపులేని కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి అవినీతి దందా గత ప్రభుత్వం కుల సంఘాలకు నిర్మించిన ఫంక్షన్ హాళ్లను నిర్వీర్యం చేస్తున్న అధికార పార్టీ నేతలు వచ్చేది మా ప్రభుత్వమే, అవినీతి కాంగ్రెస్ నేతలకు చిప్పకూడు తినిపిస్తాం.కాంగ్రెస్ నేతల అరాచకాల ను అడ్డుకునేందుకు కలెక్టర్ జోక్యం చేసుకోవాలి.బడుగు బలహీన వర్గాలకు చెందిన దేవాంగులకు న్యాయం చేయాలి. టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాట్లాడుతూబడుగు,బలహీనులైన దేవాంగ సామాజిక వర్గం కోసం నిర్మించిన ఫంక్షన్ హాల్ అధికార పార్టీ నేతల కబ్జా కోరల్లో చిక్కుకుందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆరోపించారు. 'నమస్తే ఆర్మూర్ ' కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో పర్యటించారు.తాను ప్రారంభించిన జనతా గ్యారేజ్ లో క్రైమ్ నెంబర్ 17గా నమోదైన దేవాంగ ఫంక్షన్ హాల్ (ఎ కన్వెన్షన్ సెంటర్) ను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి పరిశీలించారు.దేవాంగ సామాజిక వర్గం నేతల పిర్యాదును పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 'సీ--కన్వెన్షన్ సెంటర్' కాంగ్రెస్ కలెక్షన్ సెంటర్ గా మారిందని మండిపడ్డారు. శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వర దేవి నిజామాబాద్ జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం కోసం తన వినతి మేరకు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డులో గల రెండు వేల గజాల భూమిలో రూ. 75లక్షలతో ఫంక్షన్ హాల్ నిర్మించినట్టు జీవన్ రెడ్డి వివరించారు. ప్రస్తుతం 8కోట్ల రూపాయల విలువైన ఈ 'సీ --కన్వెన్షన్ సెంటర్' పై నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి కన్ను పడిందని, ఎలాగైనా దీనిని కబ్జా చేయాలనే దురుదేశ్యంతో అద్దె కోసమని చెప్పి ఆ ఫంక్షన్ హాల్ బాధ్యతను తన అనుంగు శిష్యుడైన భూపేందర్ కు అప్పగించాడని అయన వివరించారు. వినయ్ రెడ్డి కనుసన్నల్లో భూపేందర్ ఈ 'సీ --కన్వెన్షన్ సెంటర్' ను కాంగ్రెస్ కలెక్షన్ సెంటర్ గా, అవినీతి హెడ్ క్వార్టర్ గా మార్చారని ఆయన అన్నారు. ఆర్మూర్ లో కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి అవినీతి దందాఅడ్డూ అదుపు లేకుండా సాగుతోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వం వివిధ కుల సంఘాలకు నిర్మించిన ఫంక్షన్ హాళ్లను అధికార పార్టీ నేతలు నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని,కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి అవినీతి భాగోతాలపై విచారణ జరిపించి చిప్పకూడు తినిపిస్తామని ఆయన హెచ్చరించారు.కాంగ్రెస్ నేతల అరాచకాల ను అడ్డుకునేందుకు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన దేవాంగులకు న్యాయం చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వికార్యకర్తలు, నాయకులు కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, యువజన కమిటీ నాయకులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అభివృద్ధే లక్ష్యం..

52, 6వ డివిజన్‌లలో రూ.2.30 కోట్ల పనులకు శ్రీకారం..

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** ఎన్నికల వరకే రాజకీయాలు, అభివృద్ధి విషయంలో మాత్రం పార్టీలకు అతీతంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని 52వ డివిజన్ మరియు 6వ డివిజన్‌లలో సుమారు రూ. 2.30 కోట్ల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, వర్షపు నీటి పారుదల సదుపాయాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న డ్రైనేజీ పరిస్థితులను స్వయంగా గమనించారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే నైం నగర్ ప్రధాన నాలాకు అనుసంధానంగా ఉన్న కాలనీల నాలాలను పరిశీలించిన ఎమ్మెల్యే, డ్రైనేజీ నిల్వలు తరచుగా ఏర్పడకుండా సమయానుకూలంగా శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో నీటి నిల్వల సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరిస్తున్నాం. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు వంటి ప్రాథమిక అవసరాలు మెరుగుపడితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి అని అన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చాడ స్వాతి, చెన్నం మధు,మాజీ డిప్యూటీ మేయర్ అశోక్ రావు,డివిజన్ అధ్యక్షులు తడుక సుమన్, శివాజీ నాయకులు బొమ్మతి విక్రమ్,సుగుణకర్ రెడ్డి,బాలు, దేవేందర్ రెడ్డి, లక్ష్మణ్, అశ్విన్ అధికారులు ఈ ఈ రవి కుమార్, డి ఈ సారంగం, ఏ ఈ హరి కుమార్ కాలనీ వాసులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తుంది



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోతెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంతో పాటు, చిన్న లక్ష్మాపురం, బిలియా నాయక్ తండ ,బద్దూ తండ మల్కాపురం, వెంకటాపురం, వీరారెడ్డిపల్లి, తిరుమలపురం, వాసాలమర్రి, కొండాపురం ,గోపాలపురం, నాగాయపల్లి గ్రామాల్లో టిఆర్పి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు రాజ్యాధికార పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం ,బీసీల సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాష్ట్రంలో నిజమైన ప్రజాపాలన కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూదగాని హరిశంకర్ గౌడ్ ,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నరసయ్య గౌడ్ ,ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మిరి శెట్టి నరసింహులు ,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్ నాయకులు పాంగల కిష్టయ్య, మోత్కుపల్లి రఘు, శ్రీనివాస్, తలారి రాజేష్ ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## లోన్ కట్టేసినా కూడా మీ సిబిల్ స్కోర్ పెరగలేదా..? అయితే ఇలా చేయండి




రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత క్రెడిట్ స్కోర్ పెరగకపోవడం సాధారణ సమస్య. బ్యాంకులు క్రెడిట్ బ్యూరోకు సమాచారం అందించడానికి సమయం పడుతుంది. స్కోర్ పెరగకపోతే, బ్యాంక్, క్రెడిట్ బ్యూరోను సంప్రదించి, లోన్ క్లోజర్ డాక్యుమెంట్స్ సమర్పించండి. మరిన్ని టిప్స్ ఇప్పుడు తెలుసుకోండి. మీరు తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించినప్పుడు ఆర్థిక భారం తగ్గుతుంది. దాంతో పాటు అనేక ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయి. వాటిలో ఒకటి క్రెడిట్ స్కోరు పెరుగుదల. మీరు రుణాన్ని పూర్తిగా తిరిగి చెల్లిస్తే, క్రెడిట్ స్కోరు సహజంగా పెరుగుతుంది. రుణాల విషయంలో మీరు క్రమశిక్షణతో ఉన్నారని బ్యాంకులకు తెలుస్తుంది. కొన్నిసార్లు రుణం తిరిగి చెల్లించిన తర్వాత కూడా క్రెడిట్ స్కోరు పెరగదు. మరి అలాంటి పరిస్థితి మీకు వస్తే.. లోన్ కట్టేసినా.. మీ క్రెడిట్ స్కోర్ పెరగపోతే ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.. మీరు మీ రుణాన్ని తిరిగి చెల్లించిన తర్వాత బ్యాంకులు ఈ సమాచారాన్ని క్రెడిట్ బ్యూరోలకు నివేదిస్తాయి. ఇది జరగడానికి 30-60 రోజులు పట్టవచ్చు. కాబట్టి మీరు రుణాన్ని తిరిగి చెల్లించిన తర్వాత మీ క్రెడిట్ నివేదికను తీసివేస్తే మీ రుణం ఇప్పటికీ యాక్టివ్‌గా ఉంటుంది. మీరు రుణాన్ని తిరిగి చెల్లించిన తర్వాత రెండు నెలలకు పైగా మీ క్రెడిట్ స్కోర్ అప్డేట్ అవుతుంది. దాన్ని సరిచేయడానికి మీరు మీ బ్యాంకు, క్రెడిట్ బ్యూరోను సంప్రదించవచ్చు. మీ లోన్ క్లోజర్ డాక్యుమెంట్లను బ్యాంకు నుండి పొందండి. అంటే మీరు లోన్ చెల్లించారని పేర్కొంటూ బ్యాంక్ ఒక సర్టిఫికేట్ జారీ చేస్తుంది దాన్ని పొందండి. ఆ సర్టిఫికెట్‌లో మీ చివరి %జువీ×% తేదీ కూడా ప్రస్తావించబడిందని నిర్ధారించుకోండి. ఇప్పుడు మీరు వంటి క్రెడిట్ బ్యూరో వెబ్‌సైట్‌కి వెళ్లి, మీ సమస్యను వివాద పరిష్కార పోర్టల్‌లో నివేదించవచ్చు. సంబంధిత ఆధారాలను సమర్పించండి. క్రెడిట్ బ్యూరో ఇప్పుడు సమీక్ష నిర్వహిస్తుంది. ఈ సమస్య 7 నుండి 21 పని దినాలలో పరిష్కారమవుతుందని మీరు ఆశించవచ్చు. మీరు లోన్ లేదా క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు, బ్యాంకులు మీ క్రెడిట్ స్కోర్, క్రెడిట్ రిపోర్ట్‌ను తనిఖీ చేస్తాయి. ఈ స్కోర్ 300 నుండి 900 పాయింట్ల వరకు ఉంటుంది. స్కోర్ 800 పాయింట్ల కంటే ఎక్కువగా ఉంటే మీకు లోన్లు, క్రెడిట్ కార్డులు ఇవ్వడానికి పోటీ ఉంటుంది. మీరు 10 లక్షల కంటే ఎక్కువ క్రెడిట్ లిమిట్‌లతో ప్రీమియం కార్డులను కూడా పొందవచ్చు.

## ఒక్కో షేరుకు రెండు ఫ్రీ.. వాటాదారులకు పతంజలి ఫుడ్స్ బంపర్ ఆఫర్..




పతంజలి ఫుడ్స్ కీలక నిర్ణయం తీసుకుంది. వాటాదారులకు బోనస్ షేర్లను ప్రకటించింది. ప్రస్తుత వాటాదారులకు ప్రయోజనం చేకూర్చడానికి, మార్కెట్లో కంపెనీ వాటాల లిక్విడిటీని పెంచడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బోనస్ షేర్ల ప్రకటనతో కంపెనీ షేర్లు స్వల్ప లాభాల్లో ట్రేడ్ అవుతున్నాయి. ఈ ప్రక్రియ ఎలా ఉంటుందంటే.. పతంజలి గ్రూప్ తన పెట్టుబడిదారులకు బంపర్ గిఫ్ట్ ఇచ్చేందుకు సిద్ధమైంది. పతంజలి ఫుడ్స్ బోనస్ షేర్లను వాటాదారులకు ఇస్తామని ప్రకటించింది. కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. 2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇవ్వాలని బోర్డు సిఫార్సు చేసింది. అంటే కంపెనీలో 1 షేర్ కొంటే రెండు షేర్లు ఫ్రీగా లభిస్తాయి. కంపెనీ త్వరలో రికార్డ్ తేదీని ప్రకటిస్తుంది. రికార్డు డేట్ నాటికి ఎవరి దగ్గర అయితే పెయిడ్ అప్ ఈక్విటీ షేర్లు ఉంటాయో వారు బోనస్ షేర్లను పొందవచ్చు. రెండు నెలల్లో ఈ బోనస్ షేర్లను జారీ చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత వాటాదారులకు ప్రయోజనం చేకూర్చడానికి, మార్కెట్లో కంపెనీ వాటాల లిక్విడిటీని పెంచడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బోనస్ షేర్ల ప్రకటనతో కంపెనీ షేర్లు స్వల్ప లాభాల్లో ట్రేడ్ అవుతున్నాయి. ఈ ప్రక్రియలో భాగంగా కంపెనీ దాదాపు 72,50,12,628 కొత్త షేర్లను కంపెనీ జారీ చేస్తుంది. బోనస్ తర్వాత కంపెనీ మొత్తం షేర్ క్యాపిటల్ రూ.145 కోట్ల నుంచి రూ.217.50 కోట్లకు పెరుగుతుంది. పతంజలి ఫుడ్స్ యొక్క నికర లాభం మార్చి 2025 త్రైమాసికంలో 74శాతం పెరిగి.. 358.53 కోట్లకు చేరుకుంది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఇది రూ. 206.31 కోట్లుగా ఉంది. కంపెనీ నిర్వహణ ఆదాయం కూడా రూ.9,744.73 కోట్లకు పెరిగింది. గతేడాది ఇది రూ.8,348.02 కోట్లుగా ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నికర లాభం రూ. 1,301.34 కోట్లుగా ఉంది. గతేడాది 765.15 కోట్ల కంటే ఇది ఎక్కువ. ఇక మొత్తం దాయం రూ.34,289.40 కోట్లుగా ఉంది. గతేడాది ఇది రూ.31,961.62 కోట్లుగా ఉంది. కంపెనీ స్టాక్ గత ఏడాదిలో 19శాతం కంటే ఎక్కువ లాభపడగా.. ఇప్పుడు రూ.1,862.35 వద్ద ట్రేడవుతోంది. అయినప్పటికీ ఇది ఇప్పటికీ దాని 52 వారాల గరిష్ట స్థాయి స్థాయి కంటే దాదాపు 8శాతం తక్కువగా ఉంది.

**బోనస్ షేర్లు అంటే ఏమిటి?**

బోనస్ షేర్లు అంటే కంపెనీ తన ప్రస్తుత వాటాదారులకు ఉచితంగా ఇచ్చే అదనపు షేర్లు. ఈ షేర్లు కంపెనీ నిల్వల నుండి ఇవ్వబడతాయి. ఇది కంపెనీ మొత్తం షేర్ల సంఖ్యను పెంచుతుంది. షేర్ ధర అదే నిష్పత్తిలో తగ్గుతుంది. కానీ కంపెనీ మొత్తం విలువ అలాగే ఉంటుంది. ఇది కంపెనీ మంచి ఆర్థిక స్థితిని సూచిస్తుంది.

## ఎస్‌బీఐ ఖాతాదారులకు శుభవార్త.. ఇంట్లో నుంచే రూ. లక్ష లోన్ పొందండిలా!




చిన్న వ్యాపారం ప్రారంభించాలని ఆలోచిస్తున్నారా? పెట్టుబడి కోసం చింతించనవసరం లేదు! స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) మీకో అద్భుత అవకాశం కల్పిస్తోంది. అత్యల్ప వడ్డీతో, ఎటువంటి పూచీకత్తు లేకుండా లక్ష రూపాయల వరకు రుణం పొందే వీలు కల్పిస్తోంది. ఎస్‌బీఐలో మీ ఖాతా ఆరు నెలలు పూర్తయితే చాలు, ఈ రుణం మంజూరు చాలా సులభం అవుతుంది. మరి, ఈ అద్భుత అవకాశం వివరాలు ఏంటో తెలుసుకుందామా? మీరు చిన్నపాటి వ్యాపారం ప్రారంభించే ఆలోచనలో ఉన్నారా? అయితే పెట్టుబడి కోసం చింతించనవసరం లేదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) మీకో అద్భుత అవకాశం కల్పిస్తోంది. అత్యల్ప వడ్డీతో, ఎటువంటి పూచీకత్తు అవసరం లేకుండా లక్ష రూపాయల వరకు రుణం పొందే వీలు కల్పిస్తోంది. ఎస్‌బీఐలో మీ ఖాతా ఆరు నెలలు పూర్తయితే చాలు, ఈ రుణం మంజూరు చాలా సులభం అవుతుంది. ప్రధాన మంత్రి ముద్రా లోన్ వివరాలు ఎస్‌బీఐ ప్రస్తుతం పలు రకాల రుణాలను అందిస్తోంది.ం

కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి ముద్రా లోన్ పథకం వాటిలో ఒకటి. ఈ పథకం కింద ఇ-ముద్రా పేరుతో రుణాలు ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్నారు. దీనివల్ల బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లకుండానే ఇంట్లో నుంచే దరఖాస్తు చేసుకోగలుగుతారు. ఈ ముద్రా లోన్ కోసం ఎటువంటి పూచీకత్తు పెట్టాల్సిన అవసరం లేదు. తక్కువ పత్రాలతో, అతి తక్కువ వడ్డీకే ఈ రుణం పొందగలరు. ఎవరు అర్హులు? ఎస్‌బీఐ ఇ-ముద్రా ద్వారా చిరు వ్యాపారులకు రుణాలు అందిస్తోంది. లోన్ కోరుకునే వారు బ్యాంకుకు వెళ్ళకుండానే దీనిని పొందగలరు. అయితే లోన్ పొందేందుకు మైక్రో ఎంటర్‌ప్రెన్యూర్ అయి ఉండాలి. అలాగే ఎస్‌బీఐలో పొదుపు ఖాతా లేక కరెంట్ అకౌంట్ కలిగి ఉండాలి. ఈ ఖాతా కనీసం ఆరు నెలలు పాతదై ఉండాలి. ప్రధాన మంత్రి ముద్రా యోజన స్కీమ్ కింద ఎస్‌బీఐ గరిష్టంగా లక్ష రూపాయల లోన్ అందిస్తోంది. ఐదేళ్ల టెన్యూర్ ఎంచుకుని ఈ రుణాన్ని తిరిగి చెల్లించవచ్చు. దరఖాస్తు విధానం ఇ-ముద్రా లోన్ రూ. 50 వేలలోపు ఉంటే నేరుగా ఆన్‌లైన్‌లోనే పొందగలరు. రూ. 50 వేలు దాటితే బ్యాంకుకు వెళ్లాల్సి వస్తుంది. లోన్ పొందేందుకు పొదుపు లేదా కరెంట్ ఖాతా నంబర్, వ్యాపార ధ్రువీకరణ పత్రం, ఆధార్, కమ్యూనిటీ (జనరల్/ ఎస్సీ / ఎస్టీ/ ఓబీసీ/ మైనారిటీ), జీఎస్‌టీఎన్ సంఖ్య, షాప్ అడ్రస్, యూడీవైఓజీ ఆధార్ వివరాలు, బిజినెస్ రిజిస్ట్రేషన్ పత్రాలు అవసరం. ఎస్‌బీఐ వెబ్‌సైట్‌లో దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఆన్‌లైన్ దరఖాస్తు విధానం**

రుణం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే ప్రక్రియ కింద విధంగా ఉంటుంది:

ముందుగా, ఎస్‌బీఐ ఇ-ముద్రా వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

హోమ్ పేజీలో కనిపించే 'ముద్రా లోన్ అప్లై నౌ' ఆప్షన్ ఎంచుకోవాలి.

తరువాత సూచనలు, నిబంధనలను పరిశీలించి, వాటిని అంగీకరించి తదుపరి దశకు వెళ్లాలి.

అక్కడ మీ మొబైల్ నంబర్, పొదుపు లేదా కరెంట్ ఖాతా నంబర్‌తో పాటు, మీకు అవసరమైన రుణ మొత్తం నమోదు చేయాలి.

క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి, 'ప్రొసీడ్' బటన్ నొక్కాలి.

అనంతరం, ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం పూర్తి చేయాలి. అడిగిన పత్రాలను అప్‌లోడ్ చేయాలి.

షరతులు, నిబంధనలను అంగీకరించి 'ఇ-సైన్' బటన్ క్లిక్ చేయాలి.

ఆధార్ ద్వారా ఇ-సైన్ పూర్తి కాగానే, మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది.

ఆ ఓటీపీని నమోదు చేసి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలి.

## ఇప్పుడు 9 క్యారెట్ల బంగారంపై కూడా హాల్‌మార్క్.. ప్రయోజనం ఏంటి?



9 క్యారెట్ల హాల్‌మార్కింగ్ నిర్ణయం వినియోగదారులకు చౌకగా, అధునాతన డిజైన్‌లను అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ఇది వజ్రం, రత్నాల ఆభరణాలను మరింత సరసమైనదిగా చేస్తుంది. భారతదేశ ఎగుమతులను కూడా పెంచుతుంది. బంగారు గడియారాలు, పెన్నులు.. బంగారానికి మన దేశంలో మహిళలు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. అయితే బంగారు అభరణాలు కొనుగోలు చేసే ముందు హాల్ మార్క్‌ను గమనించడం తప్పనిసరి. ఇప్పుడు 9 క్యారెట్ల బంగారం కూడా హాల్‌మార్కింగ్ పరిధిలోకి వచ్చింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జూలై 2025 నుండి తప్పనిసరి హాల్‌మార్కింగ్ జాబితాలో 9 క్యారెట్లు అంటే 375 పాయింట్ల చక్కని బంగారాన్ని చేర్చింది. ఇది వినియోగదారులకు మరింత పారదర్శకతను ఇస్తుంది. చౌకైన ఎంపికలలో కూడా నాణ్యతకు హామీ ఇస్తుంది. ఇప్పటివరకు 24% గ్రేడ్‌ల వరకు బంగారంపై హాల్‌మార్కింగ్ వర్తించేది. %దీ×ూ% సవరణ తర్వాత ఈ జాబితాలో 9% కూడా చేర్చింది.9 క్యారెట్ల హాల్‌మార్కింగ్ నిర్ణయం వినియోగదారులకు చౌకగా, అధునాతన డిజైన్‌లను అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ఇది వజ్రం, రత్నాల ఆభరణాలను మరింత సరసమైనదిగా చేస్తుంది. భారతదేశ ఎగుమతులను కూడా పెంచుతుంది. బంగారు గడియారాలు, పెన్నులు ఇకపై 'కళాఖండాలు' వర్గంలోకి రావని %దీ×ూ% సవరణ స్పష్టం చేస్తుంది. అదే సమయంలో 24% లేదా 24% బంగారు నాణేలను మింట్ లేదా రిఫైనరీ నుండి మాత్రమే జారీ చేయవచ్చు. అయితే వాటికి చట్టబద్ధమైన కరెన్సీ విలువ లేదు.

**వినియోగదారులకు ప్రయోజనాలు:**

చట్టం 2016 ప్రకారం హాల్‌మార్కింగ్ ఉద్దేశ్యం వినియోగదారులకు స్వచ్ఛతను హామీ ఇవ్వడం. ఇప్పుడు 9 క్యారెట్ల బంగారాన్ని చేర్చడంతో చౌకైన ఆభరణాలను కొనుగోలు చేసే వారికి కూడా నాణ్యతకు హామీ లభిస్తుంది

## టీవీఎస్ నుంచి మరో అద్భుతమైన బైక్.. ఫీచర్స్, ధర ఎంతో తెలుసా?




కొత్త మోడల్ పనితీరు-ఆధారిత అప్‌గ్రేడ్‌లతో పాటు బిల్ట్-టు-ఆర్డర్ ఎంపికను కలిగి ఉంది. ఇది కస్టమర్‌లు తమ ఎంపిక ప్రకారం.. బైక్‌ను అనుకూలీకరించడానికి అనుమతిస్తుంది. అందుకే దీనిలో ఏ ఫీచర్లు అందుబాటులో ఉండనున్నాయో తెలుసుకుందాం. అలాగే.. ప్రముఖ ద్విచక్ర, త్రిచక్ర వాహన తయారీ సంస్థ మోటార్ కంపెనీ తన ప్రసిద్ధ మోటార్ సైకిల్ 310 2025 వేరియంట్‌ను విడుదల చేసింది. ఈ కొత్త మోడల్ పనితీరు-ఆధారిత అప్‌గ్రేడ్‌లతో పాటు బిల్ట్-టు-ఆర్డర్ ఎంపికను కలిగి ఉంది. ఇది కస్టమర్‌లు తమ ఎంపిక ప్రకారం.. బైక్‌ను అనుకూలీకరించడానికి అనుమతిస్తుంది. అందుకే దీనిలో ఏ ఫీచర్లు అందుబాటులో ఉండనున్నాయో తెలుసుకుందాం.

**ధర ఎంత?**

2025 బేస్ వేరియంట్ అపాచీ 310 ప్రారంభ ధర రూ. 2,39,990 (ఎక్స్-షోరూమ్)గా నిర్ణయించింది. టాప్ వేరియంట్ ధర రూ. 2.57 లక్షలు. బిల్ట్-టు-ఆర్డర్ ఆప్షన్ రూ. 2.75 లక్షల నుండి ప్రారంభమవుతుంది. అలాగే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో అందుబాటులో ఉంటుంది. 2025 310లో అనేక కొత్త, గొప్ప ఫీచర్లను చేర్చింది. ఇది కఠినమైన ఉద్గార నిబంధనలకు అనుగుణంగా ఉంటుంది. పర్యావరణానికి తక్కువ హాని కలిగిస్తుంది. మెరుగైన నిర్వహణ, స్థిరత్వాన్ని అందిస్తుంది. సీక్వెన్షియల్ టర్న్ సిగ్నల్ లాంప్: భద్రత, పనితీరును రెండింటినీ మెరుగుపరుస్తుంది. హ్యాండ్ గార్డ్, పారదర్శక క్లచ్ కవర్: ప్రీమియం లుక్స్, మెరుగైన భద్రతను అందిస్తుంది. డ్రాగ్ టార్క్ కంట్రోల్: గేర్లను వేగంగా డౌన్‌షిఫ్టింగ్ చేస్తున్నప్పుడు వెనుక చక్రం లాక్ అవ్వకుండా నిరోధిస్తుంది. ఇది కాకుండా ఈ బైక్ 310% ఇంజిన్ 9,700 వద్ద 35.6 శక్తిని, 6,650 వద్ద 28.7 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది థ్రిల్లింగ్ రైడింగ్ అనుభవాన్ని ఇస్తుంది.

**బిల్ట్-టు-ఆర్డర్**

ఈసారి టీవీఎస్ కస్టమర్ల కోసం ప్రత్యేకమైన బిల్ట్-టు-ఆర్డర్ ఎంపికను ప్రవేశపెట్టింది. దీనిలో వారు తమకు నచ్చిన యాక్సిసరీస్, కలర్స్‌ను ఎంచుకోవచ్చు. భారతీయ మార్కెట్లో పెరుగుతున్న కస్టమైజేషన్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ఫీచర్‌ను ప్రవేశపెట్టారు టీవీఎస్ మోటార్ బిజినెస్ ప్రీమియం హెడ్ విమల్ సంబ్లీ మాట్లాడుతూ.. టీవీఎస్ అపాచీ ఆర్‌టిఆర్ 310 అరంగేట్రం నుండి నేకెడ్ స్పోర్ట్స్ విభాగంలో కొత్త ట్రెండ్‌లను సృష్టించిందని అన్నారు. 2025 ఎడిషన్‌తో భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న సాంకేతికత, సహజమైన డిజిటల్ ఇంటర్‌ఫేస్, స్టైలిష్ డిజైన్, రైడర్ భద్రతతో మేము దానిని మరింత మెరుగుపరుస్తున్నాము అని అన్నారు. ఈ అప్‌గ్రేడ్ చేసిన మోడల్ మోటార్‌సైక్లింగ్ కొత్త యుగాన్ని సూచిస్తుందన్నారు. మా అపాచీ రైడర్‌లకు ఈ కొత్త అనుభవాన్ని అందించగలగడం పట్ల మేము గర్విస్తున్నామని అన్నారు.

## కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులకు కేంద్రం అదిరిపోయే శుభవార్త.. డిసెంబర్ 31 వరకు అవకాశం




ఈ స్కీమ్ ద్వారా ఇప్పటికి నమోదు కానీ సంస్థలు చట్టబద్ధంగా ఈఎస్ ఐపరిధిలోకి వచ్చేందుకు ప్రోత్సాహం లభిస్తుంది. ముఖ్యంగా కాంటాక్ట్ ఉద్యోగులు, తాత్కాలిక కార్మికులు, వివిధ రంగాలలో పని చేసే వారికి ఆరోగ్య, సామాజిక భద్రతా ప్రయోజనాలు అందించడానికి ఇది మంచి అవకాశం.. దేశవ్యాప్తంగా వివిధ కంపెనీలు, సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు శుభవార్త అందించింది కేంద్రం. ఇటీవల ఉద్యోగుల రాష్ట్ర బీమా సంస్థ ఉద్యోగుల సామాజిక భద్రత పరిధిని విస్తరించడానికి %వ్రూ=జుజు% పథకం 2025ను అమలు చేసింది. ఈ పథకం జూలై 1, 2025 నుండి డిసెంబర్ 31, 2025 వరకు అమలులో ఉంటుంది. ఈఎస్‌ఐసీ చట్టం నిబంధనలకు లోబడి అర్హులైనప్పటికీ రిజిస్ట్రేషన్‌కు దూరంగా ఉన్న యాజమాన్యాలు, ఉద్యోగులు తమ వివరాలు నమోదు చేసేందుకు ప్రత్యేక పథకం 'స్ప్రీ-2025'(స్కీమ్ టు ప్రమోట్ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎంప్లాయర్స్/ఎంప్లాయీస్ -%వ్రూ=జుజు%)ను అమలు చేశారు. ఇందులో ఈ సంవత్సరం అంటే జూలై 1 నుంచి డిసెంబరు 31 వరకు తమ వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నట్లు ఈఎస్‌ఐసీ హైదరాబాద్ ప్రాంతీయ డైరెక్టర్ రాజీవ్‌లాల్ పేర్కొన్నారు. ఏదైనా సంస్థలో 10 మంది అంతకన్నా ఎక్కువ మంది ఉద్యోగులు ఉంటూ.. నెలకు రూ.21 వేలలోపు వేతనం పొందుతున్న ఉద్యోగులు తప్పనిసరిగా ఈఎస్‌ఐసీలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే క్షేత్రస్థాయి తనిఖీల్లో యాజమాన్యాలు, ఉద్యోగులు నమోదు కానట్లు గుర్తించినట్లయితే అధికారులు కేసులు నమోదు చేయడంతో పాటు బకాయిలు వసూలు చేస్తారు. అయితే 'స్ప్రీ-2025' కింద స్వచ్ఛందంగా వివరాలు నమోదు చేసుకున్న యాజమాన్యాలు గత సర్వీస్ కాలానికి ఎలాంటి చందా చెల్లించాల్సిన అవసరం లేదని ఈఎస్‌ఐసీ వెల్లడించింది. రిజిస్ట్రేషన్ చేసినప్పటి నుంచి ఉద్యోగుల సామాజిక, ఆరోగ్యభద్రత కోసం చందా తప్పనిసరిగా చెల్లించాలని పేర్కొన్నారు.

**మళ్లీ అవకాశం:**

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సామాజిక భద్రతా కవరేజీని విస్తరించడానికి యజమానులు, ఉద్యోగుల నమోదును ప్రోత్సహించడానికి 2025 పథకాన్ని ప్రారంభించింది. మీరు ఒక కంపెనీ లేదా ఫ్యాక్టరీలో పనిచేస్తూ ఇంకా కింద నమోదు చేసుకోకపోతే మళ్లీ అవకాం కల్పిస్తోంది. కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అధ్యక్షతన సిమ్లాలో జరిగిన %జుూ×జ% 196వ సమావేశం 2025 (యజమానులు, ఉద్యోగుల నమోదును ప్రోత్సహించే పథకం) ఆమోదించిందని గురుగ్రామ్ సబ్ రీజినల్ ఆఫీస్ ఇన్‌ఛార్జ్ సునీల్ యాదవ్ తెలిపారు. దీనిలో ఇంకా తమ ఉద్యోగులను బీమా పథకంలో చేర్చుకోని యజమానులు ఈ సమయంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

**1.02 కోట్ల మంది ఉద్యోగుల రిజిస్ట్రేషన్లు సులభతరం**

యజమానులు/ఉద్యోగుల రిజిస్ట్రేషన్‌ను ప్రోత్సహించే పథకం 88,000 కంటే ఎక్కువ మంది యజమానులు, 1.02 కోట్ల మంది ఉద్యోగుల రిజిస్ట్రేషన్‌ను సులభతరం చేసింది. ఈ పథకం కింద ఈ కాలంలో నమోదు చేసుకునే కంపెనీలు రిజిస్ట్రేషన్ తేదీ లేదా వారు ప్రకటించిన రిజిస్ట్రేషన్ తేదీ నుండి కవర్ అవుతున్నట్లు పరిగణించనున్నారు.

**ఎస్‌పీఆర్ఈఈ 205 కీలక అంశాలు:**

యాజమాన్యాలు తమ సంస్థలను, ఉద్యోగులను ఎస్ఐ పోర్టల్, శ్రామ్ సువిధా, ఎంసీఏ పోర్టల్స్ ద్వారా డిజిటల్ పద్ధతిలో నమోదు చేసుకోవచ్చు. యజమాని ప్రకటించిన తేదీ నుంచే నమోదు చెల్లుబాటు అవుతుంది. రిజిస్ట్రేషన్‌కు ముందు కాలానికి ఎలాంటి బకాయిలు చెల్లించాల్సిన అవసరం లేదు. పాత రికార్డుల పరిశీలన లేకుండానే పూర్తిగా కొత్త రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించనుంది కేంద్రం. రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత సులభతరం చేసి పెనాల్టీ భయాన్ని తొలగించడమే ఈ పథకం ప్రత్యేకత.

**ప్రయోజనాలు:**

ఈ స్కీమ్ ద్వారా ఇప్పటికి నమోదు కానీ సంస్థలు చట్టబద్ధంగా ఈఎస్ ఐపరిధిలోకి వచ్చేందుకు ప్రోత్సాహం లభిస్తుంది. ముఖ్యంగా కాంటాక్ట్ ఉద్యోగులు, తాత్కాలిక కార్మికులు, వివిధ రంగాలలో పని చేసే వారికి ఆరోగ్య, సామాజిక భద్రతా ప్రయోజనాలు అందించడానికి ఇది మంచి అవకాశం. ఈ పథకం ప్రారంభంతో కార్మిక సంక్షేమాన్ని బలోపేతం చేసేందుకు ఈఎస్‌ఐసీ ముందడుగు వేసిందని కార్మిక వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. గత కాలానికి సంబంధించి చట్టపరమైన సమస్యలు ఎదుర్కొవాల్సిన అవసరం లేకుండా యాజమాన్యాలు స్వచ్ఛంధంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈఎస్‌ఐసీ సూచిస్తోంది.

# నన్ను బ్లాక్ చేశారా?!



ఈ రోజుల్లో అన్నిటికీ ముందుండేది వాట్సాపే! సీరియస్ విషయాలు, సరదా కబుర్లు.. అన్నీ ఇక్కడే సాగిపోతుంటాయి. అయితే, వాట్సాప్‌లో మీ నుంచి ఎవరైనా డిస్‌కనెక్ట్ అయినట్టుగా అనిపిస్తున్నదా? తెలిసినమనిషి ఎదురుపడి పలకరించకపోయినా ఫీలవ్వని ఈ తరం.. వాట్సాప్‌లో రెస్పాండ్‌కాకపోతే తెగ ఇదైపోతున్నారు. 'నన్ను బ్లాక్ చేశారేమో?' అని సందేహిస్తున్నారు. అనుమానంతో మీలో మీరు కుమిలి పోవద్దు. బ్లాక్ చేశారని కన్ఫర్మ్ చేసుకోకముందే బ్లాస్ట్ అయిపోకండి. ఎదుటివ్యక్తి మిమ్మల్ని బ్లాక్ చేశారని వాట్సాప్ చెప్పదు కానీ, కొన్ని క్లూస్‌తో సంగతి కనిపెట్టేయొచ్చు.

### లాస్ట్‌సీన్ గాయబ్

**క్లూ:** ఉన్నట్టుండి గాయబైందా.. వారి మనసుకెక్కడో గాయమైందని లెక్క. అందుకే మిమ్మల్ని బ్లాక్ చేసి ఉంటారు. అదే సమయంలో బ్లాక్ చేసిన వ్యక్తి స్టేటస్‌ను ఎప్పటికీ చూడలేరు. అది ఎప్పుడూ బ్లాంక్‌గానే ఉంటుంది. మీరు ఎన్నిసార్లు చూసినా అది కనిపించకపోతే.. మిమ్మల్ని బ్లాక్ చేశారని అనుమానించొచ్చు.

**గుర్తుంచుకోండి:** చాలామంది ప్రైవసీ కోసం దాన్ని హైడ్ చేయొచ్చు. అంతమాత్రానికే మిమ్మల్ని బ్లాక్ చేశారని నిర్ణయానికి రావొద్దు.'హ్టక్డ చేస్తారు. కాబట్టి, ఇది జస్ట్ ఫస్ట్ హింట్ మాత్రమే!

### కాల్ కనెక్ట్ అవ్వదు

**క్లూ:** మీరు వాట్సాప్ కాల్ చేస్తే, అది రింగ్ అవ్వకుండా కేవలం  అని మాత్రమే చూపిస్తుంది.

**గుర్తుంచుకోండి:** నెట్ సరిగా లేకపోయినా ఇలా జరగవచ్చు. కానీ వాళ్లు ఆన్‌లైన్‌లో ఉన్నా కాల్ కనెక్ట్ అవ్వలేదంటే.. బ్లాక్ చేసినట్టే!

### ప్రొఫైల్ పిక్చర్ మాయం

**క్లూ:** మీరు వాళ్ల చూడలేరు. యాష్ కలర్ ప్లెయిన్ చిత్తరువు దర్శనమిస్తుంది. వాళ్లు ఫొటో అప్‌డేట్ చేసినా మీకు అస్సలు కనిపించదు. ప్రొఫైల్ ఫొటో హఠాత్తుగా మాయమైతే.. మిమ్మల్ని బ్లాక్ చేశారన్నదానికి స్ట్రాంగ్ హింట్‌గా భావించవచ్చు.

గుర్తుంచుకోండి: ప్రైవసీ సెట్టింగ్స్‌లో ప్రొఫైల్ పిక్‌ను ఎవరూ చూడకూడదు అనుకుని కొందరు ఆప్షన్‌ను ఎంచుకుంటారు. కానీ, రోజూ కనిపించే చిత్తరువు హఠాత్తుగా మాయమైతే అనుమానించొచ్చు.

### సింగిల్ టిక్ ఓన్లీ

**క్లూ:** మీరు మెసేజ్ పంపినప్పుడు, డెలివరీ అయినట్లు చెప్పే రెండో గ్రే టిక్ ఎప్పటికీ రాదు. ఒకే ఒక్క టిక్ మార్క్ అలాగే ఉంటుంది. సాధారణంగా.. ఒక టిక్ (సందేశం పంపారు), రెండు గ్రే టిక్‌లు (డెలివరీ అయ్యింది), రెండు బ్లూ టిక్‌లు (చదివారు) అని అర్థం.

**గుర్తుంచుకోండి:** మీరు బ్లాక్ అయితే, మీ మెసేజ్ వాళ్ల ఫోన్‌కు చేరదు. రెండో టిక్ (డెలివరీ అయినట్లు)ఎప్పుడూ కనిపించదు. అవతలి వ్యక్తి ఆన్‌లైన్‌లో లేకపోయినా.. ఒకే టిక్ వస్తుంది. రోజుల తరబడి సింగిల్ టిక్ ఉంటే బ్లాక్ చేశారని భావించాలి.

### గ్రూప్‌లో యాడ్ చేయలేం

**ఫైనల్ టెస్ట్:** మిమ్మల్ని ఒక వ్యక్తి బ్లాక్ చేశారని కచ్చితంగా తెలుసుకునే ట్రిక్ ఇది. ఆ వ్యక్తి నంబర్‌ను ఏదైనా కొత్త గ్రూప్‌లో యాడ్ చేయడానికి ప్రయత్నించండి. అప్పుడు ఏం జరుగుతుందో చూడండి!

**ఫలితం:** 'మీకు ఈ కాంటాక్ట్‌ను గ్రూప్‌లో యాడ్ చేసే పర్మిషన్ లేదు' అనే మెసేజ్ వస్తే, పక్కా! వాళ్లు మిమ్మల్ని బ్లాక్ చేశారని ఫిక్సవ్వండి.

### కూల్ బ్రో..

**పర్సనల్‌గా తీసుకోవద్దు:** బ్లాకింగ్ అనేది వాళ్ల ప్రైవసీ చాయిస్. మీరు దానికి వ్యక్తిగతంగా ఫీల్ అవ్వద్దు.

**స్పేస్ ఇవ్వండి:** వాళ్లు స్పేస్ కోరుకుంటున్నారు. దాన్ని గౌరవించండి.

**మాట్లాడాలనుకుంటే:** నిజంగా మాట్లాడాల్సి వస్తే, %ూమీా% లేదా ఇ-మెయిల్ లాంటి వేరే పద్ధతి వాడండి.

## మీ చేతి వేళ్ల గోర్లపై ఇలా తెల్లని మచ్చలు ఉన్నాయా..? అయితే ఏం జరుగుతుందో తెలుసా..?



మన శరీరంలో ఏవైనా వ్యాధులు వస్తే వెంటనే బయట పడవు. ముందుగా వాటి తాలూకు లక్షణాలు కొన్నింటిని శరీరం బయట పెడుతుంది. ఏ అనారోగ్య సమస్య వచ్చినా సరే ముందుగా మన శరీరం దాని లక్షణాలను మనకు తెలియజేస్తుంది. ఈ క్రమంలో ఆయా లక్షణాలను మనం ముందుగానే గుర్తిస్తే వ్యాధి తీవ్రత పెరగకుండా, ప్రాణాంతకం అవకుండా ముందుగానే చికిత్స తీసుకుని జాగ్రత్తగా ఉండవచ్చు. ఇక మన శరీరంలో పలు రకాల పోషకాల లోపం ఉన్నా కూడా శరీరం లక్షణాలను తెలియజేస్తుంది. కనుక ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే వ్యాధి నిర్ధారణకు రాకుండా ముందుగా డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని అవసరం అయితే అప్పుడు మందులను వాడాలి. అంతేకానీ సొంతంగా వైద్యం చేసుకోకూడదు. ఇక మన శరీరం తెలియజేసే అనేక లక్షణాల్లో చేతి వేళ్ల గోర్లపై తెల్లని మచ్చలు ఏర్పడడం కూడా ఒకటి. ఈ మచ్చలు ఏర్పడేందుకు పోషకాల లోపంతోపాటు పలు వ్యాధులు ఉండడం కూడా కారణాలు అవుతాయి. కనుక దేని వల్ల ఈ మచ్చలు ఏర్పడ్డాయో తెలుసుకోవడం మంచిది.

**మహిళలకు..**

చాలా మందికి అప్పుడప్పుడు చేతి వేళ్లకు చెందిన గోర్లపై తెల్లని మచ్చలు ఏర్పడుతుంటాయి. కొందిరికి ఇవి మచ్చల్లా ఏర్పడితే కొందరికి తెల్లని గీతల్లా ఏర్పడుతాయి. అయితే ఎలా ఏర్పడినా ఈ మచ్చలు కనిపిస్తే మాత్రం అసలు నిర్లక్ష్యం చేయకూడదు. కొందరికి ఈ తెల్లని మచ్చలు చిన్నగా ఉంటే, కొందరికి వెడల్పుగా ఏర్పడుతాయి. అలాగే కొందరికి తక్కువ సంఖ్యలో తెల్లని మచ్చలు ఏర్పడితే, కొందరికి అధికంగా ఈ మచ్చలు కనిపిస్తాయి. చేతి వేళ్లకు చెందిన గోర్లపై ఇలా తెల్లని మచ్చలు లేదా గీతలు ఏర్పడడాన్ని లుకోనైకియా అంటారు. ఇది వాస్తవానికి అత్యంత సహజసిద్ధమైందిగా చెబుతారు. దీని గురించి అంత కంగారు పడాల్సిన అవసరం లేదని వైద్యులు అంటున్నారు. చేతి వేళ్ల గోర్లపై తెల్లని మచ్చలు ఏర్పడేందుకు అనేక కారణాలు ఉంటాయి. కొందరు నెయిల్ పెయింట్‌లను ఎక్కువగా వాడుతుంటారు. లేదా బ్యూటీ పార్లర్లలో గోర్లకు చికిత్స తీసుకుంటారు. ఇలా మహిళలు అధికంగా చేస్తారు. కనుక వారి గోర్లపై ఇలా తెల్లని మచ్చలు ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వారు పాటించే బ్యూటీ టిప్స్‌లో ఉపయోగించే రసాయనాలు పడకపోతే ఇలా జరుగుతుంది.

**ఇన్‌ఫెక్షన్లు ఉంటే..**

చేతి వేళ్ల గోర్లకు దెబ్బలు తగిలినా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లు ఏర్పడినా అలా గోర్లపై తెల్లని మచ్చలు కనిపిస్తుంటాయి. కనుక మీకు దెబ్బలు తాకినా, గాయాలు అయినా లేదా ఇన్ ఫెక్షన్లు వచ్చినా అందుకు అనుగుణంగా చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో గోర్లపై ఉండే తెల్లని మచ్చలు సైతం వాటంతట అవే తొలగిపోతాయి. ఇక కొందరు మహిళలకు నెయిల్ పాలిష్‌లు పడవు. అలాంటి వారికి అలర్జీలు వస్తాయి. కనుక వారి గోర్లపై కూడా అప్పుడప్పుడు ఇలా తెల్లని మచ్చలు ఏర్పడే అవకాశాలు ఉంటాయి. అలాగే గుండె జబ్బులు ఉన్నవారికి, నోటి దుర్వాసన వస్తున్నవారికి, కిడ్నీలు ఫెయిల్ అయిన వారికి, సోరియాసిస్, ఎగ్జిమా, న్యుమోనియా వంటి వ్యాధులు ఉన్నవారికి కూడా చేతి వేళ్ల గోర్లపై తెల్లని మచ్చలు వస్తాయి.

**జింక్ లోపం ఉన్నా..**

కొన్ని సందర్భాల్లో మనం తినే ఆహారం ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది. ఆర్సెనిక్ పాయిజనింగ్ గనక జరిగితే అప్పుడు కూడా ఇలాగే గోర్లపై తెల్లని మచ్చలు వస్తాయి. ఇక ఇవన్నీ కారణాలు కాకపోతే కచ్చితంగా జింక్ లోపించిందని అర్థం చేసుకోవాలి. జింక్ మన శరీరానికి కావల్సిన మినరల్స్‌లో ఒకటి. మన శరీరంలో జింక్ లోపం ఉన్నా లేదా జింక్ ను తగినంతగా తీసుకోకపోయినా ఇలా కొందరికి అప్పుడప్పుడు చేతి వేళ్ల గోర్లపై తెల్లని మచ్చలు వస్తుంటాయి. కనుక పైన చెప్పిన వ్యాధులు కారణాలు కాకపోతే అలాంటి వారు కచ్చితంగా జింక్ లోపం ఉందని గ్రహించాలి. వెంటనే జింక్ ఉండే ఆహారాలను తినాలి. జింక్ మనకు ఎక్కువగా చేపలు, రొయ్యలు, మటన్, కోడిగుడ్లు, పాలు, చీజ్, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, అవిసె గింజలు, చియా సీడ్స్, బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా వంటి వాటిలో లభిస్తుంది.

# అపూర్వ రాగం (హాలుని 'గాథా సప్తశతి' ఆధారంగా రూపొందించిన ప్రణయ గాథ)



జరిగిన కథ కళింగ రాజ్యంలో హఠాత్తుగా రాజభటులు కుసుమ శ్రేష్ఠిని బంధిస్తారు. చంద్రహత్థి పోటిసుణ్ని ప్రేమిస్తున్న విషయం తెలుపుతుంది. కానీ, పోటిసుని అంతరంగం తెలియదు. రోహ తన సేవకురాలైన అలసుద్దిని చెల్లెలుగా భావిస్తుంది. తనను 'అక్కా!' అని పిలువ మంటుంది. తర్వాత "నీవు నా మేలుకోరేవాడవు. నీ మాటలను నేను తప్పు పట్టను కానీ, నేను ఉన్న పరిస్థితిలో ఈ రెండూ తప్పలేదు. నాయన గారికి సంబంధించిన సమాచారం ఎంత తొందరగా తెలుసుకుంటే అంత మంచిది. ఆయన కళింగలో ఏ పరిస్థితుల్లో ఉన్నాడో! పోటిసునికి ఎటువంటి ఉపద్రవం సంభవించిందో! సాధ్యమైనంత తొందరగా తెలుసుకోవడం కొడుకుగా, ఒక యజమానిగా నా బాధ్యత. ఈ విషయం గురించి అక్కడ మల్లగుల్లాలు పడుతూ కూర్చోవడం కంటే బయలుదేరితే సగం ప్రయాణమైనా పూర్తి అవుతుంది కదా! అందుకే రాత్రి అయినా, తప్పనిసరిగా ప్రయాణమైనాను" అన్నాడు జాయసేనుడు వేగంగా పరుగెత్తుతున్న రెండు గుర్రాలు అశ్మకరాజ్యం పొలిమేరలలో ఆగిపోయినాయి. అప్పుడు రాత్రి రెండవ జాములో సగం దాటింది. అంటే అర్ధరాత్రికి ఇంకా గడియ సమయం ఉంది.

కృష్ణానది తీరంలో గుర్రాలపై నుంచి దిగిన యువకుల్లో ఒకడు..

"మిత్రమా! పొలిమేర దాటితే కళింగ రాజ్యంలోకి ప్రవేశిస్తాం. అర్ధరాత్రి సైనికుల కంటబడితే ప్రమాదం. దారి దోపిడీగాళ్లం అనుకొని బంధిస్తారు. ఒక్కసారి రాజ నిర్బంధంలోకి వెళితే బయటపడటం కష్టం" అని, అక్కడి పరిస్థితులను గురించి చెప్పినాడు. అతడు జయసేనుడు. తండ్రిని వెతుక్కుంటూ బయలుదేరినాడు. అంతకుముందు పంపిన పోటిసుడు తిరిగి రాకపోవడంతో ఏం చేయాలనే విషయంలో తల్లి సిరిసత్తి, అతని మిత్రుడు వామదేవునితో కలిసి బాగా చర్చించిన తర్వాత.. కళింగ రాజ్య పరిస్థితుల పట్ల పూర్తి అవగాహన కలిగిన తాను వెళ్లడమే కార్యసాధనకు ఉత్తమ మార్గమని నిర్ణయించుకున్నాడు.

తల్లికి, కుటుంబానికి తోడుగా మిత్రుడు వామదేవుణ్ని పోదనలో ఉంచి రావాలనుకున్నాడు. కానీ, ఈ పరిస్థితుల్లో కొడుకును ఒంటరిగా పంపడానికి సిరిసత్తి ఒప్పుకోలేదు. ఇంటి రక్షణకు యాభై మంది భటులు, పదిమంది సేవకులు ఉన్నారు. అందరినీ మించి మహా బలవంతుడు, నమ్మిన బంటు కువిందుడు ఉన్నాడు. తాను అన్నీ చక్కబెట్టుకోగలనని, ఒంటరిగా వెళ్లిన పోటిసుడు తిరిగి రాలేదనీ.. అందుకే వామదేవుణ్ని వెంటబెట్టుకొని పొమ్మన్నది సిరిసత్తి. ఆ రెండవ యువకుడే వామదేవుడు. "మిత్రమా! నీవేమైనా అను. రెండు పొరపాట్లు చేసినావు" గుర్రం జీను లోనుంచి మట్టి పాత్రలో ఉన్న నీళు తీసుకొని తాగబోతూ అన్నాడు వామదేవుడు.

"రెండా! ఏమిటవి?" అడిగినాడు జయసేనుడు.

"మొదటిది.. ఈ అర్ధరాత్రి ప్రయాణం. రెండవది.. మాటమాత్రమైనా నీ భార్య రోహకు ఈ విషయం చెప్పకుండా రావడం" స్నేహ ధర్మంగా జయసేనుని తప్పులను ప్రకటించినాడు వామదేవుడు. ఒక్క క్షణం ఆలోచించి, ఈ విధంగా జవాబు ఇచ్చినాడు జయసేనుడు. "నీవు నా మేలుకోరేవాడవు. నీ మాటలను నేను తప్పు పట్టను కానీ, నేను ఉన్న పరిస్థితిలో ఈ రెండూ తప్పలేదు. నాయన గారికి సంబంధించిన సమాచారం ఎంత తొందరగా తెలుసుకుంటే అంత మంచిది. ఆయన కళింగలో ఏ పరిస్థితుల్లో ఉన్నాడో! పోటిసునికి ఎటువంటి ఉపద్రవం సంభవించిందో! సాధ్యమైనంత తొందరగా తెలుసుకోవడం కొడుకుగా, ఒక యజమానిగా నా బాధ్యత. ఈ విషయం గురించి అక్కడ మల్లగుల్లాలు పడుతూ కూర్చోవడం కంటే బయలుదేరితే సగం ప్రయాణమైనా పూర్తి అవుతుంది కదా! అందుకే రాత్రి అయినా, తప్పనిసరిగా ప్రయాణమైనాను" "మరి ఈ విషయం నీ భార్యకు ఎందుకు చెప్పలేదు?" వామదేవుడు అడిగిన ప్రశ్నకు వెంటనే జవాబు చెప్పలేదు జయసేనుడు. "ఇట్లా రా!" అంటూ స్నేహితుడిని చేరువలో ఉన్న బండరాళ్ల మీదికి తీసుకొని పోయినాడు. అక్కడ కూర్చొని కృష్ణ వైపు చూస్తే ఎంతో అద్భుతంగా ఉన్నది. మబ్బులు లేని ఆకాశంలో సగం చంద్రుడు పూర్ణశక్తితో ప్రకాశిస్తున్నాడు. పడమటి కనుమల వైపు వెళు తున్న అతని కిరణాలతో కృష్ణ వెండి వెలుగులతో మిలమిలలాడుతున్నది. తన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఆకాశంలోకి చూస్తున్న మిత్రునితో వామదేవుడు.. ఎందు కాకాశ మందున్న చందురుడిని చూసి లోలోన నింతగా చొక్కుటిట్లు? ఇంట చందమామను మించు నింతి సొగసు కాదనక వచ్చుటిది ఏమి కర్మఫలము (ఆకాశంలోని చంద్రుడిని చూస్తూ లోలోన ఇంతగా బాధపడతావ్ ఎందుకు? ఇంటిలో చందమామను మించిన అందగత్తెను వదిలి వచ్చి, ఈ విధంగా చింతించడం నీవు చేజేతులా చేసుకున్నదే! కర్మఫలం అంటే ఇదే మరి!)" అన్నాడు. వెంటనే కన్నీళు తుడుచుకొని.. "నాయన గారు ఇంటికి చేరుకోని విషయం నన్ను అక్కడ నిలువనీయడం లేదు దేవా! మనసులో ఇంత ఆందోళన పెట్టుకొని మగువతో సుఖించగలనా? ఆమెను నేనెంతగా ప్రేమిస్తున్నానో నీకు తెలుసు. ఒక్కసారి ఆమె కౌగిలిలో కరిగితే నా కర్తవ్యం పట్ల కూడా నేను శ్రద్ధ చూపలేనేమో!" అన్నాడు జయ. జీవితం పట్ల, భార్య పట్ల ఇంత స్పష్టత కలిగిన మిత్రుణ్ని చూసి గర్వంగా అనిపించింది వామదేవునికి. కానీ, కాలం వాళ్లని ఎక్కడికి గుంజుకొని పోతున్నదో ఎవరికి ఎరుక! రాయహత్థి అనుమానాన్ని వెంటనే నివృత్తి చేసినాడు పోటిసుడు. "అమ్మా! చంద్రహత్థి అంటే నాకు ప్రాణం!" ఆ మాట వినగానే చంద్రహత్థి ఆనంద బాష్పాలతో కన్నీటి ముద్దయిపోయింది. ఆ రోజు నుంచి వాళ్లిద్దరూ ఒకరి లోకం మరొకరైనారు. గూడెంలో కూడా అందరూ.. ప్రాణాలకు తెగించి తమ ఊరి ఆడబిడ్డల మానప్రాణాలను కాపాడిన మహావీరుడని ప్రతి ఒక్కరూ పోటిసుణ్ని అభిమానించ సాగినారు. వైద్యుడు చెప్పిన దానికంటే వేగంగా పోటిసుని ఆరోగ్యం మెరుగుపడుతున్నది. చంద్రహత్థి ప్రేమ కూడా దానికి తోడైంది. మానసిక ఆరోగ్యం శారీరక రుగ్మతను తొలగించడంలో మరింత చురుగ్గా పనిచేస్తుంది. ఇప్పుడు లేచి కర్ర సాయంతో నడవగలుగుతున్నాడు. ఒకరోజు రాయవగ్గ దంపతులు పనిమీద పొరుగూరు వెళ్లినారు. ఆరోజు చంద్రహత్థి ఎప్పటికంటే అందంగా తయారై వచ్చింది. కన్నార్పకుండా చూస్తున్నాడు పోటీసుడు. ఎక్కడెక్క డతడు చక్కగా జూచున అక్కడక్కడొడలు నదియు దాచు దాచుకొనును గాని దానినే అతడును చూడ గోరును మనసున దృఢముగ (అతను తన శరీరంలోని ఏఏ భాగాలను చూస్తున్నాడో గమనించి, ఆయా భాగాలను దాచుకునే ప్రయత్నం చేస్తున్నదామె. కానీ.. అతను అలాగే చూడాలని దాని మనసు కోరుకుంటున్నది) చంద్రహత్థి అవస్థను గమనించి, కళ్లతోనే దగ్గరికి రమ్మని సైగ చేసినాడు పోటిసుడు. 'ఎందుకు?' అన్నట్లు మొఖం పెట్టి, ఆ వెంటనే దగ్గరగా వచ్చి కూర్చున్నది చంద్రహత్థి. అతను నులక మంచం మీద కాళ్లు కిందికి వేసి కూర్చున్నాడు. ఆమె ఆ రెండు కాళ్ల నడుమ నేల మీద కూర్చుని, అతని మోకాలి మీద తన మోచేతిని ఆనించి అతని ముఖంలోకి చూసింది. అతను ఆమె ముఖాన్ని తన రెండు చేతుల్లోకి తీసుకొని, ఎర్రని ఆమె పెదవులను అందుకోబోయినాడు. ఠక్కున లేచి, దూరంగా పరిగెత్తింది నవ్వుతూ. "నేను నీ వెంట పరుగెత్తలేననే కదా.. దూరంగా పోతున్నావ్!" తన నిస్సహాయతను గుర్తు చేసుకుంటూ, దిగులుగా అన్నాడు పోటిసుడు. అది అర్థం కాగానే, అంతే వేగంగా వెనక్కి వచ్చి, తనే మృదువుగా బుగ్గన ముద్దు ఇచ్చింది చంద్రహత్థి. "మహావీరా! ఈ చంద్ర బతుకు నీకోసం! బతుకంతా నీకోసమే!!" అన్నది ఆర్ద్రంగా. "చంద్రా! అట్లా బయటికి పోవాలని ఉన్నది. తోడుగా నువ్వు వస్తావా?" ప్రేమగా అడిగినాడు పోటిసుడు, కర్రను చేతిలోకి తీసుకుంటూ. "వద్దు!" అన్నది చంద్రహత్థి. "వద్దా?" ఆశ్చర్యంగా అన్నాడు పోటిసుడు.. "ఎందుకు?" "నేను వద్దన్నది బయటికి పోవడానికి కాదు! ఈ కర్రను!" అంటూ చేతి ఊతకర్రను లాక్కొని పక్కన పెట్టేసి, "నేనే నీకు ఊతగా ఉండగా ఇక ఈ కర్రతో పనేముంది?" అంటూ నవ్వుతూ.. అతని చేతిని తన భుజాల చుట్టూ వేయించుకొని, అతని నడుము చుట్టూ చేయి వేసి బయటికి నడిపించింది. ఆ ప్రయాణం వాళ్ల జీవితం మీద తీవ్ర ప్రభావం చూపగలదని ఆ క్షణంలో వాళ్లకు తెలియదు. "చెల్లీ! పువ్వులను ఇట్లా పెట్టుకుంటే బాగున్నదా?" తెల్లని చీరను బిగుతుగా చుట్టుకొని, బారెడు మల్లెపూలను సిగలో తురుముకొని అలసుద్దికి చూపిస్తూ అన్నది రోహ. "ఇట్లా కాదు గానీ, అరగడియలో ఈ అపరంజి బొమ్మను సింగారాల చందమామగా మార్చేస్తాను రాణి గారూ!" అన్నది ఉత్సాహంగా అలసుద్ది. "ఏయ్! మళ్లా అట్లానే పిలుస్తావేందే? నేను ఎంతో ప్రేమతో నిన్ను చెల్లీ అంటుంటే.. నీవు నన్ను పరాయి దానిలా 'రాణి గారూ!' అంటావేంది?" ముద్దుగా మందలించింది రోహ.

### తన తప్పు గ్రహించి రెట్టించిన ఆనందంతో..

"తప్పయి పోయింది మహారాణీ! ఇకపై మనం ఇద్దరమే ఉన్నప్పుడు మాత్రం నిన్ను 'అక్కా!' అనే పిలుస్తాను. నాకు అక్కలు కూడా ఎవరూ లేరు. దేవుడిచ్చిన ఈ రోహమ్మగారు తప్ప!" అంది ధైర్యం కూడగట్టుకుంటూ. "ఊc%ొ% ఇప్పుడు నిజంగా నా చెల్లెలివి అనిపించుకున్నావ్! మాట తప్పితే ఇక మాటలుండవు. చెవి మెలిపెట్టి, చెంప మీద ఒక్కటిస్తా!" అన్నది నవ్వుతూ. అంతలో అణులచ్చి అనే వృద్ధపరిచారిక వాళ్ల మందిరంలోకి వచ్చింది చొరవగా. "ఏందే ఆ ఇకయికలు? ఎక్కడ ఉండాల్సిన దానివి అక్కడ ఉండు! రాచనగరి మర్యాదలు నీకు తెలియవా?" గట్టిగా అలసుద్దిని మందలించి.. "చిన్న రాజావారు ఈ సాయంత్రమే కళింగదేశానికి వెళ్లినారు. ఎప్పుడు వస్తారో తెలవదు!" అని చెప్పి.. అంతే వేగంగా వెళ్లిపోయింది. రోహ కాళ్ల కింద నేల కదిలినట్లయింది.

# నమ్మించీ.. నయవంచన చేసి!



'బాగా నమ్మిస్తేనే మోసం చేయడం అల్కగైతది. నమ్మకమనేది లేకపోతే మోసమనేదే ఉండదు' అని గతంలో రేవంత్ రెడ్డి చెప్పినట్టుగానే ఇప్పుడు ఆచరించి చూపిస్తున్నాడు. అందులో భాగంగానే మాయమాటలు చెప్పిన రేవంత్ రెడ్డి బీసీలను నమ్మించి నట్టేట ముంచారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ గారడీ విద్యలు ప్రదర్శించిన ఆయన నేడు తడిగుడ్డతో బీసీ ప్రజల గొంతు కోశారు. కులగణన, సర్వేలు, కోటా కోసం నివేదికలు, అసెంబ్లీలో బిల్లులు, ఢిల్లీలో ధర్నాలు, ఆర్డినెన్స్‌లు, జీవోలు అంటూ వెనుకబడిన వర్గాలను మైమరిపించి, ఆశలు కల్పించిన ఆయన ఆఖరికి బీసీలకు వెన్నుపోటు పొడిచారు. బడుగులకు విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మొదటి నుంచి ఊదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ చివరికి తన రెండు చేతులూ ఎత్తేసింది. పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం కాదు కదా, కనీసం 20 శాతం కూడా రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యాన్ని తెలియజేస్తున్నది. వెనుకబడిన వర్గాలకు ఇచ్చిన మాటను మంట గలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని నలుగురిలో నవ్వుల పాల్జేసింది. ఢిల్లీలో కాంగ్రెస్ పాలకులు చేసిన ధర్నాల డ్రామా వట్టిదేనని తేటతెల్లమైంది. సర్వే, అసెంబ్లీలో బిల్లులు, జీవోలు, ఆర్డినెన్స్‌ల పేరుతో గత రెండేండ్లుగా రేవంత్ ప్రభుత్వం ఆడిన నాటకం బట్టబయలైంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు 42 శాతం రిజర్వేషన్లు, బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ బడుగుల ఓట్లను కొల్లగొట్టింది. తాము అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోపే కులగణన జరిపి, సమగ్ర సర్వే చేసి, బీసీల సామాజిక ఆర్థిక స్థితిగతుల లెక్కలు తీసి, చట్టబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కామారెడ్డి వేదికగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ డిక్లరేషన్ అట్టహాసంగా విడుదల చేశారు. కానీ, ఈ హామీని నెరవేర్చడం కంటే ఎగ్గొట్టడంపైనే రేవంత్ ప్రభుత్వం ఆది నుంచి ఎక్కువగా ఆసక్తి కనబరిచింది. తీరా రెండేండ్ల విలువైన సమయాన్ని వృథా చేసి ఇప్పుడు 'మేము మా శాయశక్తులా ప్రయత్నించాం. కానీ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించలేకపోయాం' అని చెప్పడం శోచనీయం. ఇదిలా ఉంటే పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం, మళ్లీ మాకే ఓట్లు వేయండి అని అడగడం సిగ్గుచేటు. పైగా స్థానిక ఎన్నికలు నిర్వహించకుంటే ఆర్థికసంఘం నిధులు కోల్పోయే ప్రమాదం ఉన్నదని చెప్పడం విడ్డూరం. బీసీల ఆత్మగౌరవం కంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆర్థిక సంఘం విడుదల చేసే నిధులు ఎక్కువయ్యాయా? వాస్తవానికి రేవంత్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తాము అనుకున్నది సాధించింది. బీసీలను మోసం చేయాలనుకున్నది, చేసింది. బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా అడ్డుకోవడంలో విజయం సాధించింది. గతంలో ఉన్న రిజర్వేషన్లు కూడా దక్కకుండా చేయడంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ విజయవంతమైంది. రాష్ట్రంలో 12,735 గ్రామపంచాయతీలున్నాయి. వీటిలో మా బీఆర్ఎస్ ప్రభుత్వం 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 23 శాతం సీట్లను బీసీలకు కేటాయించింది. ఈ లెక్కన 2,404 గ్రామపంచాయతీలు బీసీలకు దక్కాయి. ఈసారి రాష్ట్రంలో 48 గ్రామపంచాయతీలు పెరిగాయి. అయినప్పటికీ బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన సీట్లు 2,176 మాత్రమే. గతంతో పోలిస్తే 228 గ్రామపంచాయతీలు బీసీలు కోల్పోయారు. మొత్తంగా చూసుకుంటే వెనుకబడిన వర్గాలకు 17 శాతం మాత్రమే రిజర్వేషన్లు దక్కాయి.

ఇక జిల్లాల వారీగా చూసుకుంటే పరిస్థితి మరింత దారుణంగా ఉన్నది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సొంత జిల్లా ములుగులో బీసీలకు 3 శాతం రిజర్వేషన్లు మాత్రమే దక్కడం గమనార్హం. మహబూబాబాద్‌లో 3 శాతం, ఆదిలాబాద్‌లో 4 శాతం, ఆసిఫాబాద్‌లో 5 శాతం, మంచిర్యాలలో 7 శాతం, ఉప ముఖ్యమంత్రి సొంత జిల్లా ఖమ్మంలో 9 శాతం రిజర్వేషన్లు మాత్రమే రేవంత్ ప్రభుత్వం కల్పించింది. సీఎం రేవంత్ సొంత జిల్లా వికారాబాద్‌లో 18 శాతం రిజర్వేషన్లు మాత్రమే బీసీలకు దక్కాయి. ఇక బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి జిల్లాలో 23 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. అయితే, ఈ జిల్లాలో గతంతో పోలిస్తే 8 గ్రామ పంచాయతీలు బీసీలకు తక్కువగా కేటాయించడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా 7 జిల్లాల్లో బీసీలకు 10 శాతం కంటే తక్కువ రిజర్వేషన్లు దక్కాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అయితే మరి దారుణం. ఒక్క స్థానం కూడా బీసీలకు కేటాయించలేదు. అంతేకాదు, రాష్ట్రంలోని 27 మండలాల్లో బీసీలకు ఒక్క స్థానం కూడా ఇవ్వలేదు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సొంత జిల్లాలోని కన్నాయిగూడెం, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నియోజవర్గంలోని పాలకవీడు మండలంలో ఒక స్థానం కూడా బీసీలకు కేటాయించకపోవడం మా బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తున్నది. రేవంత్ ప్రభుత్వం రూల్ ఆఫ్ రిజర్వేషన్ తుంగలో తొక్కడంతో బీసీలకు అన్యాయం జరిగింది. దీన్నిబట్టి వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం ఇష్టం లేదని అర్థమవుతున్నది.

## వందే భారత్ కలర్ ముద్రతో రూ.100 కాయిన్! సొంతం చేసుకున్న ఆంధ్రా వాసి




భారత విద్యుత్ రైళ్ల శతాబ్దిని పురస్కరించుకుని కేంద్రం రూ.100 స్మారక నాణెం విడుదల చేసింది. 1925లో తొలి విద్యుత్ రైలు ప్రయాణానికి వంద ఏళ్లు పూర్తయ్యాయి. వందేభారత్ రైలు చిత్రంతో రూపొందించిన ఈ అరుదైన నాణెం సేకరణకారుల్లో విశేష ఆసక్తి రేపుతోంది. దేశంలో విద్యుత్ రైళ్ల శతాబ్దిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రత్యేక రంగుల స్మారక నాణెం సేకరణకారుల్లో విశేష ఆసక్తిని రేపుతోంది. భారత రైల్వే చరిత్రలో కీలక మైలురాయిగా భావించే ఈ సందర్భంగా విడుదలైన రూ.100 నాణెం అరుదైన అసెట్‌గా మారుతోంది. ముఖ్యంగా ఆధునిక ఇండియన్ రైల్వేస్ పురోగతికి ప్రతీకగా భావించే వందేభారత్ రైలు చిత్రంతో రూపుదిద్దుకోవడం దీనికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారతదేశంలో తొలి విద్యుత్ రైలు 1925 ఫిబ్రవరి 3న అప్పటి బాంబేలో విక్టోరియా టెర్మినస్ నుంచి కుర్లా వరకు ప్రారంభమైంది. ఆ ప్రయాణంతో భారత రైల్వే ఆధునికీకరణకు నాంది పలికింది. అప్పటి నుంచి విద్యుతీకరణ వేగంగా విస్తరించి, నేటికి దేశవ్యాప్తంగా వేల కిలోమీటర్ల రైల్వే మార్గాలు విద్యుతీకరణ పొందాయి. ప్రస్తుతం భారత రైల్వే ప్రపంచంలోనే అతిపెద్ద నెట్‌వర్క్‌లలో ఒకటిగా నిలిచింది. ఈ చారిత్రక ఘట్టానికి 100 సంవత్సరాలు పూర్తవడంతో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూ.100 విలువ గల ప్రత్యేక నాణెం విడుదలైంది. 35 గ్రాముల బరువు గల ఈ నాణెంలో 50 శాతం వెండి, 40 శాతం రాగి, 5 శాతం నికెల్, 5 శాతం జింక్ మిశ్రమం ఉంది. ముందుభాగంలో రంగుల్లో మెరిసే వందేభారత్ రైలు ప్రతిరూపం ఉండగా, వెనుక భాగంలో అశోక స్థంభం ముద్రించారు. సాధారణ చలామణి కోసం కాకుండా పరిమిత సంఖ్యలో కలెక్టర్ల కోసం మాత్రమే ఈ నాణేలను విడుదల చేయడం విశేషం. ఫేస్ విలువ రూ.100 అయినప్పటికీ, వెండి మిశ్రమం, మింటింగ్ వ్యయాల కారణంగా అధికారిక ధర రూ.8,000కు పైగా నిర్ణయించారు. రైల్వే అభివృద్ధికి ప్రతీకగా నిలిచిన ఈ స్మారక నాణెం భవిష్యత్తులో మరింత విలువ పొందే అవకాశం ఉందని నాణేల సేకరణకారులు భావిస్తున్నారు. ఈ నాణెన్ని ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా ఏఎస్‌పేట మండలం అనుమసముద్రం గ్రామానికి చెందిన నాణేల సేకర్త మహ్మద్ వాయిజ్ ఆన్‌లైన్‌లో జనవరి 13న రూ.8,072లకు కొనుగోలు చేశారు. శనివారం ఆయనకు కోల్‌కతా మింట్ నుంచి నాణెం అందింది.

## బంగారం ధరలు పరుగులు..

## కారణం చెప్పేసిన నిర్మలా సీతారామన్.. రీజన్ ఏంటంటే..?

దేశంలో బంగారం, వెండి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. పెళ్లిళ్ల సీజన్ డిమాండ్, అంతర్జాతీయ సంక్షోభ పరిస్థితుల క్రమంలో పసిడి ధరలు అమాంతం పెరుగుతున్నాయి. మొన్నటివరకు ధరలు తగ్గగా.. ఇప్పుడు మళ్లీ పెరుగుతున్నాయి. దీంతో బంగారం ధరలు పెరగడంపై కేంద్రం ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయంగా అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు, ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లలో కోత విధించనుందనే వార్తల క్రమంలో పసిడి ధరలు మళ్లీ ఎగిసిపడ్డాయి. సోమవారం గోల్డ్, సిల్వర్ రేట్లు ఒక్కసారిగా పెరిగాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బంగారం రేట్లు పెరుగుతున్నట్లు మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులు బంగారు నిల్వలను పెంచుకుంటున్నాయి. ఇది కూడా పసిడి ధరల పెరుగుదలకు కారణమవుతోంది. ఈ క్రమంలో బంగారం ధరలపై పెరుగుదలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు.




**కారణం చెప్పిన నిర్మలమ్మ**

బంగారం ధరలు పెరగడానికి నిర్మలా సీతారామన్ కారణం చెప్పేశారు. కేంద్ర బ్యాంకులు గోల్డ్‌ను పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తుండటమే ధరల పెరుగుదలకు కారణంగా తెలిపారు. ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉంచుకునేందుకు కేంద్ర బ్యాంకులు బంగారాన్ని భారీగా కొనుగోలు చేస్తున్నాయి. దీని కారణంగానే పెరుగుతున్నట్లు ఆమె తెలిపారు. అలాగే పండుగ సమయాలు, పెళ్లిళ్ల సీజన్ వల్ల డిమాండ్ పెరగడం కూడా ధరల పెరుగుదలకు కారణమని తెలిపారు. అటు పసిడి ధరల పెరుగుదలను కేంద్రం నిశితంగా పరిశీలిస్తోందని, ఆర్బీఐ కూడా పర్యవేక్షిస్తోందని తెలిపారు. బంగారం దిగుమతులు ఆందోళకర స్థాయిలో లేవని, ఆర్బీఐ నిరంతరం పరిశీలిస్తోందని అన్నారు. కరెంట్ ఖాతా లోటు నిర్వహించదగ్గ స్థాయిలోనే ఉందని పేర్కొన్నారు. కొన్ని పరిమితుల్ని అధిగమించినట్లేనని పేర్కొన్నారు.

**రూ.2 వేలు పెరిగిన బంగారం**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా పలు దేశాలపై 15 శాతం సుంకాలు విధించారు. దీని వల్ల బంగారం రేట్లపై ప్రభావితం చూపిస్తున్నాయి. అటు హైదరాబాద్‌లో సోమవారం 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,61,350 వద్ద కొనసాగుతోంది. నిన్నటితో పోలిస్తే రూ.2 వేలు పెరిగింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,47,900 వద్ద ట్రేడవుతోంది. నిన్నటితో పోలిస్తే రూ.1900 మేర పెరిగింది. అటు విజయవాడ, విశాఖపట్నంలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక చెన్నైలో రూ.1.62 లక్షల వద్ద బంగారం కొనసాగుతోంది. పెళ్లిళ్ల సీజన్ వేళ బంగారం ధరలు పెరగడం కొనుగోలుదారులకు పెద్ద భారంగా మారింది. పెళ్లిళ్ల సమయంలో బంగారానికి డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. వధూవరులు కానుకగా ఇచ్చి పుచ్చుకోవడం జరుగుతుంది. అటు వెండి ధరలు ఒకేసారి రూ.10 వేలు పెరిగాయి. నిన్న రూ.2.90 లక్షలుగా ఉండగా.. ఇవాళ రూ.3 లక్షల మార్క్‌కు చేరుకున్నాయి.

## తుఫాను హెచ్చరిక.. అన్ని విమానాలు రద్దు చేసిన ఎయిర్ ఇండియా!




అమెరికా తూర్పు తీరాన్ని తాకిన భారీ శీతాకాల తుఫాను కారణంగా, ఎయిర్ ఇండియా న్యూయార్క్, న్యూవార్క్‌లకు ఫిబ్రవరి 23న బయలుదేరాల్సిన అన్ని విమానాలను రద్దు చేసింది. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు. భారీ మంచు, బలమైన గాలులు, విద్యుత్ అంతరాయాల హెచ్చరికలు జారీ అయ్యాయి. అమెరికా తూర్పు తీరాన్ని భారీ శీతాకాల తుఫాను ముంచెత్తుతుందనే అంచనాల నేపథ్యంలో ప్రయాణికులు, సిబ్బంది భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఫిబ్రవరి 23 (సోమవారం)న న్యూయార్క్, న్యూవార్క్‌కు బయలుదేరే అన్ని విమానాలను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. కీలక కేంద్రాలపై 1-2 అడుగుల (30-61 సెం.మీ) వరకు భారీ మంచు కురుస్తున్నందున, ఆదివారం నుండి సోమవారం వరకు కార్యకలాపాలకు ముప్పు వాటిల్లుతున్నందున ఈ నిర్ణయం తీసుకుంది. గందరగోళాన్ని తగ్గించడానికి ఎయిర్‌లైన్ ప్రయత్నిస్తున్నందున, ప్రభావిత ప్రయాణీకులకు రీబుకింగ్ ఎంపికలు, వాపసులతో సహా పూర్తి మద్దతు లభిస్తుంది.

**మంచు తుఫాను హెచ్చరిక**

మేరీల్యాండ్ నుండి మసాచుసెట్స్ వరకు విస్తరించి ఉన్న మంచు తుఫాను హెచ్చరికలను నేషనల్ వెదర్ సర్వీస్ జారీ చేసింది, ఇది న్యూయార్క్ నగరం, లాంగ్ ఐలాండ్, బోస్టన్ మరియు అంతకు మించి ప్రాంతాలను ముంచెత్తింది. వాతావరణ అంచనా కేంద్రం నుండి వాతావరణ శాస్త్రవేత్త కోడి స్నెల్ దీనిని అసాధారణ పవర్‌హౌస్ అని పిలిచారు. సంవత్సరాలలో కనిపించని అరుదైన, విస్తారమైన నార్ ఈస్టర్ -- తుఫాను గాలులు, గుడ్డి మంచు, క్షీణించిన దృశ్యమానత ప్రయాణాన్ని దూషించేలా ఉన్నాయి. విద్యుత్తు అంతరాయాలు, పడిపోయిన చెట్లు, దాదాపు అసాధ్యమైన రహదారి పరిస్థితులు, అట్లాంటిక్ మార్గాల్లో అలల అంతరాయాల గురించి అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌లకు వెళ్లే ముందు రియల్ టైమ్ అప్‌డేట్‌ల కోసం ఎయిర్ ఇండియా వెబ్‌సైట్‌ను తనిఖీ చేయండి లేదా 24/7 హెల్ప్‌లైన్‌లకు (o91 1169329333 లేదా o91 1169329999) కాల్ చేయండి. 3,000 కంటే ఎక్కువ ముందస్తు రద్దుల మధ్య నాక్-ఆన్ జాప్యాలు వారం మధ్యలో కొనసాగే అవకాశం ఉన్నందున, క్యారియర్ నిరంతరం పర్యవేక్షణను కోరుతోంది. ఈ తుఫాను ఇటీవలి జ్ఞాపకాలలో తూర్పు తీరంలో అత్యంత తీవ్రమైన తుఫానులలో ఒకటిగా ఉంది, అస్థిర వాతావరణ యుగంలో విమానయాన సంస్థలు తీసుకున్న దూకుడు జాగ్రత్తలను ఇది నొక్కి చెబుతుంది.

## రియల్టర్లు, బిల్డర్లకు బిగ్‌షాక్.. RERA రద్దు? సుప్రీం కోర్టు సంచలన కామెంట్స్

భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని సుప్రీంకోర్టు రెరా పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది, అవసరమైతే రద్దు చేయమని సూచించింది. రెరా ఉద్దేశ్యం కొనుగోలుదారుల రక్షణే అయినా, అమలు లోపాలు దాని ప్రభావాన్ని తగ్గించాయి. చట్టాన్ని బలోపేతం చేయాలా, రద్దు చేయాలా అనే చర్చ రియల్ ఎస్టేట్ రంగంలో కీలకమైంది. రియల్ ఎస్టేట్ రంగంపై కీలక వ్యాఖ్యలు చేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని బెంచ్, రెరా పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఒక కేసు విచారణ సందర్భంగా రెరా సంస్థను ఎవరి కోసం సృష్టించారో రాష్ట్రాలు ఆలోచించాలి. ఇది డిఫాల్ట్‌గా బిల్డర్లకే సౌకర్యాలు కల్పిస్తోంది. అవసరమైతే ఈ సంస్థను రద్దు చేయడమే మంచిది అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలు రియల్ ఎస్టేట్ (నియంత్రణ, అభివృద్ధి) చట్టం 2016 అమలు పై దేశవ్యాప్తంగా కొత్త చర్చకు దారి తీశాయి. నిపుణుల వివరాల ప్రకారం =ఋశ్రీ జుర్ఖ్వ (Regulation and Developmeñ) Actను 2016లో రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత తీసుకురావడానికి ప్రవేశపెట్టారు. అప్పటివరకు ఈ రంగం అధికంగా నియంత్రణ లేకుండా నడిచేది. ప్రాజెక్ట్ ఆలస్యాలు, ఏకపక్ష ఒప్పందాలు, కొనుగోలుదారుల డబ్బు చిక్కుకుపోవడం వంటి సమస్యలు విస్తృతంగా ఉండేవి. కొనుగోలుదారులకు త్వరిత పరిష్కారం అందించడమే ప్రధాన లక్ష్యంగా నిపుణులు చెబుతున్నారు. చట్టపరంగా చూస్తే డెవలపర్లపై కఠిన నిబంధనలు పెట్టబడినట్లు నిపుణులు సూచిస్తున్నారు. ప్రాజెక్ట్ తప్పనిసరి నమోదు, కస్టమర్ డబ్బులో 70 శాతం ఎస్క్రో ఖాతాలో జమ, నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రాజెక్ట్ విలువలో 10 శాతం వరకు జరిమానా, తీవ్ర ఉల్లంఘనలకు జైలు శిక్ష వంటి కఠిన నిబంధనలు ఇందులో ఉన్నాయి. దేశవ్యాప్తంగా లక్షకు పైగా ఫిర్యాదులు నమోదై, వాటిలో గణనీయమైనవి పరిష్కారమయ్యాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. అయితే సమస్య చట్టంలో కాకుండా అమలులో ఉందని నిపుణులు వాదిస్తున్నారు. రాష్ట్రాల వారీగా అమలు నాణ్యతలో భారీ తేడాలు, అధికారుల ఖాళీలు, ఆర్డర్ల అమలులో ఆలస్యం, దివాలా చట్టంతో ఓవర్‌ల్యాప్ వంటి అంశాలు ప్రభావాన్ని తగ్గించాయని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా కు స్వయంచాలక రికవరీ అధికారాలు లేకపోవడం ప్రధాన బలహీనతగా భావిస్తున్నారు. రద్దు పరిష్కారం కాదని, బదులుగా అమలు వ్యవస్థను బలోపేతం చేయాలని పరిశ్రమ నిపుణులు సూచిస్తున్నారు.




### ఐఫోన్ యూజర్లకు గుడ్‌న్యూస్..

## త్వరలో iOS 26.3.1 అప్‌డేట్!



Apple iOS 26.3.1 అప్‌డేట్ త్వరలో విడుదల కానుంది. ఇది ప్రధానంగా బగ్ పరిష్కారాలు, భద్రతా ప్యాచ్‌లపై దృష్టి సారించి, ఐఫోన్ పనితీరును స్థిరంగా ఉంచుతుంది. మార్చిలో రాబోయే ఆపిల్ ఉత్పత్తుల ప్రకటనలకు (కొత్త మ్యాక్‌బుక్స్, ఐప్యాడ్‌లు వంటివి) ముందు ఈ అప్‌డేట్ కీలకమైనది. మార్చి ప్రారంభంలో రాబోయే ఉత్పత్తి ప్రకటనలకు సన్నాహాలు చేస్తున్న సమయంలో ాజూజూశ్రీవ మరో ఐఫోన్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను సిద్ధం చేస్తోంది. టెక్ వర్గాల సమాచారం ప్రకారం.. కంపెనీ ఋూ 26.3.1 ఇంటర్నల్ టెస్టులు ప్రారంభించింది. ఈ అప్‌డేట్ త్వరలో వినియోగదారులకు అందుబాటులోకి వచ్చే అవకాశముందని సంకేతాలు కనిపిస్తున్నాయి. మాక్‌రూమర్స్ సందర్శకుల లాగ్‌లలో కనిపించిన డేటా ఆధారంగా ఈ సమాచారం వెలుగులోకి వచ్చింది. సాధారణంగా ఇటువంటి పరీక్షలు పబ్లిక్ లాగ్‌లలో కనిపించిన తర్వాత, చిన్న వ్యవధిలోనే అప్‌డేట్ విడుదల అవుతుంది. దీంతో రాబోయే రెండు వారాల్లో ఋూ 26.3.1 విడుదలయ్యే అవకాశం ఉందని టెక్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అప్‌డేట్ ప్రధానంగా చిన్న విడుదలగా ఉండనుంది. కొత్త ఫీచర్ల కంటే బగ్ పరిష్కారాలు, భద్రతా ప్యాచ్‌లపై ఎక్కువ దృష్టి సారించే అవకాశం ఉంది. ఈ నెల ప్రారంభంలో విడుదలైన ఋూ 26.3, మార్చి చివరలో లేదా ఏప్రిల్ ప్రారంభంలో వచ్చే భారీ ఋూ 26.4 అప్‌డేట్ మధ్య ఈ వెర్షన్ నిలుస్తుంది. అయితే ఋూ 26.4లో ాజూజూశ్రీవ వీబంఱఎ, పాడ్‌కాస్ట్‌లు, కార్‌ప్లే వంటి సేవల్లో పెద్ద మార్పులు వచ్చే అవకాశం ఉందని అంచనా. దీనితో పోలిస్తే ఋూ 26.3.1 ఐఫోన్‌ల పనితీరును స్థిరంగా ఉంచే నిర్వహణ అప్‌డేట్‌గా భావిస్తున్నారు. గత నెలలో కూడా ఆపిల్ ఇదే విధానాన్ని అనుసరించింది. ఋూ 26.2.1 ద్వారా బగ్ ఫిక్స్‌లు అందించడంతో పాటు రెండో తరం ఎయిర్‌ట్యాగ్‌కు మద్దతు జోడించింది. అదే తరహాలో ఋూ 26.3.1లో కూడా త్వరలో విడుదల కానున్న కొత్త ప్రొడక్ట్స్‌కు ఇంటర్నల్ సపోర్ట్ ఉండొచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై కంపెనీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఇక మార్చి 2 నుంచి 4 వరకు మూడు రోజులపాటు ఆపిల్ పలు ప్రకటనలు చేయనున్నట్లు సమాచారం. సంప్రదాయ కీనోట్‌కు బదులుగా న్యూయార్క్, లండన్, షాంఘైలలో జరిగే "ఆపిల్ ఎక్స్‌పీరియన్స్" కార్యక్రమంలో ఎంపిక చేసిన జర్నలిస్టులకు ప్రదర్శనలు ఇవ్వనుంది. Mark Gurman తెలిపిన వివరాల ప్రకారం రాబోయే ప్రకటనల్లో హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, చిప్‌లతో కలిపి కనీసం ఐదు కొత్త ఉత్పత్తులు ఉండే అవకాశం ఉంది. కొత్త తక్కువ ధర మ్యాక్‌బుక్, అప్డేటెడ్ మ్యాక్‌బుక్ ఎయిర్, మ్యాక్‌బుక్ ప్రో మోడళ్లు, రిఫ్రెష్ ఐప్యాడ్‌లు, కొత్త స్టూడియో డిస్ప్లే కూడా రావచ్చని అంచనా. మొత్తానికి, ఋూ 26.3.1 పెద్ద మార్పులు లేకపోయినా, కొత్త లాంచ్‌లకు ముందు ఐఫోన్‌లను స్థిరంగా ఉంచే కీలక అప్‌డేట్‌గా నిలవనుంది.

## అప్పుగా డబ్బులు ఇచ్చేటప్పుడు ఇది గుర్తు పెట్టుకోండి.. లేదంటే మీరు జైలుకే.!



అప్పుగా డబ్బు ఇచ్చేటప్పుడు జాగ్రత్త! రూ. 20,000 మించి నగదు రూపంలో అప్పు ఇస్తే, దాని ఆదాయ వనరు, పన్ను చెల్లింపుల వివరాలు కోర్టుకు సమర్పించాల్సి వస్తుంది. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, ఈ రుజువులు లేకపోతే చెక్ బౌన్స్ కేసులు కొట్టేస్తారు. అప్పు ఇచ్చే ముందు ఈ నిబంధనలను తప్పక గుర్తుంచుకోండి. సాధారణంగా ప్రజలు ఒకరికి డబ్బు అప్పుగా ఇచ్చినప్పుడు, తిరిగి చెల్లించని పక్షంలో చెక్ బౌన్స్ కేసు వేయవచ్చనే ఉద్దేశంతో ఒక ఖాళీ చెక్కును తీసుకుంటారు. అయితే, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఒక ముఖ్యమైన తీర్పు నగదు అప్పులకు సంబంధించిన నిబంధనలను స్పష్టం చేసింది. ఈ తీర్పు ప్రకారం, అప్పు ఇచ్చేటప్పుడు కొన్ని కీలక విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఒక సందర్భంలో, ఒక వ్యక్తి మరొకరికి పది లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చి, తిరిగి చెల్లించకపోవడంతో చెక్ బౌన్స్ కేసు వేశారు. అయితే, కోర్టు అప్పు తీసుకున్న వ్యక్తిని కాకుండా అప్పు ఇచ్చిన వ్యక్తిని పలు ప్రశ్నలు అడిగింది. అంత పెద్ద మొత్తాన్ని ఎలా ఇచ్చారు? అని అడిగినప్పుడు, అతను నగదు రూపంలో ఇచ్చానని బదులిచ్చాడు. అప్పుడు కోర్టు, ఆ నగదుకు ఆదాయ వనరు ఏమిటి, దానికి పన్ను చెల్లిస్తున్నారా లేదా అని అడిగింది. ఈ రెండు ప్రశ్నలకు అప్పు ఇచ్చిన వ్యక్తి సరైన సమాధానాలు ఇవ్వలేకపోవడంతో, కోర్టు ఆ కేసును కొట్టివేసింది. ఈ తీర్పు ద్వారా మీకు అర్థమైంది ఏంటంటే, ఎవరికైనా రూ. 20,000 కన్నా ఎక్కువ మొత్తాన్ని అప్పుగా ఇచ్చినప్పుడు, ఆ మొత్తానికి సంబంధించిన ఆదాయ వనరును కోర్టుకు తప్పనిసరిగా వివరించాల్సి ఉంటుంది. అంతేకాకుండా, ఆ ఆదాయంపై పన్ను చెల్లిస్తున్నారా లేదా అనే రుజువులను కూడా సమర్పించాలి. అందువల్ల, ఎవరికైనా డబ్బు అప్పు ఇచ్చే ముందు ఈ చట్టపరమైన నిబంధనలను గుర్తుంచుకోవడం, అనవసరమైన చిక్కులను నివారించడానికి సాధారణంగా డబ్బులు అప్పు ఇవ్వడం మానుకోవాలి.

## పెన్షనర్లకు గుడ్‌న్యూస్..! ఇక ఇంటి నుంచే ఆ సేవలు పొందే అవకాశం!




కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రకారం, గత 8-10 నెలల్లో కోటి మందికి పైగా పెన్షనర్లు తమ జీవిత ధృవీకరణ పత్రాలను డిజిటల్‌గా సమర్పించారు. పౌరులకు ప్రయోజనాలను అందించడానికి ప్రభుత్వం సాంకేతికతను ఉపయోగిస్తోంది. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ద్వారా పెన్షన్ దరఖాస్తు ప్రక్రియ సులభతరం చేయబడింది. గత 8-10 నెలల్లో దేశవ్యాప్తంగా కోటి మందికి పైగా పెన్షనర్లు తమ జీవిత ధృవీకరణ పత్రాలను డిజిటల్‌గా సమర్పించారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సోమవారం అన్నారు. పౌరులకు ప్రయోజనాలను అందించడానికి కేంద్ర ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని గరిష్టంగా ఉపయోగిస్తోందని సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి సింగ్ అన్నారు. ఇక్కడ జరిగిన పెన్షన్ సంబంధిత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో మల్టీ ఫారమ్‌లు, చీూజలతో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవడం చాలా కష్టమైన పని అని అన్నారు. ఈ రోజుల్లో ఒకే ఫారమ్ అవసరం, ప్రతిదీ ఆన్‌లైన్‌లో ఉంది. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ అటువంటి విప్లవాత్మక చర్య అని ఆయన చెప్పారు. గత 8-10 నెలల్లో 11.1 మిలియన్ల ముఖ గుర్తింపులు నిర్వహించబడ్డాయి. మోదీ ప్రభుత్వం ఎటువంటి కొత్త పెన్షన్ నియమాలను ప్రవేశపెట్టలేదని, బదులుగా పాత, వాడుకలో లేని వాటిని తొలగించిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 2014 కి ముందు ఈశాన్య ప్రాంతాన్ని చూసిన వారు ఈ ప్రాంతంలోని మార్పులను అర్థం చేసుకోగలరని ఆయన అన్నారు. ప్రజల మనస్తత్వం మారిపోయింది, యువకులు ఈ ప్రాంతం నుండి వలస వెళ్లడం ప్రారంభించారని ఆయన అన్నారు. పెన్షన్, పెన్షనర్ల సంక్షేమ శాఖ నిర్వహించిన 58వ ప్రీ-రిటైర్మెంట్ కౌన్సెలింగ్ (ూ=జ) వర్క్‌షాప్, పెన్షనర్ల అవగాహన కార్యక్రమం, బ్యాంకర్ల అవగాహన కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా బిజెపి లోక్‌సభ ఎంపీ దిలీప్ సైకియా మాట్లాడుతూ.. పెన్షనర్లు సమాజంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. సమాజానికి సుదీర్ఘ సేవ చేసిన తర్వాత వారు పదవీ విరమణ చేస్తారని ఆయన అన్నారు. చాలా మంది పదవీ విరమణ చేస్తారు, కానీ వారు ఎప్పుడూ అలసిపోరు. వారు ఎల్లప్పుడూ మాతృభూమికి సేవ చేయాలని కోరుకుంటారు. ముఖ్యంగా పెన్షనర్లు, వారి పెన్షన్లకు సంబంధించిన విషయాలలో వ్యవస్థను మెరుగుపరచడానికి గత 10 సంవత్సరాలలో చాలా పని జరిగిందని సైకియా పేర్కొన్నారు.



# చదువులో ఇద్దరూ ఇద్దరే

## విజయ్, రష్మికల డిగ్రీలపై సోషల్ మీడియా షేర్

టాలీవుడ్ ప్రేమజంట విజయ్ దేవరకొండ– రష్మిక మంధాన ఫిబ్రవరి 26న పెళ్లి బంధంలోకి అడుగు పెట్టబోతున్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ లో వీరి వివాహ వేడుకలు జరుగుతున్నాయి. ఇప్పటికే కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి ఈ జంట అక్కడికి చేరుకుంది. ఈ నేపథ్యంలో వీరిద్దరి వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా విద్యాభ్యాసానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమాల్లోకి రాకముందు విజయ్, రష్మిక ఇద్దరూ తమ చదువును పూర్తి చేసి తర్వాతే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. విజయ్ దేవరకొండ తొలుత హైదరాబాద్‌లోని లోకల్ స్కూల్‌లో చదివారు. ఆ తర్వాత పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి హయర్ సెకండరీ స్కూల్లో హాస్టల్‌లో ఉంటూ 10వ తరగతి వరకు చదివారు. అనంతరం హైదరాబాద్‌లోని లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్ పూర్తి చేశారు. తర్వాత హైదరాబాద్‌లోని భద్రుక కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో కామర్స్ డిగ్రీ చేశారు. డిగ్రీ పూర్తయ్యాకే సినిమా

రంగంలోకి అడుగుపెట్టారు. మొదట క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించి, తరువాత 'పెళ్లిచూపులు' సినిమాతో హీరోగా గుర్తింపు పొందారు. ఇక రష్మిక మందన్న మొదట కూర్గ్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. ఆ తర్వాత గొనికొప్పలోని స్కూల్‌లో స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేశారు.అనంతరం బెంగుళూరులోని ఎంఎస్ రామయ్య కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ సైన్స్ అండ్ కామర్స్ లో సైకాలజీ, జర్నలిజం, ఇంగ్లీష్ లిటరేచర్‌లో డిగ్రీ చేశారు. కాలేజీ రోజుల నుంచే మోడలింగ్ ప్రారంభించిన రష్మిక, తరువాత కన్నడ చిత్రం కిరిక్ పార్టీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా సక్సెస్‌తో దక్షిణాది ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ఇలా విజయ్ ? రష్మిక ఇద్దరూ డిగ్రీ పూర్తిచేసి తర్వాతే

సినిమాల్లోకి వచ్చారు. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో స్టార్ హోదాలో కొనసాగుతున్నారు. ఇప్పుడు పెళ్లి బంధంతో ఒకటవుతున్న ఈ జంటకు అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి వెడ్డింగ్ ఫోటోల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చదువులోనూ మెరుపులు మెరిపించిన ఈ స్టార్ కపుల్? జీవితంలోనూ సక్సెస్ ఫుల్ జర్నీ కొనసాగించాలని ఫ్యాన్స్ ఆకాంక్షిస్తున్నారు.

# దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి

తమన్నా భాటియా వెల్లడి

నటీనటులు ఇండస్ట్రీలో వరుస అవకాశాలు ఉన్నప్పుడే వేరే ఆదాయ మార్గాలు చూసుకోవాలని నటి తమన్నా అన్నారు. లేదంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. 15 ఏళ్ల వయసులో పరిశ్రమలోకి వచ్చిన తమన్నా 21 సంవత్సరాల నుంచి అగ్ర హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్నారు. కొత్తగా నగల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఆర్థిక ప్రణాళికలు నేర్చుకున్నట్లు తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకున్నారు. నాకు ఎంతో మద్దతు ఇస్తూ.. మార్గనిర్దేశర చేశారు. ఇప్పుడు నేను జాగ్రత్తలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతో పాటు ఎన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. అవే నాకు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నేను ఇలా ఆలోచించడానికి నా తండ్రే కారణం. ఆయనే వల్లే ఈ క్రమశిక్షణ నేర్చుకున్నాను. అందరికీ ఈ విషయంలో దూరదృష్టి అవసరం. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఉన్నవారు అవకాశాలు ఉన్నప్పుడే సరైన మార్గాల్లో డబ్బు ఆదా చేసుకోవాలి. దాన్ని పెంచుకునే దారులు కనిపెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు' అని తమన్నా అన్నారు. ఇక ఈ ఏడాది తమన్నా వరుస ప్రాజెక్ట్‌లతో సందడి చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' మే15న విడుదల కానుంది. అలాగే అజయ్ దేవ్‌గణ్, సంజయ్‌దత్ నటిస్తోన్న 'రేంజర్'లో తమన్నా కూడా కీలక పాత్రలో కనిపిస్తున్నట్లు సమాచారం.



# మార్చి 4న ఆహాలోకి ఓంశాంతి శాంతి శాంతిః




తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఓటీటీలోకి రాబోతుంది. ఇటీవలే ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం డిజిటల్ వేదికగా రాబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. మలయాళంలో సంచలన విజయం సాధించిన 'జయ జయ జయ జయ హే' చిత్రానికి అధికారిక రీమేక్‌గా తెరకెక్కిన ఈ సినిమా, మార్చి 4 నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ ఎ÷–లాట్‌ఫారమ్ 'ఆహా'లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. అయితే ఆహా గోల్డ్ సబ్‌స్క్రైబర్లకి మాత్రం ఒకరోజు ముందుగానే అందుబాటులోకి రాబోతున్నట్లు తెలిపింది. ఏఆర్ సజీవ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో భర్త వేధింపులను ఎదిరించి తన ఆశయాల కోసం పోరాడే ఇల్లాలు ప్రశాంతి పాత్రలో ఈషా రెబ్బా, ఆమె భర్త ఓంకార్ నాయుడుగా తరుణ్ భాస్కర్ నటించారు. జనవరి 30న థియేటర్లలో విడుదలైన ఈ మూవీలో బ్రహ్మాజీ, రోహిణి, శివన్నారాయణ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు.

# అక్షయ్ మాటలు నాలో ధైర్యాన్ని నింపాయి: మృణాల్ ఠాకూర్



శరీరాకృతి ఎలా ఉన్నప్పటికీ.. ముందుగా మనల్ని మనం గౌరవించుకుంటే ఇతరులు కూడా విలువిస్తారంటోంది హీరోయిన్ మృణాల్ ఠాకూర్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె గతంలో శరీర బరువు కారణంగా ఎదుర్కొన్న ట్రోలింగ్ గురించి మాట్లాడారు. అది తన ఆత్మవిశ్వాసాన్ని, మానసిక ఆరోగ్యాన్ని ఎంతగా ప్రభావితం చేసిందో పంచుకున్నారు. వాటిని పట్టించుకోవడం మానేసిన తర్వాత హీరో అక్షయ్ కుమార్ సలహా తనలో ధైర్యాన్ని నింపిందని వెల్లడించారు. "నాకు ఇంకా ఆ రోజులు గుర్తున్నాయి. ఏడుస్తూ నిద్రపోయి.. వాచిన కళ్లతో మేల్కొన్న రోజులు చాలానే ఉన్నాయి. శరీరాకృతి కోసం అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నాకు నేను చెప్పుకునేదాన్ని. కానీ, నిరంతరం చేసే వ్యాఖ్యలు నన్ను నేను ప్రశ్నించుకునేలా ఉండేవి. దాన్ని అధిగమించడానికి చాలా ధైర్యం కావాలి. అప్పట్లో నా చుట్టూ ఉండేవారు కూడా నన్ను ట్రోల్ చేసేవారు. కానీ, ఒక రోజు జిమ్‌కు వెళ్లినపుడు సన్నగా ఉన్న ఓ అమ్మాయి నా దగ్గరికి వచ్చి 'నేను మీలాగా మారాలంటే ఏం చేయాల'ని అడిగింది. అప్పుడే అర్థమైంది. మనం ఎలా ఉన్నా నచ్చేవాళ్లకు నచ్చుతామని. ముందు మనల్ని మనం ప్రేమించుకోవాలి. ఇతరులు అభిప్రాయాల కోసం చూడకూడదు. మనకు మనం అలా ఇచ్చుకునే గౌరవమే మనకు ఇతరులలో విలువనిస్తుంది. ఓ సందర్భంలో అక్షయ్ కుమార్ ఇచ్చిన సలహా తర్వాత నాలో చాలా మార్పు వచ్చింది. 'ట్రోల్స్ పట్టించుకోకుండా మీరు మీలానే ఉండే స్వభావం బావుంది. ఇలానే చుట్టూ వేలమంది ట్రోల్స్ చేసిన అవేవి వినకుండా కొనసాగాలి. సినిమాలో పాత్ర కోసం సన్నగా మారాల్సి వస్తేనే మారాల'ని చెప్పారు. అప్పుడు ఆ మాటలు నాలో ధైర్యాన్ని నింపాయి. వాటినే అనుసరిస్తున్నాను" అని అన్నారు. ఇటీవలే 'దో దివానే సెహర్ మే' చిత్రంలో కనిపించిన మృణాల్.. త్వరలోనే అడివి శేష్ సరసన 'డెకాయిట్' సినిమాతో థియేటర్లలో ప్రేక్షకుల్ని పలకరించనుంది.

# కొత్త తిరుపతిని చూస్తారు: దర్శకుడు అజయ్ భూపతి




'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి వైవిధ్యభరితమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'శ్రీనివాస మంగాపురం' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే ఈ సినిమా గురించి ఆసక్తికరమైన అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు అజయ్. ఈ సినిమా ద్వారా ప్రపంచానికి తెలిసిన ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిలోని మరో కోణాన్ని, ఇప్పటివరకు ఎవరూ చూడని సరికొత్త పార్శ్వాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. మీరు ఇప్పటివరకు చూడని తిరుపతిని చూపిస్తాను.. సిద్ధంగా ఉండండి' అంటూ ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం ద్వారా సూపర్ స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని టాలీవుడ్‌కు హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. ఆయన సరసన ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్టును వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ మరియు సి.కె. పిక్చర్స్ వంటి దిగ్గజ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం తిరుపతి నేపథ్యంలో అజయ్ భూపతి శైలిలో ఎంత 'రా' అండ్ 'రస్టిక్'గా ఉండబోతుందో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 , vijethatelugudaily@gmail.com